RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



పిసి ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :128 శనివారం , ఆగష్టు 23, 2025, పేజీలు -20 వెల :5/-



## డికెకు సిఎం పదవి దక్కేనా?

●నివురుగప్పిన నిప్పులా అసంతృప్తి ●అంతుచిక్కని కాంగ్రెస్ తీరు

బెంగళూరు,ఆగస్ట్22 :

కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. డికె శివకుమా÷– నివురుగప్పిన నిప్పులా తన కోరికణను అణచివేసుకుని పైకి సౌమ్యుడిలా కనిపిస్తున్నారు. తను పోరాటం చేసి అధికారంలోకి తీసుకుని వస్తే సిఎం పీఠం దక్కడం లేదన్న బాధలో కుమిలిపోతున్నారు. మరోవైపు ఐదేళ్లు తనే సిఎంనని సిద్దరామయ్య భీష్మించుకున్నారు. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నా.. అటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. తన చేతుల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పులేదు కదా' అనే సంకేతాలిస్తున్నారు. - మిగతా2లో

## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన

ఓటు సవరణకు గడువు పెంచాలని ఇసికి ఆదేశం



2లో

## సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్



- తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ
- యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ పత్రాలు
- ప్రజాభవన్ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి

హైదరాబాద్,ఆగస్ట్22 : సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు– కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్ లో 320 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. - మిగతా2లో

## సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

-దొంగతనానికి వచ్చి హత్య చేసినట్లు గుర్తింపు

-బాలుడిని అదుపులోకి తీసుకుని విచారణ

హైదరాబాద్,ఆగస్ట్22 :

నగరాన్ని కలచివేసిన కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. 12 ఏళ్ల బాలికను హత్య చేసిన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా పోలీసులు అనుమానితులపై దృష్టి సారించగా, ని - మిగతా2లో

## కెసిఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే

-కెటిఆర్‌కు రాజకీయంగా మెచ్యూరిటీ లేదు

-మీడియా సమావేశంలో జగ్గారెడ్డి విమర్శలు



హైదరాబాద్,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ):

కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ రాలేదని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి మరోసారి మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పదేళ్లు మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ– రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ దీక్ష.. కాంగ్రెస్ పార్టీ చేసిన డిజైన్ అని అభివర్ణించారు. కేసీఆర్ జాక్‌పాట్ కొట్టాడు. కానీ మా వాళ్ళు కొట్ట లేక పోయారన్నారు. అన్నం లేకుండా కేసీఆర్ ఉండగలడా? అంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన కేటీ–ఆర్ నోరు జారుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో కేటీఆర్ అమ్మమ్మ, తాతయ్య ఉండి ఉంటే.. అతడి చెంపపై కొట్టేవారన్నారు. కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులని ఎద్దేవా చేశారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిజ్ఞానం కేటీ–ఆర్‌కి - మిగతా2లో

## కెసిఆర్ పాలనలో యూరియా కొరత లేదు

- ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా
- అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు
- ప్రజలకు కూడా కెసిఆర్ పాలనంటే తెలిసింది
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్కెటిఆర్



-2లో

హైదరాబాద్,ఆగస్ట్22 : మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.



## బిజెపి అంటే ఎందుకంత భయం

ప్రభుత్వంపై బండి విమర్శ

హైదరాబాద్,ఆగస్ట్22 :

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారత రాష్ట్ర సమితి బాటలోనే నడుస్తోందని మండిపడ్డారు. అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. తక్షణమే రామచందర్‌రావు, కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. - మిగతా2లో

## గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ

మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్22 : గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రాజెక్టులను పూర్తి చేయడం,రైతులకు న్యాయం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో ఆయన పర్యటించారు. అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీర్లగడ్డ తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో భూసేకరణకు రూ. 25 కోట్లు– కేటాయించి నట్లు చెప్పారు. ఎన్‌జీటీ కేసుకు సంబంధించి ప్రభుత్వం రూ.10 కోట్లు– చెల్లించిందని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు నీరందిస్తామని పేర్కొన్నారు. రైతులను రెచ్చగొట్టేలా భారత రాష్ట్ర సమితి వ్యవహరిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలన్నారు.



## హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు చుక్కెదురు

●పిసి ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ

●అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం

●హైకోర్టుకు వివరించి ప్రభుత్వం

విచారణ నాలుగు వారాలకు వాయిదా

హైదరాబాద్,ఆగస్ట్22: మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ - మిగతా2లో

## అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు



దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా

బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి

పాట్నా,ఆగస్ట్22: అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. - మిగతా2లో

## లైసెన్స్‌డు కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి

-పుట్టినరోజు నాడే బాలుడు తండ్రికి కొరివి పెట్టాడు

-ఈ ఘటన తనను ఎంతో కలచి వేసింది

-కేబుల్ వైర్ల తొలగింపు విచారణలో జస్టిస్ భీమపాక



హైదరాబాద్,ఆగస్ట్22 : పుట్టిన రోజు నాడే తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడు ఘటనపై జస్టిస్ నగేష్ భీమాపాక ఉద్వేగ భరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన తొమ్మిదేళ్ల బాలుడు తలకొరివి పెట్టడం తనను తీవ్రంగా కలచి వేసిందని జస్టిస్ నగేష్ భావోద్వేగానికి గురయ్యారు. విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపుకుంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలకు బాధ్యులు ఎవరని జస్టిస్ నగేష్ భీమాపాక ప్రశ్నించారు. - మిగతా2లో

## గోదావరికి తగ్గిన వరద ఉధృతి

-భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి -కృష్ణానదికి కొనసాగుతున్న ప్రవాహం



హైదరాబాద్,ఆగస్ట్22 : ఎగువన కురిసిన భారీ వర్షాలు, వస్తున్న వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గురువారం రాత్రి 8 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 51.9 అడుగులు ఉండగా వరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి 11 గంటలకు నీటిమట్టం తగ్గుముఖం పట్టి 51.4 అడుగులకు చేరింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు 48.6 అడుగులు ఉండగా గురువారం తెల్లవారుజామున 3 గంటలకు 49.5 అడుగులకు పెరిగింది. ఉదయం 6 గంటలకు 50.3, 9 గంటలకు 50.9, మధ్యాహ్నం 12 గంటలకు 51.4, 3 గంటలకు 51.9 అడుగులకు చేరింది. 5 గంటల పాటు– అదేస్థాయిలో నిలకడగా కొనసాగింది. రాత్రి 9 గంటలకు 51.7, 10 గంటలకు 51.5, 11 గంటలకు 51.4 అడుగులకు తగ్గింది. శుక్రవారం తెల్లవారుజాముకల్లా ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. –2లో

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# డికెకు సిఎం పదవి దక్కేనా?

**–మొదటిపేజీ తరువాయి:** అయితే సీఎం మార్పునకు పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శివకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు– తెలుస్తోంది. తాను కూడా ఎప్పటికైనా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తానని పలుమార్లు బహిరంగంగానే చెప్పిన డీకే.. తన వ్యాఖ్యల ద్వారా ఆ పీఠంపై తనకున్న ఆశను వెలిబుచ్చుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో శివకుమార్ తన రాజకీయ జీవితం గురించి మాట్లాడుతూ.. ఆరెస్సెస్‌తో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆరెస్సెస్ గీతమైన 'నమస్తే సదా వత్సలే'ను ఆయన పాడడంతో భాజపా నాయకులంతా చిరునవ్వులు చిందిస్తూ, బల్లలపై చప్పట్లు– చరుస్తూ.. నినాదాలు చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అసెంబ్లీలో శివకుమార్ ప్రవర్తనపై నెట్టింట మరోమారు చర్చ మొదలైంది. తనకు సీఎం పీఠం ఇవ్వకపోతే భాజపాలో చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీని, సిద్ధరామయ్యను బెదిరించేందుకే ఆయన ఈవిధంగా చేసి ఉంటారని పలువురు నెటిజన్లు చర్చించు కుంటున్నారు2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు– పదవిలో కొనసాగేలా ఓ అంగీకారానికి వచ్చారన్న వార్తలూ వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సీఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి.

# కెసిఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే

**–మొదటిపేజీ తరువాయి:** కేటీ–ఆర్‌కి ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటు–ంబానికి క్యారెక్టర్ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వక పోతే మీరెవరో ప్రజలకు కూడా తెలియక పోయేదని వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీకు చిల్లర పార్టీ అయిందా? అంటూ కేటీ–ఆర్‌పై నిప్పులు చెరిగారు. నీ కుటు–ంబమంతా.. సోనియా గాంధీ ఇంటికి వెళ్లినప్పుడు చిల్లర పార్టీ అనిపించ లేదా? అంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి చురకలంటించారు. కేసీఆర్ కుటుంబం.. రాజకీయంగా వెలుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీనే అని ఆయన వివరించారు. కాంగ్రెస్ వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్నికేటీ–ఆర్ అప్పుడే మర్చిపోయాడా? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ రాజకీయ పాఠాలు నేర్చుకున్నది కాంగ్రెస్ పార్టీ నుంచే కదా అని ఆయన వివరించారు. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ అయితే మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాస్ అయినట్టేనంటూ కేటీ–ఆర్ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలంటూ కేటీ–ఆర్‌కు ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తారా? అవకాశవాద రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటూ ఈ సందర్భంగా కేసీఆర్, కేటీ–ఆర్ వైఖరులను టీ–పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఎండగట్టారు.

# సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

–మొదటిపేజీ తరువాయి:సహస్ర ఇంటికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పదవ తరగతి విద్యార్థి ఈ హత్యకు కారణమని తేలింది. అతడు దొంగతనం కోసం సహస్ర ఇంట్లోకి వెళ్లగా, ఆ సమయంలో బాలికను చూసి భయపడి ఆమెను హతమార్చినట్లు– విచారణలో వెల్లడైంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. సహస్ర హత్య వెనుక ఉన్న నిజం వెలుగులోకి రావడంతో, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనతో కూకట్‌పల్లి ప్రాంతం తీవ్ర కలకలం రేపింది. చిన్నారి హత్యకు కారణమైన నిందితుడు ఒక స్కూల్ విద్యార్థి కావడం స్థానికులను మరింత షాక్‌కు గురి చేసింది. ప్రస్తుతం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# బిజెపి అంటే ఎందుకంత భయం

–మొదటిపేజీ తరువాయి: భాజపా నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలన్నారు. చేయాల్సింది అరెస్టులు కాదు.. సమస్యల పరిష్కారమని చెప్పారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమన్నారు.జీహెచ్‌ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ భాజపా శుక్రవారం సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును హైదరాబాద్‌కు వస్తుండగా అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు– కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా పోలీసులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గత బీఆర్‌ఎస్ బాటలోనే పయనిస్తుందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలనుకుంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అయినా బీజేపీ అంటే అంత భయమెందుకు అని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేస్తున్న బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు– అని అభివర్ణించారు. తక్షణమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అరెస్టయిన బీజేపీ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

–మొదటిపేజీ తరువాయి:అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ– పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# లైసెన్స్‌డు కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి

–మొదటిపేజీ తరువాయి:ఈ ఘటనతో ప్రతి హృదయం పగిలిపోయిందని.. అందరం బాధ్యులమేనని జస్టిస్ నగేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో సమాజం సిగ్గుతో తలదించుకోవాలని జస్టిస్ బీమాపాక నగేష్ చెప్పుకొచ్చారు. నెట్‌వర్క్ కేబుల్ వైర్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తర్వాత హైదరాబాద్‌లోని పలు ఏరియాల్లో కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు కట్ చేశారు. వైర్లకు తిరిగి కనెక్షన్ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని ఎయిర్టెల్ సంస్థ కోరింది. అయితే, ఎయిర్టెల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. లైసెన్సు తీసుకున్న కేబుల్స్ తప్ప ఏవీ ఉంచవద్దని జస్టిస్ నగేష్ బీమాపాక ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై జస్టిస్ నాగేష్ బీమాపాక సీరియస్ అయ్యారు. రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటనను ఈ సందర్భంగా జడ్జి ప్రస్తావించారు. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.

# సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

**–మొదటిపేజీ తరువాయి:** ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే.. ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క. ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు– చేస్తున్నట్లు– చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ. 17 వేల కోట్లు– ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు– చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు– చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

**న్యూఢిల్లీ,ఆగస్ట్22:** బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ పక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ పక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇఠశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.

# హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు చుక్కెదురు

**హైదరాబాద్,ఆగస్ట్22:** మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు–ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# కెసిఆర్ పాలనలో యూరియా కొరత లేదు

**–మొదటిపేజీ తరువాయి:**చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు– చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు– చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది' అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు– డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించే వారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటు–కు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు. నేరుగా గ్రామాల్లోనే సరఫరా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు–, తెలంగాణలో ఏ ప్రాంతంలోనూ కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకునేవారు అని కేటీఆర్ పేర్కొన్నారు. పరిపాలన తెలియని అసమర్థులు.. రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు.. కన్నీళ్లు మిగిలాయన్నారు.

# గోదావరికి తగ్గిన వరద ఉధృతి

**–మొదటిపేజీ తరువాయి:**

గురువారం దుమ్ముగూడెం (సీతమ్మసాగర్)కు 13.23 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) బ్యారేజీకి 8.26 లక్షలు, మేడిగడ్డకు 7.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷–లో రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు. గోదావరి ఉధృతితో తెలంగాణ–ఏపీ సరిహద్దులోని అల్లూరి జిల్లా యటపాక మండలం రాయనిపేట వద్ద జాతీయ రహదారిపై వరద నీరు వచ్చి చేరింది. ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. భద్రాచలం–చర్ల మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గోదావరి ఉగ్రరూపంతో ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు మండలాల్లో లోతట్టు– ప్రాంతాలు, రహదారులపైకి వరద చేరుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. శబరి నది ఉధృతి కారణంగా వేలేరుపాడు మండలంలోకి వరద అంతకంతకు పెరుగుతూనే ఉంది. భద్రాచలం నుంచి దిగువకు 13.60 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గ్రామాలను వరద చుట్టుముట్టింది. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా, భీమా, తుంగభద్ర నదులకు వరద పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 5.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు పది గేట్లు– ఎత్తి 4.20 లక్షల క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 4.32 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 26 క్రస్ట్ గేట్ల నుంచి 3.81 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాల్లో జోరుగా ఉత్పత్తి జరుగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి పెరుగుతూనే ఉంది. జలాశయం ఇన్‌ఫ్లో 5,40,756 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 5,16,493 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు– విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు– విద్యుత్ కేంద్రం నుంచి 29,648 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్ల ద్వారా 4,21,530 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్‌కు విడుదల అవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 882.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిల్వ 199.73 టీ–ఎంసీలుగా కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి భారీగా నీరు విడుదలవుతుండటంతో దిగువన ఉన్న నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు పోటెత్తుతోంది. సాగర్‌కు 4.45 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷–లో వస్తుండగా.. 26 గేట్లు– ఎత్తి..4.18 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వాంకిడి లో బీజేపి.నాయకుల గుండగిరి

వాంకిడి,ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రం లోని ఎం.పి.డి.ఓ కార్యాలయ ఆవరణంలో బీజేపీ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులపై బీజేపీ మండల నాయకులు దాడి చేశారని మాజీ ఆసిఫాబాద్ నియోజక వర్గం అధ్యక్షులు జీవన్ గుగ్గిలం మీద అగ్గిల మండి పడ్డారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాట్లాడుతూ వాంకిడి మండల కేంద్రానికి చెందిన బీజేపి నాయకుడు ఎలగతి సుచిత్ మరియు బీజేపీ మండల నాయకుల తో ఇందిరమ్మ కమిటీ సభ్యుడి పై దాడికి ప్రయత్నించారని బీజేపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపి నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ని చూసి ఓర్వలేక బురద జల్లుతున్నారని , పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే వాళ్ళకు మింగుడు పడకుండా ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తున్నారని, ఇలాంటి వారికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లో నే ఉన్నాయని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మరియు భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తుందని రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎదుర్కొనే దమ్ము ,ధైర్యం లేక ఇలాంటి పిరికి చర్యలకు పాలు పడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఈ పది సంవత్సరాలలో బీజేపీ ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం కింద బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు దేశంలో ఎన్ని ఇండ్లు నిర్మించారని, రేషన్ షాపులలో ఏ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యాన్ని పంపిణి చేస్తున్నారని సూటిగా ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# చైర్మన్ బింగి మధు ఆధ్వర్యంలో 108వ శివ పార్వతుల కళ్యాణం







నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 22, (తెలంగాణ పత్రిక)

నిజామాబాద్ నగరంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవస్థానంలో 108 వ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఆలయ చైర్మన్ బింగి మధు ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది.. ఈ శంభుని దేవాలయంలో ప్రతి నెల మాస శివరాత్రి రోజున శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నారు.. ఇందులో భాగంగా ఈసారి కూడా మాస శివరాత్రి సందర్భంగా 108వ శివ పార్వతుల కళ్యాణ మహోత్సవము ఘనంగా జరిగింది.. వేద పండితులు వేలేటి పశుపతి శర్మ, ఉమా మహేశ్వర శర్మలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఆలయ ఈవో రాములు, ఆలయ చైర్మెన్ బింగి మధు, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.. ఈ 108వ శివపార్వతుల కళ్యాణ మహోత్సవములో భక్తులు సైతం భారీగా హాజరయ్యారు.. కార్యక్రమం అనంతరం అనంతరం ఆ శంభులింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు..

# పారిశుధ్య నిర్వహణలో జగిత్యాల మున్సిపాలిటీ విఫలం

-ప్రజల జీవితాలతో చెలగాటం ఆడడం సరికాదు

-జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 22



జగిత్యాల పట్టణం గోవిందుపల్లె 6వ వార్డులో పర్యటించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డులో డ్రైనేజీ లు తీయక ,ఇంటింటికి చెత్త సేకరణ జరగక జగిత్యాల మున్సిపాలిటీ ఒక మురికి చెత్తల ఉందని అన్నారు. పట్టణంలో శానిటేషన్ జరగక ప్రజలు రోగాల బారిన పడుతున్నారని,ప్రజల ఆరోగ్యం పై ప్రభుత్వానికి పట్టింపు లేదా అని ప్రశ్నించారు.6 వ వార్డ్ లో రోడ్ లు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గోవిందుపల్లె వాగు భారీ వర్షాలు కురిస్తే వరదలతో మునిగిపోయి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అన్నారు.వాగు పక్కనే మంచి నీటి బావి ఉండటం వల్ల మంచి నీళ్లు కలుషితం అయి తాగడానికి వీలు లేకుండా ఉందని, స్నానాలు చేస్తే చర్మ సంబంధిత వ్యాధులు వస్తున్నాయని అక్కడున్న ప్రజలు అంటున్నారు.వాగు లో జంతు కళేబరాలు,ఇండ్లలోని చెత్త ,చికెన్ సెంటర్ లోని వ్యర్థాలు వాగులో వేయడం వల్ల వాగు కలుషితం అయి వాగు నీళ్లు మోతే చెరువులో కలవడం వల్ల మోతే చెరువు కూడా కలుషితం అవుతుందని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి వాగులో ఎలాంటి చెత్త వెయ్యకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చింతల గంగాధర్ కార్యకర్తలు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెంలో రోడ్లపై అక్రమంగా ఉన్న షాపుల తొలగింపు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 22 ( తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ - ఆర్ అండ్ బి రోడ్డుపై రహదారిని ఆక్రమించి నిర్మించుకున్న అక్రమ షాపులను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు శుక్రవారం ఉదయం తొలగించారు. రహదారి విస్తరణ, ట్రాఫిక్ సమస్యల నివారణ, ప్రజల రాకపోకలకు అవరోధాలు తొలగించడం కోసం ఈ చర్య చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అధికారులు తెలిపారు నగరంలో రోడ్లపై అనుమతి లేకుండా షాపులు, కట్టడాలు నిర్మించడం చట్టవిరుద్ధమని, ప్రజా రవాణాకు ఆటంకం కలిగించే విధంగా ఎవరు వ్యవహరించినా ఇకపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ముందుగానే షాపుదారులకు నోటీసులు ఇచ్చినా, వాటిని పట్టించుకోకపోవడంతో ఈ తొలగింపు చర్య చేపట్టినట్లు పేర్కొన్నారు. నగర అభివృద్ధి, రహదారి విస్తరణ పనులకు ప్రజలందరూ సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్పొరేషన్ ఇటువంటి చర్యలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

జహీరాబాద్ ప్రతినిధి ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక)



జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు పి రాములు నేత యావత్తు తెలంగాణ సమాజం రోడ్ల పైకి రాకముందే కల్తీ నకిలీ వ్యాపారాలను పరిశ్రమల కాలుష్యాన్ని కార్మికులపై మోసాలను ప్రభుత్వాలు అధికార యంత్రాంగంతో పూర్తిగా ఆర్థికంగా కట్టడి చేసి తెలంగాణ రాష్ట్రంలో ఉత్తరాది భారత దేశంలో నుండి వచ్చిన వర్తకుల పరిశ్రమల పెట్టుబడిదారులు తెలంగాణ ప్రాంతంలో నాణ్యతలేని తినుబండారాలను నకిలీ నకిలీ వస్తువులను విక్రయిస్తూ తెలంగాణ ప్రజలకు పూర్తిగా మోసాన్ని గురి చేస్తున్నారు వీరి బారిన పడి అనేక సందర్భాల్లో అనారోగ్య ఫాలో అవుతున్నారు ఈ విషయంపై జాగో తెలంగాణ వ్యవస్థాపకులు పి రాములు నేత తేదీ 22-8-2025 నాడు జహీరాబాద్ బందుకు పిలుపునివ్వగా జహీరాబాద్ పోలీసులు ముందస్తుగా అర్ధరాత్రి అరెస్టు చేసి జహీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లారు స్వచ్ఛంద బందుకు చెయ్యనీయకుండా అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపలేరు జాగో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ మాదినం శివప్రసాద్ ప్యార్ల దశరథ్ జహీరాబాద్ కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సంతోష్ గార్లను ముందస్తుగా అరెస్టు అర్ధరాత్రి నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రిలీజ్ చేశారు

# షీ.టీం.అవగాహన సదస్సు

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 22 ఆడిచర్ల రమేష్ (తెలంగాణ పత్రిక)



రామగుండం సి.పి.ఆదేశాల మేరకు పెద్దపల్లి పట్టణం హనుమాన్ నగర్ లోని శుక్రవారం కాకతీయ హైస్కూల్ విద్యార్థులకు షీ.టీం.అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ. టీం.మెంబర్ మౌనిక మాట్లాడుతూ,మహిళల భద్రత ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్,గుడ్ టచ్,బ్యాడ్ టచ్, ఎవరైనా చెడుగా మాట్లాడిన,ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని,వాటి నుంచి ఎలా బయటపడటంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ.టీం. నిరంతరంగా ఉంచడం జరుగుతుందని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ.టీమ్.సభ్యులు స్నేహలత,సురేష్ హెడ్ మాస్టర్ శ్రీధర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చెయ్యాలి



మంచిర్యాల జిల్లా, ఆర్సి తుడుం జితేందర్, తెలంగాణ పత్రిక ఆగస్టు 22:

జన్నారంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హాస్టల్ ను ఏర్పాటు చేయాలని ఎ.స్.ఎఫ్.ఐ, ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.యు, నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించరు, విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. విద్యా రంగంలో నెలకొన్న అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి. శ్రీకాంత్, ఈ. అభినవ్ సూచించారు. వారు మాట్లాడుతూ... జన్నారం మండలంలో డిగ్రీ కళాశాల, హాస్టల్, లేకపోవడంతో వారు లక్షటిపేట, మంచిర్యాల్ మొదలైన ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అలాగే విద్యా రంగంలోని ఏర్పడిన సమస్యలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.స్.ఎఫ్.ఐ, ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.యు, సి.పి.ఎం. నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన సదస్సు

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 22.



కోటగిరి మండలంలోని అడ్కాస్ పల్లి గ్రామంలో ఆయిల్ పామ్ పంట అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు మాట్లాడుతూ...... ఆయిల్ పామ్ పంట మిగతా పంటలతో పోల్చుకుంటే ఆదాయం ఎక్కువగా వస్తుందని రైతులకు తెలియజేశారు. చీడ పీడ పురుగుల బెడద తక్కువగా ఉంటుందాని రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ పంటకు ఎరువులు తక్కువ మోతాదులో వాడలన్నారు. రైతులకు ఉపయోగమే పంట మార్పిడి చేయడంతో నేల సారవంతం పెరుగుతుందన్నారు. ఈ పంటలో 4 సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకొని రైతులు లాభాలు పొందలన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ నాయకుడు రామకృష్ణ అధికారులు.. మండల వ్యవసాయ అధికారి టి. రాజు, హార్టికల్చర్ ఆఫీసర్ వాహిద్ జుమ్మా , వ్యవసాయ విస్తీర్ణ అధికారి యన్ సతీష్ కుమార్, ఆయిల్ పామ్ క్లస్టర్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శి యాదవ్ కారోబారి రజిని రైతులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ఎదుట 27 మంది బైండోవర్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 22



గణేష్ ఉత్సవాల నేపథ్యంలో జగిత్యాల పట్టణానికి చెందిన 27 మందిని అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ ముందు బైండోవర్ చేసినట్లు పట్టణ సీఐ కరుణాకర్ తెలిపారు.10 మంది డీజే నిర్వాహకులు,పదిమంది సమస్యలు సృష్టించే వారు,ఏడుగురు రౌడీషీటర్లను తహసిల్దార్ ముందు హాజరు పరచామని నిబంధనలు అతిక్రమించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు.

# సేవా పురస్కారం అందుకున్న రజియా భాను కు సన్మానం

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక)



జన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని ఉర్దూ మీడియం పాఠశాలలో పనిచేస్తున్న రజియా భానుకు హైదరాబాద్ లో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హమ్దాన్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా సేవా పురస్కారం అందింది. ఈ సందర్భంగా శుక్రవారం జన్నారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రజియా భాను ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మాజీ ఉప సర్పంచ్ అజరుద్దీన్ , తాజా మాజీ ఎంపీటీసీ రియాజుద్దీన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మత్ ఖాన్, మాజీ సర్పంచ్ నందు నాయక్, ఏఎంసి డైరెక్టర్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులతో అవగాహన సదస్సు

ఇల్లంతకుంట ఆగస్టు 22 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాల నిర్వాహకులతో ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మొగిలి, ఎస్సై అశోక్ మాట్లాడుతూ.గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ,ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుపుకోవాలని తెలిపారు. మండపం నిర్వహించే ప్రతి ఒక్కరూ పోలీస్, విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు. రాత్రి సమయంలో మండపం వద్దనే పడుకోవాలని, డీజే లకు పర్మిషన్ లేదని, ఎవరైనా పోలీస్ నిబంధనలు ఉల్లంఘించినట్లుయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన మండపాల నిర్వాహకులు పోలీసులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## కవ్వాల్ లో ఉపాధి హామీ పనుల జాతర గ్రామ సభ కూలీలకు సన్మానం

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక)



జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పనుల జాతర గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా 99 రోజులు పని దినాలు పూర్తి చేసుకున్న ఉపాధి కూలీ రంగు రాకేష్ ను మరియు పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధతో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు లచ్చన్న, పోషన్నలను పంచాయతీ సెక్రెటరీ విశ్వ, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్, గ్రామ ప్రజలు శాలువాలతో సన్మానించారు. ఉపాధి హామీ పనుల ప్రారంభోత్సవం, కొత్తగా చేపట్టే పనుల యొక్క భూమి పూజ కార్యక్రమం గురించి పంచాయతీ సెక్రెటరీ విశ్వ గ్రామ ప్రజలు,కూలీలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా"డిఆర్ఎస్ ఎంయూఎన్ 2025" వేడుకలు

-కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్....

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 22:



గుండ్ల పోచంపల్లి మైసమ్మ గూడ లో గల డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన "డిఆర్ఎస్ ఎంయూఎన్ 2025" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ – ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రపంచవ్యాప్త దృష్టికోణం, చర్చా నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లో అంతర్జాతీయ వేదికలపై నిలిచే నాయకులు ఇలాంటి వేదికల నుంచే తయారవుతారని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఏకె.అగర్వాల్, గర్వ్ అగర్వాల్, ప్రిన్సిపల్ వేణు గోపాల్, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మతల్లి ని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 22



జగిత్యాల పట్టణం లోకమాత పోచమ్మ తల్లి దేవాలయ 63వ వార్షికోత్సవం సందర్భంగా పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల ప్రాంతంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన దేవాలయం లోకమాత పోచమ్మ దేవాలయం అని జగిత్యాల జిల్లా ప్రజలందరు సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరికి ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ కౌన్సిలర్ లలిత మునీందర్,గాజుల రాజేందర్, రేపల్లె హరికృష్ణ, పాంపట్టి రవీందర్, రాజగోపాల్ చారి,నాయకులు ఓరుగంటి నగేష్, నరేష్,ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు,భక్తులు తదితరులు ఉన్నారు.

## మర్పల్లి రోడ్డు బ్రిడ్జి నిర్మాణ నికి నిధులు మంజూరు

(తెలంగాణ పత్రిక రేగోడు ఆగస్టు 22)

మర్పల్లి రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా అని అన్నారు, త్వరలో మండలంలో మరెన్నో అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు.

## "రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

-పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత.

ఎల్లారెడ్డి, ఆగస్టు22(తెలంగాణ పత్రిక):



రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బీజేపీ సదాశివనగర్ అధ్యక్షుడు కుంట రాంరెడ్డి విమర్శించారు.ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సదాశివనగర్ మండల తహసిల్దార్ సత్యనారాయణ వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీని షరతులు పెట్టి రైతులను నట్టేటా ముంచారన్నారు.రుణమాఫీ చేసే వరకు పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షనా పోరాటానికి సిద్ధంగా ఉన్నా మన్నారు.బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు అమృత భూంరావు,చక్రధర్ గౌడ్,హారిక గోపాల్,మోహన్ రాజ్,రమేష్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు ప్రవీణ్, గంగాధర్,సీనియర్ నాయకులు ఆశన్న,సుదర్శన్ రెడ్డి,రాజమౌళి,శక్తి కేంద్రం ఇంచార్జి సంతోష్,బూత్ అధ్యక్షులు సుభాష్ రెడ్డి,రమేష్ రెడ్డి,గొల్ల రాజు,వంగ రాజు, బీజేవైఎం శ్రీకాంత్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..

-కొత్త అసైన్మెంట్ భూములకు అర్హుల జాబితా సిద్ధం చేయాలి..

-రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్..

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 22 ఆడిచర్ల రమేష్ (తెలంగాణ పత్రిక)



భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం,భూ భారతి దరఖాస్తుల,ప్రజావాణి దరఖాస్తులు,మీ సేవా దరఖాస్తులు,పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు నోటీసుల జారీ పూర్తి చేశామని,ఈ దరఖాస్తుల ఆన్ లైన్ లో నమోదు చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలంలో గ్రామాల వారిగా కొత్త అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తుల,అర్హుల వివరాల జాబితా అందించాలని అన్నారు. ఆగస్టు నెలాఖరు వరకు భూ సమస్యల దరఖాస్తులు ఆన్ లైన్ నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రైవేటు పట్టా భూములలో సదా బైనమా దరఖాస్తులను హైకోర్టు అనుమతి వచ్చిన తర్వాత పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.పీఓటీ కేసులలో కొత్త అసైన్మెంట్ భూమి కింద ప్రభుత్వం లబ్ధి చేకూర్చేందుకు అర్హుల జాబితా సిద్ధం చేసుకోవాలని,ప్రభుత్వ తదుపరి ఆదేశాల ప్రకారం ఈ అసైన్మెంట్ చేయడం జరుగుతుందని అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు. మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని,అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని,తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు.భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్,ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్ , తహసిల్దార్ లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# హై స్కూల్ విద్యా బోధన పై ప్రత్యేక దృష్టి సారించాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..

-విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠ్యాంశాల బోధన ఉండాలి..

-విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్..

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 22 ఆడిచర్ల రమేష్ (తెలంగాణ పత్రిక)



హై స్కూల్ విద్యా బోధన పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా పని చేయడంలో గాడిలో పడ్డాయని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని కలెక్టర్ తెలిపారు. హై స్కూల్ స్కూల్స్ లో పదవ తరగతి విద్యార్థుల పైనే ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారని,6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కు పాఠ్యాంశాల బోధన బేసిక్స్ నుంచి నేర్పడం చాలా అవసరమని అన్నారు.ప్రతి సబ్జెక్టు పిల్లలకు సులభంగా అర్థం అయ్యేలా బోధన ఉండాలని,బోధన విధానాలలో రావాల్సిన మార్పుల పై సలహాలు,సూచనలు అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80% శాతం పిల్లలకు పాఠ్యాంశాల పై కనీస పరిజ్ఞానం ఉండాలని అన్నారు.సబ్జెక్టు ఫోరం కాంప్లెక్స్ పరిధిలో ఏర్పాటు చేసి పాఠ్యాంశాలను మెరుగ్గా బోధించేందుకు పాటించాల్సిన పద్ధతుల గురించి చర్చించాలని, జిల్లా యంత్రాంగం తరుపున అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని,ఉపాధ్యాయులు ప్రతి పాఠ్యాంశం కు సంబంధించి టి.ఎల్.ఎం తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం సత్యాగ్రహ దీక్ష

-ఈ నెల 25న హైదరాబాద్‌లో దీక్షలో ఆర్.కృష్ణయ్య...

పెద్దపల్లి జిల్లా,ఆర్.సి.ఆగస్టు 22 ఆడిచర్ల రమేష్ (తెలంగాణ పత్రిక)



బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద రాజ్యసభ సభ్యుడు,జాతీయ బీ.సీ.సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య చేపట్టబోయే సత్యాగ్రహ దీక్షకు జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి మద్దతు తెలపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ కోరారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు బీసీ సంఘం నాయకులతో కలిసి సత్యాగ్రహ దీక్ష ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్,తాడూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బీసీలు రిజర్వేషన్ల విషయంలో అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243డి(6) ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. అయినప్పటికీ,ప్రభుత్వాలు ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారు ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం కూడా బీసీల రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన వైఖరితో ముందుకు రావాలని డిమాండ్ చేశారు.42% శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని,అవసరమైతే రాజకీయాలకు అతీతంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.ఈ దీక్షకు రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.50% శాతం రిజర్వేషన్ల పరిమితిని మించి రిజర్వేషన్లు కల్పించేందుకు గల చట్టపరమైన అవకాశాలను పరిశీలించి,వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్,జిల్లా యూత్ అధ్యక్షులు నోమూరి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు కర్రె కుమార్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బొద్దుల అరుణ,బింగి రాజు,మల్యాల సంజీవ్, కందుకూరి సత్యనారాయణ, పనుగట్ల శేఖర్ గౌడ్,బొమ్మకుంట రవి,రంగు రాజేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక అబద్ధంగా సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధి

-త్వరలో హైస్కూల్ కు కొత్త భవన నిర్మాణానికి శంకుస్థాపన

-గెస్ట్ హౌస్ నిర్మాణానికి చర్యలు

-సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్య

-ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 22 ( తెలంగాణ పత్రిక)






ప్రణాళిక బద్ధంగా సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని జెడ్పి బాలురు హై స్కూల్ లో రూ .32 లక్షలతో ఆధునికరించిన గదులను ఆయన ప్రారంభించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ లో రూ.5 లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. త్వరలోనే పట్టణంలో సుల్తానాబాద్ ప్రభుత్వ హై స్కూల్ రూ.1 కోటి 50 లక్షలతో కొత్త భవనానికి శంకుస్థాపన చేయనున్నట్టు చెప్పారు. ప్రైవేట్ స్కూళ్ల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని చెప్పారు. ఉన్నత విద్యను అభ్యసించిన క్వాలిఫైడ్ టీచర్లతో విద్యాభ్యాసం చేస్తున్నారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే పట్టణంలో 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి శాంతినగర్ వరకు రోడ్డు విస్తరణ, నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా 63 లక్షల రూపాయలతో ఆర్ అండ్ బి షెటర్స్ కొత్త వాటిని నిర్మిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే రూ.4 కోట్ల తో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మించనున్నట్టు తెలిపారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, డి దామోదర్ రావు, పన్నాల రాములు, ఉస్తేం గణేష్,కుమార్ కిషోర్, పన్నాల రాములు, కందుకూరు ప్రకాష్, ముస్త్యాల రవీందర్, పోచం, కె. ప్రకాష్ రావు,హౌసింగ్ పీడీ రాజేశ్వర్ రావు, ఎంపీడీవో,దివ్య దర్శనం, ఎంఈఓ, రాజయ్య,హెడ్మాస్టర్లు,రత్నాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ జేఈ,సచిన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# జయబేరి రోడ్‌లో రుచులకు కొత్త చిరునామా - రుద్ర బేకర్స్

-మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 22:



కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో జయబేరి రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రుద్ర బేకర్స్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ వ్యాపారవేత్త రఘపతి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ బేకరీకి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ సందర్భంగా భరత్ సింహా రెడ్డి మాట్లాడుతూ "ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన ఆహార పదార్థాలను అందించడానికి ఇలాంటి బేకరీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. రుద్ర బేకర్స్ స్థానికులకు మంచి సేవలు అందిస్తూ, వ్యాపార రంగంలో ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నామని అన్నారు. యజమాని రఘపతి రెడ్డి మాట్లాడుతూ "ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకే అందించడమే మా లక్ష్యమణి రుచి, ఆరోగ్యం రెండింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా ఈ బేకరీని రూపకల్పన చేశామణి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కౌన్సిల్ సభ్యులు జనార్దన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కో-కన్వీనర్ శివాజీ రాజా, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సతీష్ సాగర్, స్థానిక నేతలు కోటేశ్వర్ రావు, పాపయ్య దొర, కృష్ణా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నాగదీప్ గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేత పుట్టినరోజు హడావుడి

-పాల్వంచలో అడ్డగోలుగా ఫ్లెక్సీలు, కటౌట్ అనుమతులున్నాయా?

-కార్పొరేషన్ కమిషనర్ మౌనం ఎందుకు

-పాల్వంచ పోలీసులకు పట్టింపు లేదా

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని పాల్వంచలో ఎక్కడ చూసినా ఫ్లెక్సీలు, అడుగడుగునా కటౌట్లు బిఆర్ఎస్ నాయకుడి పుట్టినరోజు సందర్భంగా పాల్వంచ పట్టణంలో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, కటౌట్ లు చూసి ప్రజలు ఇదేం చోద్యం అంటున్నారు. ఇష్టారీతిన ఫ్లెక్సీలను పెడుతున్నప్పటికి కార్పొరేషన్ అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటంటు ప్రశ్నిస్తున్నారు. కార్పొరేషన్ కమిషనర్ బిఆర్ఎస్ నాయకులతో లోపాయకారి ఒప్పందం ఏమైనా చేసుకున్నారేమో అని బహిరంగంగా చర్చించుకున్నారు. దారిన పోయే ప్రతి ఒక్కరు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, కటౌట్లు చూసి ఈ ఫ్లెక్సీ గోలేంటని చర్చించుకుంటున్నారు. వాహనదారులకు ఇబ్బంది కలిగించేలా ఫ్లెక్సీలు, కటౌట్ పెడితే పోలీసులు పట్టించుకోరా అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు...

## భవన నిర్మాణ కార్మికులకు న్యాచురల్, యాక్సిడెంట్ మరణాల, డెలివరీ మ్యారేజ్ లకు పరిహారం పెంచండి

-సిపిఐ ఎం ఎల్ సి కి వినతిపత్రం అందజేసిన నాయకులు.

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 22.



తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు హైదరాబాదులో భవన నిర్మాణ కార్మికులకు పరిహారం పెంచాలని సిపిఐ పార్టీ శాసనమండలి సభ్యులు ( ఎమ్మెల్సీ).నెల్లికంటి సత్యంకు నాయకులు వినతి పత్రం అందజేశారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి న్యాచురల్ డెత్, యాక్సిడెంట్. డెత్తులకు సంబంధించిన క్లైములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ కార్మిక శాఖ తీసుకువచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. యాక్సిడెంట్ డెత్ కు 10 లక్షల రూపాయలకు పెంచాలని, సహజ మరణంకు ఐదు లక్షల రూపాయలకు పెంచాలని, డెలివరీ మ్యారేజ్ లకు లక్ష రూపాయలకు పెంచాలన్నారు. అంత్యక్రియలకు 50 వేల రూపాయలకు పెంచాలని వారు తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కొరకే ఖర్చు చేయాలన్నారు. సిపిఐ ఎమ్మెల్సీ స్పందించి సంబంధిత కార్మిక శాఖ మంత్రి దృష్టికి లేబర్ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని యూనియన్ నాయకులకు హామీ ఇచ్చారు.ం ఈ కార్యక్రమంలో నాయకులు దుబాస్ రాములు, పి సుధాకర్, వై ఓ మయ్య, ఎల్ దశరథ్, బాలరాజ్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా సీసీ రోడ్లను ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 22:





ఏన్కూర్ మండలం గార్ల ఒడ్డు గ్రామంలో శుక్రవారం నూతనంగా సీసీ రోడ్లను ఎమ్మెల్యే రామదాసు నాయక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రజలు అందరికీ కోరుకున్న విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు రావడంతో ప్రజాసంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే రామదాసు నాయక్ అన్నారు. ప్రజలు వారి సమస్యలు తెలుసుకుని నెరవేరుస్తానని హామీ ఇచ్చారు పేదల సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సీహెచ్ శేషగిరిరావు, ఎంపీడీవో, జీవీఎస్ నారాయణ, గార్ల ఒడ్డు సొసైటీ అధ్యక్షులు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, మాజీ ఎంపీటీసీ, మేడ ధర్మారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, భూక్యాలాలు నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, బొర్రా రాజశేఖర్,వేముల కృష్ణ ప్రసాద్, వీరు నాయక్, పంతగాని నరేష్, చందమామ నరసింహారావు, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలి

తల్లాడ , తెలంగాణ పత్రిక ఆగస్ట్ 22



తల్లాడ మండలం ప్రజా పరిషత్ ఎంపీడీవో కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వినతి.. తల్లాడ మండలంలో పారిశుధ్య పనులు సత్వరం చేసి, డెంగ్యూ, మలేరియా, అంటూవ్యాధులు ప్రబలకుండా ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం చిత్తశుద్ధిగా వ్యవహరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా డిమాండ్ చేశారు. తల్లాడ మండలంలోపారిశుధ్యం పనులు నిర్వహణలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం తల్లాడ మండల పరిషత్ అధికారి ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోఉన్నటువంటి మురికి కాలువలు, రోడ్ల మరమ్మతులు, పూర్తిస్థాయిలో శుభ్రం చేయకపోవడం వల్ల గ్రామాల్లోడ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. తల్లాడమండల వ్యాప్తంగాపారిశుధ్య పనుల నిర్వహణలో ప్రభుత్వం విఫలం అవడం వల్ల దోమలు ఈగలు విపరీతంగా పెరిగి ప్రజలు జ్వరాలు సోకి తీవ్ర ఇబ్బందులకు గురై ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తల్లాడ మండల వ్యాప్తంగాజనాభా పెరుగుదల దృష్ట కార్మికుల సంఖ్యను పెంచి గ్రామాల్లోపారిశుద్ధ్య పనుల వేగవంతం పై దృష్టి సారించాలన్నారు. తల్లాడ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి హెల్త్ సెంటర్లలో 24 గంటలు ప్రత్యేక వైద్య చికిత్సలు జరిగేలా, వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండేలా మలేరియా, డెంగ్యూ, అంటు వ్యాధులు ప్రబలకుండా చికిత్సలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఆరోగ్యం పై అశ్రద్ధ వహిస్తున్నటువంటి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అప్రమత్తంగా వ్యవహరించాలని శానిటేషన్ వర్క్ ముమ్మారం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తల్లాడ ఏన్కూర్ సంయుక్త మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు డి రమణ డి శ్రీను రాఘవ నారాయణ వెంకటేశ్వర్లు పీరు సాహెబ్ రాఘవ అప్పారావుదితరులు పాల్గొన్నారు.

# ' ఉపాధి పనుల జాతర ప్రారంభం'

– నూతన పనులను శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్: సంగ్వన్



ఎల్లారెడ్డి, ఆగస్టు22(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలం తిమ్మాజీవాడి గ్రామంలో 'ఉపాధి హామీ పనుల జాతర' కార్యక్రమంలో జిల్లా కలక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామానికి చెందిన చాకలి ఎంకవ్వ పశువుల షెడ్డు ప్రారంభించడం జరిగింది.పశువుల షెడ్డు సంబంధించిన పేమెంట్ చెక్కు రూపంలో అందజేశారు.అలాగే ఇంకుడు గుంతల నిర్మాణానికి,నాడెపు కంపోస్టు నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభించడం జరిగింది.ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన చేయడం జరిగింది.ఐకెపి ద్వారా లోన్ ఇప్పించి త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని తెలపడం జరిగింది.తర్వాత గ్రామ సభలో ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న పనులను సమీక్షించడం జరిగింది.ఎక్కువ పని దినాలు పూర్తి చేసిన ఉపాధి హామీ కూలీ లను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సంగ్యనాయక్,మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సురేందర్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్,తాహసిల్దార్,సత్యనారాయణ,ఏపీఓ శ్రీనివాస్ మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగింది.

# ఎరువుల దుకాణాలపై అసిస్టెంట్ డైరెక్టర్ అనురాధ ఆకస్మిక తనిఖీ

సంగారెడ్డి ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



శుక్రవారం సంగారెడ్డి జిల్లా కంది మండలం కాశీపూర్ లోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అనురాధ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. బ్లాక్ మార్కెట్కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఎరువులను లేదా ,పెస్టిసైడ్ గానీ, గుల్కలు గాని, పత్తిలో వాడే ఇతర కలుపు ముక్కలు గాని ఏవైనా ఎమ్మార్పీ ధరలకి అమ్మాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం..

తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్ట్ 22



తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కిష్టాపురం గ్రామం నందు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నాటిన మొక్కలను జాగ్రత్తగా పెంచాలి ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతున్నారు కానీ వాటిని పెంచలేకపోవడం జరుగుతుంది నాటిన ప్రతి మొక్కకు కూడా (గ్రీన్ గాడ్స్) జాలిలు పెట్టి వాటిని చక్కగా కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది మనకు కావాల్సిన ఆక్సిజన్ మొక్కల ద్వారా వస్తుంది, వర్షాలు బాగా పడతాయి, పంటలు బాగా పండుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, సభ్యులు గుడిపల్లి బాలకృష్ణ ,కిష్ణాపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన తల్లాడ పోలీసులు

తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్ట్ 22



తల్లాడ మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో ఎస్ఐ వెంకటకృష్ణ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు సరైన పత్రాలు లేని వాహనాలను హెల్మెట్ లేకుండా ప్రయాణించే వాహనదారులను నంబర్ ప్లేట్ లేని వాహనాలను మరియు మైనర్లు నడుపుతున్న వాహనాలను సీజ్ చేశారు ఈ సందర్భంగా నిబంధనకు వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు ఈరోజు జరిగిన డ్రైవ్ లో 55 వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.

# ఘనంగా ఫ్రెషర్ డే వేడుకలు

మల్లాపూర్ ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక)



మల్లాపూర్ మండలంలోని స్థానిక మల్లాపూర్ మోడల్ స్కూల్ నందు ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులు ఫ్రెషర్స్ డే పార్టీని ఘనంగా జరుపుకున్నారు మొదటి సంవత్సరం విద్యార్థులకు కళాశాలలోకి ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భూమేష్ మరియు ఇతర ఉపాధ్యాయ బృందము వెంకటేష్, శ్రీకాంత్, షబ్బీర్, నాగన్న, మధుమోహన్, తిరుపతి, నరసయ్య...లు పాల్గొన్నారు..

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## పెరిగిన దోమలు ఇబ్బంది పడుతున్న ప్రజలు

తల్లాడ ,తెలంగాణపత్రిక ఆగస్టు 22



ఇటీవల కురిసిన వర్షాలకు తల్లాడ మండలంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి వ్యర్థాలు చేరి పరిసరాలలో దోమలు విపరీతంగా పెరిగాయి ప్రజారోగ్య విభాగం మాత్రం మొద్దు నిద్ర లేవడం లేదని ప్రజలంటున్నారు ఫారిన్ ప్రక్రియను మొక్కుబడిగానే మార్చేసింది ఉన్న యంత్రాలను మూలనబడ్డాయి కొత్త యంత్రాలను కొనుగోలు చేసే విషయంలో నిధులు లేవనే సమాధానం. పంచాయతీల్లో నిధులు లేక పరిశుభ్రత పనులకు ఆటంకంగా మారింది మండలంలోని పలు గ్రామాల్లో మురుగునీరు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక అక్కడే నిలిచిపోతుంది దీంతో సాయంత్రం వేళలో దోమల సంచారం ఎక్కువగా ఉంటుంది దోమల నివారణకు పాగింగ్ తూతుమంత్రంగా సాగుతుంది దీని ఫలితంగా దోమలు వృద్ధి చెందుతున్నా యి వాటి వల్ల కలిగే విష జ్వరాలను నివారించాల్సిన వైద్య ఆరోగ్య సంస్థలు ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలం అవుతున్నాయి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న దోమలను కట్టడి చేసేందుకు అధికార యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని మండలంలోని ప్రజలు వాపోతున్నారు దీనిపై సంబంధిత సిబ్బంది చర్య తీసుకోగలరు.

## ఘనంగా సినీ నటుడు చిరంజీవి జన్మదిన వేడుకలు



పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 22 ఆడిచర్ల రమేష్ (తెలంగాణ పత్రిక)

సినీ నటుడు చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా వారి అభిమానులు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలుసేవా కార్యక్రమాలు చేపట్టారు.చిరంజీవి యువత ఆధ్వర్యంలో పుట్టినరోజు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు వేల్పుల వెంకటేష్,రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని నియోజకవర్గంలోని పలు మండలాల దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనేక గ్రామాల్లో మొక్కలు నాటి వాటికి టీ గార్డులను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెన్నం రవీందర్,రక్త నేత్రదాన జిల్లా కన్వీనర్ సముద్రాల రాజ్ కుమార్ మాట్లాడుతూ,గత 35 ఏళ్లుగా చిరంజీవి ప్రజాసేవా సమితి ఆధ్వర్యంలో రక్తదానం,నేత్రదానం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సేవా కార్యక్రమాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించిందని,రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పెద్దపల్లి చిరంజీవి సేవా సమితి ఉత్తమ అభిమాన సేవా సంస్థగా అవార్డును అందుకుందని పేర్కొన్నారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.డి.రఫీక్,అనాసి రాజేశం,కొడపత్రి శ్రావణ్,బాలసాని సతీష్,నాగుల మల్లేష్,ఈదునూరి విజయ్,పెర్క నీరజ్,కనుకుట్ల శివ,ఈర్ల అజయ్,అవుల సంతోష్,పరుష తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన అనుపమ రావు

వీణవంక ప్రతినిధి,ఆగస్టు 22( తెలంగాణ పత్రిక



వీణవంక నూతన తహసిల్దారుగా అనుపమ రావు శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఉత్తర్వుల మేరకు, వీణవంక తహసిల్దారును గంగాధర మండలానికి బదిలీ చేయగా, గంగాధర మండల తహసిల్దార్ కొనసాగుతున్న అనుపమ రావును వీణవంక తహసిల్దారుగా బదిలీ చేశారు. శుక్రవారం వీణవంక మండల తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించగా, నాయబ్ తహసీల్దార్ నిజాముద్దీన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రవి, నరసయ్య, రెవెన్యూ సిబ్బంది కలిసి పూల గుచ్చాలు అందజేస్తూ,శాలువా కప్పి ఘన స్వాగతం.

## జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి బీ.పీ.మిషన్లు అందజేత



పెద్దపల్లి జిల్లా ఆర్సి ఆగస్టు 22 అడిచర్ల రమేష్ (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ పట్టణంలోని వారాహి రెస్టారెంట్ అధినేత గుజ్జ విజయ్ రావు కుమారుడు గుజ్జ హద్యుత్ రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పేషంట్ల సౌకర్యార్థం బీ.పీ.మిషన్లు అందజేసి ఉదారత చాటుకున్నారు.అనంతరం స్థానిక మానసిక వికాలంగుల కేంద్రంలో అన్నదానం నిర్వహించారు.పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్న గుజ్జ విజయ్ రావు తన కుమారుడీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ మిషన్లు అందజేయడం పట్ల ఆస్పత్రి సూపరింటుండెంట్ డాక్టర్ రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒజ్జ సతీష్ యాదవ్,చిట్టవేని సదయ్య, ఆశినేని సంతోష్,కార్తీక్,విజయ్,అజయ్,సాయి,శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

- తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్
-100 మంది సీనియర్ ఫోటోగ్రాఫర్లకు ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 22 ( తెలంగాణ పత్రిక)





ఫోటోగ్రాఫర్లు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ అన్నారు. గురువారం రాత్రి స్థానిక నందన గార్డెన్‌లో పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా ఫోటోగ్రాఫర్ లు ముందుకు సాగాలన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కుటుంబ భరోసా పథకాన్ని ప్రవేశపెట్టామని, ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు చనిపోయిన 140 మంది ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు 2 కోట్లపైగా ఆర్థిక సహాయం అందించామన్నారు. ఫోటోగ్రాఫర్ల పిల్లల ఉన్నత చదువులకు ఆర్థిక చేయూత,రెండు నెలల పాటు పనిచేసుకోలేని స్థితిలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని అన్నారు.అనంతరం జిల్లాలోని 100 మంది సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు.జిల్లా వ్యాప్తంగా ఒకే రేట్ల పట్టికను ఆవిష్కరించారు. కుటుంబ భరోసా లో ఉండి మరణించిన రామగుండం అసోసియేషన్ సభ్యులు కడమంచి దినేష్ కు చెందిన 4,20,000/- రూ.ల చెక్కును అసోసియేషన్ బాధ్యులకు అందించారు. ఉన్నత చదువుల కొరకు పది మంది విద్యార్థులకు ఐదు వేల రూపాయల చొప్పున చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,సౌత్ ఇండియా ప్రతినిధి,పూజా ల్యాబ్ అధినేత రాజేష్ రెడ్డి,రాష్ట్ర ముఖ్య సలహాదారులు మహిమాల కేదార్ రెడ్డి,కరీంనగర్ జిల్లా అధ్యక్ష,కోశాధికారులు తుమ్మ చందు,మధు,మంచిర్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారులు అప్పాసు రామన్న,శ్వాస తిరుపతి, ముక్కెర శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి,కోశాధికారి యం.డి ఇర్ఫాన్,అల్లం సతీష్,పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్, జిల్లాలోని పట్టణ, మండల అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,కోశాధికారులు,జిల్లా సలహాదారులు,జిల్లా కమిటీ సభ్యులు, సన్మాన గ్రహీతలతో పాటు అధిక సంఖ్యలో ఫోటో,వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# కోలాహలంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

-పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు

సత్తుపల్లి, ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక)



పద్మ భూషణ్, మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను సత్తుపల్లి నియోజకవర్గ చిరంజీవి సేవా సమితి ఆధ్వర్యంలో సత్తుపల్లి బస్టాండ్ రింగ్ సెంటర్ లో ఏర్పాటు చేశారు. ఈ పుట్టినరోజు వేడుక కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కేక్ కట్ చేసి చిరంజీవి అభిమానులతో కలిసి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని పద్మ భూషణ్ మెగాస్టార్ చిరంజీవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సత్తుపల్లి పట్టణం లో పాదాచారులకు భోజనం ప్లేట్స్ అందజేశారు. మెగాస్టార్ చిరంజీవి నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు గురించి ముఖ్యం గా చిరంజీవి బ్లడ్ బ్యాంక్, నేత్ర దానం గురించి వారి గొప్ప సేవా గుణం గురించి కొనియాడారు. సత్తుపల్లి నియోజకవర్గంలో, ఉమ్మడి రాష్ట్రాల్లో చిరంజీవి అభిమానులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, పట్టణ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి గణేష్, మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తోట కిరణ్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు,కమల్ పాషా, మాజీ కౌన్సిలర్స్ గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, కాపు సంఘం నాయకులు రామిశెట్టి సుబ్బారావు, సీనియర్ పాత్రికేయులు చిరంజీవి అభిమానులు భీమిశెట్టి రాము, బాలకృష్ణ, బత్తుల భరత్ కుమార్, కాలం రామకృష్ణ, స్టూడియో రాము, యాసిర్, రామిశెట్టి లక్ష్మణ్ రావు,కల్నేని రాజేష్, తోట రాజేష్, ఐ శ్రీను, రామిశెట్టి శ్రీను, చంటి, నాగు, తమ్మిశెట్టి గణేష్, వంశీ, మెగాస్టార్ చిరంజీవి అభిమానులు, మెగా కుటుంబ అభిమానులు, కాపు సంఘం కుటుంబ సభ్యులు, చిరు యూత్, సేవా సమితి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

# కాకర్లపల్లి రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటిన ఎమ్మెల్యే దంపతులు

సత్తుపల్లి, ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక)





సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా పలు కార్యక్రమాలలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని కాకర్లపల్లి రోడ్ లో రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ కమీషనర్ నరసింహ, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజాల రాణి, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, ఐ శ్రీను, మొరిశెట్టి సాంబశివరావు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుమారి, మానుకోట ప్రసాద్, సత్తుపల్లి మండలం, సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, కాకర్లపల్లి కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలకు మాతృత్వం గొప్ప వరం

-హుజురాబాద్ ప్రాజెక్టు సిడిపిఓ సుగుణ..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 22( తెలంగాణ పత్రిక).





వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలు 1,2 సంయుక్తంగా శుక్రవారం శుక్రవారసభను కన్నుల పండుగగా జరుపుకున్నారు. శుక్రవార సభకు హుజురాబాద్ సిడిపిఓ సుగుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శుక్రవార సభలో బాలింతలను, గర్భిణీలను సమావేశపరిచి, సిడిపిఓ శుక్రవారసభను ఉద్దేశించి మాట్లాడుతూ.. మాతృత్వం మహిళలకు దేవుడిచ్చిన వరమని, సమాజంలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, మాతృత్వం గొప్ప వరమని, ప్రతి అంగన్వాడి కేంద్రాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సభ నిర్వహించి, గర్భిణీల, బాలింతల ఆరోగ్య సమస్యలు తెలుసుకుంటూ, వారిలో అనారోగ్య సమస్యలకు పరిష్కారాలు చెబుతూ, పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తూ, అంగన్వాడీ కేంద్రాలలో గుడ్లు, పాలు, బలవర్ధకమైన ఆహారాన్ని ఒక పూట భోజనంగా అందిస్తూ, ఆరోగ్య సమస్యలపై ప్రీస్కూల్ పిల్లలకు ఆర్ బి ఎస్ కే వారి ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, మహిళల, పిల్లల ఆరోగ్యానికి రక్షణ మందిరాలుగా అంగన్వాడీలు వర్ధిల్లుతున్నాయని, అంతేకాక ప్రీస్కూల్ పిల్లల ఆలనా పాలన కేంద్రాలుగా, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు చురుకుగా తయారై, పై తరగతులు చదువుకునేందుకు మానసికంగా సంసిద్ధంగా ఉంచడంలో అంగన్వాడీ సిబ్బంది అమోఘంగా పనిచేస్తున్నారన్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సమావేశంలో ఎసిడిపిఓ ప్రవళిక, ప్రైమరీ స్కూల్ టీచర్లు, అంగన్వాడి టీచర్లు స్వరూప, లావణ్య,ఆశ సరిత,ఆయా సమ్మక్క,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# అధనపు గదుల నిర్మాణం కొరకు మంత్రి పొంగులేటిని కలిసిన లాయర్ దార సుధాకర్

(తెలంగాణ పత్రిక )ఆగస్టు 22కూసుమంచి :

గట్టుసింగారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కొరకు గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ కలిసిన కాంగ్రెస్ నాయకులు లాయర్ దార సుధాకర్ మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అతి తోరలో పాఠశాల కోసం నిధులు మంజూరు చేస్తామనీ తెలిపారు. కూసుమంచి మండల కేంద్రంలోని గట్టుసింగారం లో ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కొరకు తిరుమలయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామంలో మంత్రి పర్యటన లో గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ కలిసిన విషయం తెలియచేసిన కాంగ్రెస్ నాయకులు లాయర్ దార



సుధాకర్ ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకు ఉన్న గట్టుసింగారం ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు గదులు లేక బయట చెట్ల కింద కూర్చొని చదువుకోవాల్సి వస్తుంది అని వర్షం వచ్చినపుడు విద్యార్థులు ఇబ్బందులు గురి అవుతున్నారు అని గట్టుసింగారం ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదులు నిర్మించి పిల్లల మనుగడకు దోహద పాడుతారు అని మరియు గ్రామంలో వివిధ సమస్యల గురుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి లాయర్ సుధాకర్ వివరించారు.

# పత్రికా కథనాలకు స్పందించిన అధికారులు

-జాండీస్ పై ప్రక్షాళన మొదలుపెట్టిన అధికారులు..
-త్రాగునీటి కలుషితం వల్ల ప్రబలిన జాండీస్..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 22( తెలంగాణ పత్రిక)

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో జాండీస్ వ్యాప్తి చెండటంపై వివిధ పత్రిక కథనాలకు స్పందించిన, అధికార యంత్రాంగం బేతిగల్ గ్రామంలో క్షేత్ర పర్యటన చేస్తూ, జాండీస్ ప్రబలడంపై, కారణాలు వెతుకుతూ గ్రామంలో సర్వే నిర్వహించారు. సర్వేలో భాగంగా శుక్రవారం మిషన్ భగీరథ ఎస్ ఈ రాములు గ్రామంలో పరిశీలించారు.. వైద్య అధికారితో మాట్లాడి వివరాలు



తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్, వాటర్ ప్లాంట్ ను పరిశీలించి,ఏ ఈ శ్రీనివాస్ తో మాట్లాడి నీటి నమూన వివరాలు తెలుసుకున్నారు. ఇంపుట్, ఔట్ పుట్ నుంచి వచ్చే తాగునీటిని పరీక్షించారు. గ్రామం లో వైద్య శిభిరం ఇంకో నాలుగు రోజుల పాటు కొనసాగనుంది అన్నారు. మిషన్ భగీరథ ఎస్ ఈ రాములు వాటర్ ట్యాంక్ ఎక్కి పరిశీలించారు. గ్రామ పరిశీలనలో, డీఈ ఇంట్రా శ్రీనివాస్, డీఈ గ్రిడ్ బాలరాజు,ఎంపీడీఓ శ్రీధర్, ఎంపీవో సురేందర్ తదితర అధికారులు ఉన్నారు.

# గణపవరంలో పనుల జాతర సందర్భంగా పశువుల కొట్టాలు ప్రారంభం

-గ్రామపంచాయతీ కార్యాలయంలో వికలాంగుడికి ఘన సన్మానం

కోదాడ : ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక )

కోదాడ మండలం గణపవరం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పనులు జాతర 2025 సందర్భంగా గ్రామ కార్యదర్శి జీవిత రెడ్డి గ్రామంలో ముగ్గురు రైతులకు సంబంధించిన రైతుల పశువులు కొట్టాల లబ్ధిదారులు బొడ్డు విజయ సైదులు, కుర్ర పిచ్చమ్మ వెంకట నరసయ్య, బాలేబోయిన వీరలక్ష్మి శ్రీను ల కొట్టాలను ప్రారంభించారు. పనుల జాతర సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం నందు వికలాంగుడు యమ ఆదినారాయణ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామి రెడ్డి, గ్రామ ఆలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, పాపి శెట్టి సత్యం, గ్రామ శాఖ అధ్యక్షుడు జె. నాగ ప్రసాద్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు బండి చిన్న కోటయ్య. ఏ. శ్రీధర్ రెడ్డి , నారపరెడ్డి. మాజీ దేవాలయ చైర్మన్ కె. నరసింహారావు, కె. నాగేశ్వరరావు (ఏటీఎం) విజయలక్ష్మి. బి. సత్యం, పి. బుచ్చాలు, బి దుర్గయ్య,ఈ. రామారావు, నరేష్, సైదులు, వీరేష్, గ్రామ పెద్దలు గ్రామ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వ్యవసాయ పరిశోధన స్థానం మరియు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, తోర్నాల నుంచి శాస్త్రవేత్తల బృందం డా. సంతోష్ కుమార్, డా. పల్లవి, డా. రమాదేవి, సరిత

అక్కన్నపేట తెలంగాణ పత్రిక..022

శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ నుంచి మండల వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత కుందనవానిపల్లీ గ్రామం అక్కన్నపేట్ మండలం లో వరి, ప్రత్తి మరియు మొక్కజొన్న పోల్లాల్ని సందర్శించారు. ఇందులో బాగంగా వరి పంట పిలక దశలో ఉన్నందున 30 కిలోల యూరియా మరియు 15 కిలోల మ్యురాట్ అఫ్ పోటాష్ ను బురద పదునులో సమానంగా చల్లుకోవాలి. ఈ దశలో కలుపు నివారణకు ట్రైఫామోనో 20%ం ఇతాక్సీసల్ఫురన్ 10% ఏ 800 గ్రా. లేదా సైహలోపాప్ బ్యుటేల్ 5% ం పెనక్సులామ్ 1.02 % లేదా పెనక్సులామ్ 40 మి.లీ. ఒక ఎకరాకు పిచికారి చేసుకోవలని తెలిపారు. వరి పంటలో గొట్టం రోగం గమనించినట్లైతే పిప్రోనిల్ 5 ఎస్.సి 2.5 మి.లీ. ఒక ఎకరాకు పిచికారి చేసుకోసుకోవాలి, వరి ఆకు కోనలు ఎర్రబడినట్లితే 400 గ్రా. కార్బెండిజమ్ ను



200 లీటర్ల నీటితో కలిపి పిచికారి చేసుకోవాలి. ప్రస్తుతం ప్రత్తి పంట పూత దశ నుంచి కాయ దశలో ఉంది. ప్రత్తి పంటలో వచ్చే గడ్డి జాతి మరియు వెడల్పాకు కలుపు మొక్కలను నివారించడానికి (2 నుండి 3 ఆకుల దశలో ఉన్న కలుపు మొక్కలు) 2 మి.లీ. క్విజలోఫాప్ ఇథైల్ ం 1.25 మి.లీ. పైరిథాయోబ్యాక్ సోడియం కలుపు మందులను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.పత్తిలో పచ్చ దోమ నివారణకు ఇమిడా క్లోప్రేడ్ 0.3 గ్రా/ లీ లేదా



థైయోమెథాక్సమ్ 0.25 గ్రా / లీ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. ప్రస్తుతం మొక్కజోన్న పీచు దశలో ఉంది. మొక్కజోన్న లో కత్తెర పురుగు ఉధృతి గమనించినట్లైతే దాని నివారణకు క్లోరాంట్రానీలిప్రోల్ 0.4 మీ.లి/ లీ లేదా స్పైనోటోరామ్ 0.5 మీ.లి ఒక లీటరు నీటికి కలిపి మొక్క సుడిలో మందు ద్రావణం పడేటట్టు పిచికారి చేయాలని తెలిపారు .

# యూరియా సరఫరాలో మోడీ ప్రభుత్వం విఫలం

-రైతు గోస గ్రహించని కేంద్ర మంత్రి బండి సంజయ్..
-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 22( తెలంగాణ పత్రిక).

తెలంగాణకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రం నుంచి ఉన్న కేంద్ర మంత్రులు పూర్తిగా వైఫల్యం చెందారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ ఆరోపించారు.వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ కార్యకర్తలతో సమావేశ నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ.. బిజెపి మంత్రుల నిర్లక్ష్యం కారణంగా రైతంగం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. గ్రామీణ ప్రాంతాలలో సొసైటీలలో రైతులు లైన్లు కడుతూ వేసుకున్న పంట ఎక్కడ పాడైపోతుందోనని తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి మంత్రివర్గంలో ఉన్న కేంద్ర మంత్ర



కిషన్ రెడ్డి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు? బండి సంజయ్ కి తెలంగాణ రాష్ట్రంలోని రైతుల ఇబ్బందులు కనబడడం లేదా అని అన్నారు రాష్టానికి రావలసిన కోటా ప్రకారం యూరియా సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం తెలంగాణకు ఇంకా రెండున్నర లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సిందని దాన్ని అందించడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వలనే రైతంగం ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. మొదట్నుంచి బిజెపికి రైతులు అంటే చిన్న చూపు అని గతంలో రైతన్న నడ్డి విరిచే నల్ల చట్టాలు తీసుకొచ్చిందని , దేశవ్యాప్తంగా సమరసిరంగా పోరాడాల్సి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రైతంగం పట్ల కేంద్ర ప్రభుత్వాము వివక్షత చూపుతుందని అన్నారు ఇప్పటికైనా రైతన్నకి సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతులందరినీ ఐక్యం చేసి ప్రభుత్వ అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీమండల కార్యదర్శి పిల్లిరవి యాదవ్, మంత్రి రవి, కీర్తి శివ, రమేష్, నాగరాజు, కొమురయ్య, రాజు, రాజేష్, ఓదేలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధ్యం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కొడిమ్యాల, ఆగస్టు 22: తెలంగాణ పత్రిక.

పల్లెల అభివృద్ధి ద్వారానే దేశం అభివృద్ధి బాటలో సాగుతుందని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. పనుల జాతర-2025లో భాగంగా శుక్రవారం కొడిమ్యాల మండలంలోని చెప్యాల,అప్పారావుపేట గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు, గ్రామాల అభివృద్ధి ద్వారా దేశం సమగ్ర అభివృద్ధిని సాధిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పనుల జాతర-2025 ద్వారా రూ. 2,199 కోట్ల నిధులతో ఇందిరా మహిళా శక్తి - ఉపాధి భరోసా పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పథకాల ద్వారా పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కాంపోస్ట్ గుంతలు, కోళ్ల ఫారాలు, పొలం బాటలు, నర్సరీల పెంపకం, జల నిధి అభివృద్ధి, గ్రామ పంచాయతీలు, అంగన్వాడీ భవనాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ స్వరూప, చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువెరీ నారాయణ, గోగురి మహిపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, గుజ్జుల సునీల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మ్యాకల మల్లేశం, కాడారి మల్లేశం, మల్లా రెడ్డి, నోముల తిరుపతి రెడ్డి, అయిలయ్య, అజయ్, నర్సయ్య, అంజయ్య, శ్రవణ్, నాగార్జున, ప్రసాద్,రాజమల్లు, సత్యం, గోల్కొండ రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మహంకాళి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన



నంగునూరు, ఆగస్టు 22( తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు మండల0 తిమ్మాయిపల్లి గ్రామంలో శుక్రవారం మాతమ్మ సహిత మహంకాళి ఆలయంలో సామూహిక కుంకుమార్చన, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ రెడ్డి సంఘం, మహంకాళి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో గ్రామ మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. శ్రీ మహంకాళి ఆలయ కమిటీ అధ్యక్షుడు చల్లారం రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దామోదర్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణ మాసం చివరి శుక్రవారం అమ్మవారికి కుంకుమ పూజలు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని, అమ్మవారు ఆశీస్సులు ఎల్లవేళల ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, రెడ్డి సంఘ సభ్యులు, మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రూ.10వేల ఆర్థిక సహాయం చేసిన చక్రధర్ గౌడ్



నంగునూరు, ఆగస్టు 22(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖాతా గ్రామానికి చెందిన మంకి యాదయ్య మూడు రోజుల కిందట గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్ గౌడ్ తక్షణ సహాయంగా రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ డబ్బులను గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ ద్వారా పంపించారు. ఈ మేరకు శుక్రవారం గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ మంకి యాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి డబ్బులను అందించారు. ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ మంకి యాదయ్య కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో గడ్డం సాయి శ్యామ్, నీల రాకేశ్, ఎడ్ల అఖిల్, నీల చందు, దండు రాజు, బడే అజయ్, రఘువరన్, భాను, సంతోష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్


# కొడిమ్యాల మండల విశ్వ బ్రాహ్మణ కర్ర పని సంఘం ఎన్నిక

**- నూతన అధ్యక్షుడిగా పొనుగంటి ఆంజనేయులు**



**కొడిమ్యాల, ఆగస్టు 22: తెలంగాణ పత్రిక.**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల విశ్వ బ్రాహ్మణ కర్ర పని సంఘం నూతన అధ్యక్షుడిగా హిమ్మత్రావుపేట గ్రామానికి చెందిన పొనుగంటి ఆంజనేయులు ఎన్నికయ్యారు.?ఈ సందర్భంగా హిమ్మత్రావుపేట గ్రామంలో ఆయనకు ఘన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తాజా మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఆంజనేయులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.?ఈ సత్కార కార్యక్రమంలో తిరుమలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, ఆకునూరి మల్లయ్య, ఆరే లింగయ్య, పడగల దేవయ్య, పిసర చరణ్ రావు, కముటం సాగర్, అలాగే విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులు చంద్రగిరి, మేడ్చల స్వామి, జలంధర్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రామస్తుల సమక్షంలో వైభవంగా జరిగింది.

# ఇంటింటికి మొక్కలు పంపిణీ



**పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 22 ఆడిచర్ల రమేష్ (తెలంగాణ పత్రిక)**

పెద్దపల్లి పట్టణ అంబేద్కర్ కాలనీ 19వ వార్డ్ లో శుక్రవారం రోజున వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.వార్డు ఇంచార్జ్ నల్లాల సురేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నల్లాల సురేష్ మాట్లాడుతూ,పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు.నగరాలు, గ్రామీణప్రాంతాల్లో పచ్చదనం పరచుకుంటే జీవ వైవిధ్యంలో సమతుల్యత సాధించవచ్చని అన్నారు.పట్టణీకరణ,పరిశ్రమల కాలుష్యం కారణంగా దెబ్బ తింటున్న పర్యావరణానికి రక్షణకవచం ఏర్పడుతుంది.ఈ వాతావరణంలో ఆక్సీజన్ స్థాయి పెంచడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి నల్లాల సురేష్,అంబేద్కర్ కాలనీ యూత్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి శ్రీనివాస్,వార్డ్ ఆఫీసర్ లక్ష్మీ, నరసయ్య ,బి.ఎల్.ఓ.హసీనా వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయ పూజారికి ఘన సన్మానం

**-గ్రామస్తుల ఆధ్వర్యంలో...**

**కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 22.**



తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యువజన దినోత్సవం ముగింపు ఉత్సవాల్లో పౌరోహిత్యం విభాగంలో గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు యాద్గార్పూర్ గ్రామ పూజారి శివశాస్త్రిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ...తమ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ పూజారి శివశాస్త్రికి రాష్ట్రస్థాయిలో అవార్డు దక్కడం గర్వించదగ్గ విషయమని హర్షం వ్యక్తం చేశారు. శివ శాస్త్రి గొంతుకే ప్రత్యేకత ఉందని ఆయన చేసే పౌరోహిత్యం, మంత్రోచ్ఛరణ అద్భుతంగా ఉంటాయని చెప్పారు. ఆయనకు అవార్డు దక్కడం తమ గ్రామానికి గొప్ప పేరు తీసుకొచ్చిందని చెప్పారు. శివ శాస్త్రి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆయనకు గ్రామస్తుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఒడ్డయ్య,మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు, మండల కిసాన్ కేత్ అధ్యక్షుడు బోధన్ ఆనంద్,మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సాయిలు, గ్రామస్తులు మహేష్ గౌడ్,అశోక్, బరిశెట్టి సాయిలు తదితరులు పాల్గొన్నారు.ဝ

# అథ్లెటిక్స్ లో భిక్నూర్ విద్యార్థుల ప్రతిభ

**భిక్నూర్, ఆగస్ట్ 22 ( తెలంగాణ పత్రిక )**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగినటువంటి జిల్లా స్థాయి అథెటిక్స్ పోటీలలో భిక్కనూర్ గ్రామానికి చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ చూపించారు. అండర్ 14 విభాగంలో నందిని గోల్డ్ మెడల్స్ సాధించగా అండర్ 16, (600) విభాగంలో నిరీక్షణ సిల్వర్ మెడల్ సాధించిందని కోచ్ భరత్ తెలియజేశారు. బిక్కనూర్ గ్రామంలో క్రీడాకారులకు కొదవలేదని కానీ వారికి తగినంత ప్రోత్సాహం లభించడం లేదని తెలియజేశారు. అన్ని రకాల ప్రోత్సాహం అందిస్తే కనుక బిక్కనూర్ గ్రామంలో నుండి చాలామంది అథ్లెటిక్స్ విభాగంలో జాతీయ స్థాయికి వెళ్లే సత్తా ఉందని తెలియజేశారు.

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పిలుపుమేరకు సేవ్ హైదరాబాద్

**-వేలాది పోలీసులతో సెక్రటేరియట్ నలుమూలల పహారా.. ఎక్కడిక్కడ అరెస్టుల పర్వం..**

**-ఒకటిన్నర సంవత్సరం చూసాం, ప్రభుత్వం, అధికారులతో పనులు చేయించే వరకు పోరాటాలు చేస్తూనే ఉంటాం.. ప్రభుత్వం ఇకనైనా మేలుకుని ప్రజా -సమస్యలపై, ప్రజలకు అందే సేవల పై దృషి పెట్టాలి..**

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్..**

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగష్టు 22, (తెలంగాణ పత్రిక)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పిలుపుమేరకు సేవ్ హైదరాబాద్ పేరుతో నిర్వహించిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం లో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ శ్రేణులతో తరలివెళ్లిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ను అరెస్ట్ చేసిన పోలీసులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ప్రజా పాలన అని మాయమాటలు చెప్పి మోసం చేస్తూ సెక్రటేరియట్ నలుమూలల పోలీసులతో పహారా కాస్తూ , ఎక్కడిక్కడ అరెస్టుల పర్వం కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నియంతలా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు, జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యమైందని, మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే ఉందన, అధికారులతో సమీక్ష చేసి ప్రజల గురించి ఆలోచన చేసిందే లేదన్నారు,ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే మొన్న రామంతాపూర్ లో కరెంట్ షాక్ తగిలి 5 మంది, బండ్లగూడా లో ఇద్దరు చనిపోయేవారా అని ప్రశ్నించారు, జిహెచ్ఎంసి పరిధిలో వారి శాఖల పరిస్తితి అధ్వానంగా ఉందని , విద్యుత్ శాఖ గురించి





ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది, కరెంట్ ఎప్పుడూ వచ్చిద్దో, ఎప్పుడూ పోయిద్దో తెలియని పరిస్

# పాఠశాలకు మంచినీటి డిస్పెన్సర్ అందించిన పూర్వ విద్యార్థులు

**-గ్రంథాలయానికి పుస్తకాల అందజేత**

**నంగునూరు, ఆగస్టు 22(తెలంగాణ పత్రిక):**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలకు శుక్రవారం తాగునీటి డిస్పెన్సర్ తో పాటు పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను అందించారు. 1984-85 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు గత నెల 27వ తేదీన నలభై వసంతాల వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన గురువులకు పాద పూజ నిర్వహించారు. తమకు చదువు చెప్పి చనిపోయిన గురువులతో పాటు, తమతో చదువుకుని మరణించిన విద్యార్థుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి జ్ఞాపకార్థం పాఠశాలకు 1984-85 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు మంచినీటి డిస్పెన్సర్ ను పాఠశాలకు తీసుకెళ్లి అందించారు. పాఠశాల గ్రంథాలయానికి ఆక్స్ ఫోర్డ్



అడ్వాన్స్ డిక్షనరీ, శంకరనారాయణ డిక్షనరీలు, ఇంగ్లీష్, హిందీ, తెలుగు త్రిభాషా డిక్షనరీ, రెన్ అండ్ మార్టిన్ ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు, ఆర్ ఎస్ అగర్వాల్ వెర్బల్ నాన్ వెర్బల్ రీజనింగ్, ఆర్ ఎస్ అగర్వాల్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ పుస్తకాలు, స్పెక్ట్రమ్ మోడర్న్ ఇండియన్ హిస్టరీ, తెలుగు అకాడమీ సైన్స్ అండ్ టెక్నాలజీ పుస్తకాలను శుక్రవారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ కు అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సోషల్ మీడియాలో వృథా చేయకుండా పుస్తకాలను చదవడానికి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కత్తుల లక్ష్మారెడ్డి, పాతూరి శ్రీనివాసరెడ్డి, వెంకయ్యగారి ధర్మారెడ్డి, గాడిపల్లి రవీందర్ రెడ్డి,బొజ్జ సత్యనారాయణ, యాంసాని వెంకట సురేశ్ కుమార్,



దేవులపల్లి పరశు రాములు, దాసరి రాజయ్య, వలపురెడ్డి మల్లారెడ్డి, బూసిరెడ్డి నరోత్తమ రెడ్డి, కత్తుల మల్లారెడ్డి, పాలెపు నర్సింలు, తాళ్ళ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, గిరి తిరుపతి, కన్యాలాల్, కొత్తపల్లి రవి, నగేశ్, అంబిక, వంశీకృష్ణ, రాంగోపాల్ రెడ్డి, రాజమౌళి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పెల్లి మండల కేంద్రంలో బౌల అంతస్థుల నిర్మాణం

**- జి ప్లస్ త్రీ నిర్మాణాలకు అనుమతి ఇచ్చేది ఎవరు**

**- చూసి చూడనట్టుగా వివరిస్తున్న అధికారులు**

**- గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతున్న అధికారులు**

**- ఏజెన్సీ ప్రాంతంలో ఒకటి లేక రెండు అంతస్థలే పర్మిషన్**

**- నాలుగు అంతస్థులు భవనిర్మాణ కట్టడాలను. ఆపేదెవరు**

**- లక్ష్మీదేవి పల్లి అధికారులు,మౌనంగా ఉండటానికి కారణం ఏమిటి**

**కొత్తగూడెం ఆర్సి ఆగష్టు 22 తెలంగాణ పత్రిక**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి కోతవీడు దూరంలో. బౌల అంతస్తులు నిర్మాణం జరుగుతుండగా. ఆ ప్రాంత గ్రామ సెక్రెటరీ సూచిస్తున్నట్టుగా వివరిస్తున్నారు.



కాసులకు కక్కుర్తి పడి. నాకేమీ తెలవదులు అన్నట్టుగా వివరిస్తున్నారు. వీరిపై గతంలో కూడా ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. కానీ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ నిర్మాణాల ఆపకుంటే. జిల్లా అధికారులు కలిసి. ఈ నిర్మాణాలు ఆఫ్ చేయాలని, ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. బౌల హస్త అంతస్తులు నిర్మాణం చేసేటప్పుడు. అండర్ గ్రౌండ్ ఫ్లోర్ కంపల్సరిగా వేయాలి. కానీ అదేమీ పట్టినట్టుగా అధికార వ్యవహరిస్తున్నారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో ఎన్నో భవనాలను కూలిపోయినాయి. ఎలాంటి చర్యలు తీసుకోకుండా. అధికారులు వ్యవహరిస్తున్నారు. తక్షణమే వీరిపై చర్యలు తీసుకోవాలని. వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే వాటికి నోటీసులు ఇచ్చి ఆ నిర్మాణంలో ఆపాలని. ఆ బిల్డింగ్ చుట్టుపక్కల వారు. ప్రమాదం పొంచి ఉందని. ఇలాంటి నిర్మాణాలు ఆఫ్ చేయాలని. వారు కోరుకుంటున్నారు.

# ప్రజలకు ఇచ్చిన 6 వాగ్దాలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-ప్రజల సమస్యలపై పోరాడిన గంగాధర్ రెడ్డి గారిని అరెస్టు చేయడం దారుణం..**

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగష్టు 22,(తెలంగాణ పత్రిక)**

ఎన్నికలకు ముందు ప్రజలకు 6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా, హైదరాబాద్ లో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహించిన సేవ్ హైదరాబాద్ ఛలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,ని సెక్రటేరియట్ దగ్గర పోలీసులు అన్యాయంగా అరెస్ట్ చేశారు,ప్రజల తరపున నిజమైన సమస్యలపై పోరాడిన నేతలను అణచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ధోరణి అని స్పష్టంగా బయటపెడుతోందని గంగాధర్ రెడ్డి, పేర్కొన్నారు, ప్రభుత్వం ఏర్పడి 20, నెలలు కావస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6, గ్యారంటీలు ఒక్కటి కూడా అమలు చేయలేకపోయిందనీ ఆరోపించారు, రైతులకు సాగునీరు ఇవ్వలేని ఈ సర్కారు, యూరియా కూడా సరఫరా చేయలేదని, ఇప్పుడు హైదరాబాద్ ఉచిత తాగునీటి పథకానికి కూడా పాతరేయాలని చూడటం వారి మూర?త్వానికి పరాకాష్ట అని అన్నారు./, హైడ్రా వంటి దిక్కుమాలిన నిర్ణయాలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని ప్రపంచస్థాయి నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు ఈ ప్రభుత్వం అడ్డంకిగా మారి, సామాన్య ప్రజలకు శాపంగా మారిందన్నారు. అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ, వర్షాలతో ధ్వంసమైన రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతుంటే, వాటిని పట్టించుకోవడం మానేసి, ఇప్పుడు ఫ్రీ వాటర్ స్కీమ్‌ను కూడా గండికొట్టే ప్రయత్నం చేస్తున్నారనీ విమర్శించారు, నిరుద్యోగులకు వాగ్దానం చేసిన ఉద్యోగాలు నెరవేరలేదు,పింఛన్లు,రేషన్ పంపిణీలో అవ్యవస్థలు, అవినీతి పెరిగాయనీ దుయ్యబట్టారు పెట్రోల్, గ్యాస్, కరెంట్ బిల్లుల భారం, ధరల పెరుగుదలతో సాధారణ కుటుంబాలు కృంగిపోతున్నాయి, మహిళలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదు గృహిణుల కోసం ప్రకటించిన పథకాలు వాయిదా పడుతూ వస్తున్నాయి, దళితుల కోసం ఇచ్చిన హామీలు మాయమాత్రాలుగా





మిగిలాయి, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కల ప్రజలకు కలగానే మిగుస్తున్నారు, హైదరాబాద్ ప్రజలపై, తెలంగాణ ప్రజలపై మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే గట్టి గుణపాఠం చెబుతారని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, ధ్వజమెత్తారు..

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పనిలో చిత్తశుద్ధి..వృత్తిలో అంకిత భావం..!







- సేవలకు లభించిన గుర్తింపు
- ఎస్సీఈఆర్టీ మ్యాగజైన్లో విజయ కథనం (సక్సెస్ స్టోరీ)
- బడుగుల గురువు సురేశ్ కుమార్
- వరించిన పురస్కారాలు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు22(తెలంగాణ పత్రిక):

పనిలో చిత్తశుద్ధి..., వృత్తిలో అంకిత భావం..., సేవా దృక్పథం ఉంటే అవార్డులు, గుర్తింపు వెతుక్కుంటూ వెన్నంటేవస్తాయి. సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం రామంచ ప్రాథమిక పాఠశాల ఎస్జీటీగా పనిచేస్తూ 2024వ సంవత్సరానికి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు పొందిన యాంసాని వెంకట సురేశ్ కుమార్ విజయ కథనం (సక్సెస్ స్టోరీ) తాజాగా తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధనా సంస్థ(ఎస్సీఈఆర్టీ) ప్రచరణ ఇందుకు నిదర్శనం. తాజాగా తెలంగాణ రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ సంస్థ, నేషనల్ సెంటర్ ఫర్ స్కూల్ లీడర్ షిప్ ఎన్ఐఈపీఏ ఆధ్వర్యంలో తెలంగాణ స్కూల్ లీడర్ షిప్ అకాడమీ 2025 వ సంవత్సరంలో ప్రచురించిన ట్రైల్ బ్లేజర్స్ (మార్గదర్శకులు) అనే సంచికలో విజయ కథనం ప్రచురితమైంది. దీంతో రామంచ ప్రాథమిక పాఠశాలకు మరోసారి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. సురేశ్ కుమార్ 2024లో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుకున్నారు. సెప్టెంబర్ 5 వ తేదీన హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వెనకబడిన తరగతుల సంక్షేమం, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ఆచార్య కోదండరామ్, కూర రఘోత్తం రెడ్డి, అరికెల నర్సారెడ్డి, ఎ వి ఎన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు వెంకట నరసింహారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి తదితరుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

**నియామక ప్రక్రియలో లోపాలపై గళమెత్తి...**

ఉస్మానియా యూనివర్సిటీ ఎక్సటర్నల్ ద్వారా బి ఏ, అలగప్ప యూనివర్సిటీ నుంచి బి ఇడి చదివిన సురేశ్ కుమార్ 1998లో డీఎస్సీ రాసి ఉపాధ్యాయ వృత్తికి అర్హత సాధించారు. నియామక ప్రక్రియలో అధికార యంత్రాంగం చేసిన పొరపాటు వల్ల ఎంపిక కాలేదు. నియామక ప్రక్రియలో చేసిన పొరపాట్లకు సంబంధించిన ఆధారాలతో సహా అప్పటి ఉన్నతాధికారులకు, మంత్రులకు వినతి పత్రాలను సమర్పించారు.జరిగిన పొరపాట్లను సరిదిద్దాలని గళం ఎత్తారు. అయినా స్పందన లేక పోవడంతో కోర్టును ఆశ్రయించారు. ఆధారాలను పరిశీలించిన కోర్టు పొరపాట్లను సరిదిద్ది నియామకాలను చేపట్టాలని తీర్పును ఇచ్చింది. దీంతో సురేశ్ కుమార్ తో పాటు మరో 200 మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఫలితంగా సెకండరీ గ్రేడ్ టీచర్ గా ఎంపికైన సురేశ్ కుమార్ 2000లో ఉపాద్యాయ వృత్తిలో చేరారు. అప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని చేగుంట మండలంలో పోతాన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో మొదటి సారిగా విధుల్లోకి చేరిన సురేశ్ కుమార్ విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేయడమే కాక, దాతల సహకారంతో పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేశారు.

**పాఠశాలకు స్థలాన్ని సమకూర్చి...**

పోతన్ పల్లి ప్రాథమిక పాఠశాలకు దాతల సహాయంతో ఎకరం స్థలాన్ని సేకరించి పాఠశాలకు రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ స్థలం విలువ ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో రూ.45 లక్షల విలువ ఉంటుంది. ఈ పాఠశాలలో సురేశ్ వద్ద చదువుకున్న పలువురు విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారు. పలువురు విద్యార్థులు సైంటిస్టులుగా, సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా, బ్యాంకింగ్ రంగంలో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. పోతాన్ పల్లిలో ప్రాథమికోన్నత పాఠశాలలో సురేశ్ కుమార్ కృషి వల్ల విద్యార్థుల సంఖ్య 48 నుంచి 272 పెరిగింది. దాతల సహకారంతో పాఠశాలకు 49 బెంచీలు, 20 కుర్చీలు, 7 టేబుళ్ళను సమకూర్చారు.వల్లూరు నర్సరీ నుండి మొక్కలను తెప్పించి పాఠశాల ఆవరణలో నాటి సంరక్షించడతో 2003లో హరిత పాఠశాలగా మారింది.

**గంగిరెద్దుల వారి పిల్లలకు విద్యనందించి...**

పోతన్ పల్లి నుండి నంగునూరు మండల కేంద్రమైన నంగునూరు పరిధిలోని గంగిరెద్దుల కాలనీ అయిన రాంనగర్ ప్రాథమిక పాఠశాల కు బదిలీపై 2005 లో వచ్చారు. సంచార జీవనం గడిపే గంగిరెద్దుల వారి పిల్లల చదువు కోసం చిత్త శుద్ధితో కృషి చేశారు. వీరికి దాతల సహకారంతో ఉచిత దుస్తులు,నోట్ పుస్తకాలు, పెన్నులు, పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, అందించి వారికి విద్యను బోధించారు. గంగిరెద్దుల వారు సంచార జీవనం గడపడం వల్ల స్థానికంగా ఉండడం లేదు.దంతో వారి పిల్లల చదువుకు ఆటంకం కలిగేది. దీనికి పరిష్కారంగా ఈ పిల్లలను నంగునూరులోని వెనుకబడిన విద్యార్థుల వసతి గృహంలో చేర్పించి వారు ప్రతి రోజు బడికి వచ్చేలా చర్యలు తీసుకున్నారు. సురేష్ కుమార్ అక్కడి నుంచి బదిలీపై వెళ్ళాక ఆ బడి విద్యార్థులు లేక మూసివేశారు.

**పాఠశాల ఆవరణను ఉద్యాన వనంలా మార్చి....**

2009లో తొగుట మండలం పెద్ద మాసానిపల్లిలోని ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. ఇక్కడ విద్యార్థులకు విద్యాబోధన చేస్తూనే బడి రూపురేఖలను మార్చారు. వానాకాలంలో పాఠశాల ఆవరణలో నీరు నిలిచి విద్యార్థులు చదువుకు ఆటంకం కలిగేది. దీనిని దృష్టిలో పెట్టుకుని దాతలు, ప్రజాప్రతినిధుల సహకారంతో పాఠశాల ఆవరణలో మొరం పోయించి నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకున్నారు. పాఠశాలలో వివిధ పండ్ల మొక్కలను నాటారు. అవి ఏపుగా ఎదిగి విద్యార్థులకు పండ్లను అందిస్తున్నాయి. సురేశ్ కుమార్ కృషి వల్ల ఆవరణ ఉద్యానవనంలా మారింది. పాఠశాలలో పెంచిన కిచెన్ గార్డెన్ విద్యార్థులకు ప్రతి రోజు రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తోంది. విద్యార్థులకు నోట్ పుస్తకాలు, దుస్తులు, విద్యా సామగ్రిని అందించి ఉదారతను చాటుకున్నారు. పెద్దమాసాన్ పల్లి మదిర గ్రామం అయిన ఇందిరానగర్ లో రూ.12 వేలు వెచ్చించి తో గ్రామం లోని వీధులలో మొరం పోయించి అంతర్గత రహదారులను చదును చేయించారు.అప్పటి ఎమ్మెల్యే రామలింగారెడ్డి సహకారంతో ప్రధాన రహదారి నుంచి గ్రామానికి రూ.13 లక్షలతో సిసి రహదారి వేయించారు.ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో జ్యోతి నర్సరీ కి చెందిన శ్రీనివాస్ రెడ్డి సహకారంతో అన్ని రకాల పండ్ల చెట్లతో కలుపుకొని అర ఎకరం విస్తీర్ణంలో 500 మొక్కలు నాటి హరిత పాఠశాలగా తీర్చిదిద్దిన వైనం ప్రశంసలు అందుకున్నది. పాఠశాల ఆవరణలో జామ, ఐదు రకాల మామిడి, మునగ, బొప్పాయి, పనస, కొబ్బరి, రామ సీతాఫలం, దానిమ్మ, సపోటా, నిమ్మ, బాదాం, ఉసిరి, ఎర్రచందనం, వేప, టేకు, నీలగిరి వంటి మొక్కలు నాటి సంరక్షించారు. అవి ఇప్పుడు పెరిగి ఫలాలను ఇవ్వడమే కాక ఉద్యానవనంలా మారింది. అంతేకాక 200 మామిడి మొక్కలను, 500 ఎర్ర చందనం మొక్కలను ఇంటింటికి పంపిణీ చేశారు. అప్పట్లో విద్యార్థులకు పాఠశాల దుస్తులు ప్రభుత్వం ఇచ్చేది కాదు. దీంతో దాతల సహకారంతో రెండు జతల దుస్తులను, చెప్పులు విద్యార్థులందరికీ అందించి తన సేవాభావాన్ని చాటుకున్నారు. నోట్ పుస్తకాలను, పెన్నులు పెన్సిళ్ళు అందజేశారు. దీంతో హాజరు శాతం పెరిగింది.

**ఇంటింటికి వెళ్లి విద్యనందించి....**

ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాల నుంచి 2018లో రామంచ ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయ్యారు. దాతల సహకారంతో 2019లో రూ.70 వేలతో రామంచ ప్రాథమిక పాఠశాలకు రంగులు వేయించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ పాఠశాలలో సురేశ్ కుమార్ కృషి వల్ల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కరోనా సమయంలో విద్యాభివృద్ధికి చేసిన కృషి విద్యార్థుల తల్లిదండ్రుల ప్రశంశలు పొందింది.



కరోనా సమయంలో లాక్ డౌన్ వల్ల ఇచ్చిన సెలవు కారణంగా పాఠశాల మూతపడడంతో సురేశ్ కుమార్ తరగతుల వారీగా వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేసి ప్రతిరోజు ఆన్లైన్ క్లాసుల ద్వారా పాఠాలు చెప్పారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విద్యార్థుల హెూంవర్క్ లను వాట్సాప్ గ్రూప్ ల ద్వారా పర్యవేక్షించారు. మధ్యాహ్నం పూట ఇంటింటికీ తిరిగి ఆన్లైన్ క్లాసులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. సురేశ్ కుమార్ కృషి వల్ల విద్యార్థుల సంఖ్య భారీగా పెరగడంతో పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం మన ఊరు మన బడి పథకం కింద అదనపు తరగతి గదులను నిర్మించింది. కమ్యూనిటీ సర్వీస్ నిధులను సేకరించి రూ. 20లక్షలతో ఆధునిక టాయిలెట్లు విద్యార్థుల కోసం నిర్మింపజేశారు. పాఠశాలలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు. విద్యార్థులకు దాతల సహకారంతో వివిధ సౌకర్యాలను కల్పించారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను తలిదండ్రుల సమక్షంలో ప్రదర్శింపజేసి బడి పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కల్పించారు. ఆరు సంవత్సరాల నుంచి విద్యార్థులకు ప్రతి ఏటా రూ.60 వేలకు పైగా విలువైన నోటు పుస్తకాలను దాతలు, లయన్స్ క్లబ్ సహకారంతో అందజేశారు.దాత లక్ష్మణ్ గౌడ్ సహాయంతో పాఠశాలలో వివిధ రకాలయిన అరవై రకాల పండ్ల మొక్కలను నాటి సంరక్షిస్తున్నారు.లయన్స్ క్లబ్ సహకారంతో రూ.75 వేల విలువగల స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేశారు. రామంచ గ్రామానికి చెందిన బొమ్మ సంజీవరెడ్డి సహకారంతో వారి తండ్రి ధర్మారెడ్డి జ్ఞాపకార్థం రూ.95 వేల విలువగల పాఠశాల డయాస్ నిర్మించారు.

**రూ.4 లక్షల విలువ చేసే సామాగ్రి పంపిణీ...**

ఇప్పటి వరకు దాతల సహకారంతో పాటు తన స్వంత ఖర్చుల నుంచి సుమారు నాలుగు లక్షల రూపాయల విలువజేసే వివిధ సామగ్రిని అందించారు. విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు, నోటు పుస్తకాలు, పాదరక్షలు, పెన్నులు, పెన్సిల్లు, జ్యామితి బాక్సులు, మధ్యాహ్న భోజన పళ్ళాలు, గ్లాసులు అందించారు.

**తల్లిదండ్రుల భాగస్వామ్యం....**

పాఠశాల నిర్వహణలో తల్లిదండ్రులను భాగస్వాములను చేసి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచారు. ప్రతినెలా క్రమం తప్పకుండా నిర్వహించే తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ప్రదర్శింప జేసి బడి పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా చర్యలు తీసుకున్నారు.

**ఇప్పటి వరకు సురేశ్ కుమార్ అందుకున్న అవార్డులు...**

-రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉమ్మడి మెదక్ జిల్లాలో చేగుంట మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

- రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉమ్మడి మెదక్ జిల్లాలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

-వైశ్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

-లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

-రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

-ఎస్సీఈఆర్టీ, నేషనల్ సెంటర్ ఫర్ స్కూల్ లీడర్ షిప్ ఎన్ఐఈపీఏ ఆధ్వర్యంలో తెలంగాణ స్కూల్ లీడర్ షిప్ అకాడమీ ప్రచురించిన ట్రైల్ బ్లేజర్స్(మార్గ దర్శకులు) సంచికలో విజయ కథనం(సక్సెస్ స్టోరీ) ప్రచురితం.

## వెల్దుర్తి మండలం ఎలుకపల్లి చేరిలా గ్రామంలో అభివృద్ధి దిశగా పనుల జాతర నిర్వహించిన

-వెల్దుర్తి ఎంపీడీవో ఉమాదేవి,

-ఏఈపిఆర్ పవన్



వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,22 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలం ఎల్కపల్లి, శేరిల్లా గ్రామాలలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవనం నిర్మాణానికి ఎంపీడీవో ఉమాదేవి శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆమె తెలిపారు, గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈపిఆర్ఓ పవన్, పంచాయతీ ఈవో బలరాం రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీలో అస్సమ్మతి సెగలు

-సొంత పార్టీ నేతనే ముందస్తు అరెస్టు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 22)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కేంద్రంలో అధికార కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సెగలు మొదలైనట్లు తెలుస్తుంది. నిన్న, మొన్నటి వరకు అధికార పార్టీలో అంతా బాగానే ఉన్నట్టు అనిపించిన ఒక్కసారిగా నేతల మధ్య సెగలు భగ్గుమని రాచుకున్నాయి, చివరికి అధికార పార్టీ ప్రజా ప్రతినిధి తన పర్యటన సందర్భంగా వాళ్ళ సొంత పార్టీ కార్యకర్తనే పోలీస్ స్టేషన్ కు తరలించాల్సిన పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళ్లితే.. చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పలు అభివృద్ధి పనుల నిమిత్తం ఈ రోజు బోయినిపల్లి మండలంలో చొప్పదండి ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా నీలోజిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షుడు కూస రవీందర్, ను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి తరలించడం స్థానికంగా పార్టీ నేత లలో ప్రజలలో చర్చనీయాంశంగా మారింది. దీంతో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలను బయటపెట్టింది. అయితే ఇటీవల మండల ఎస్సై సెలవు పై వెళ్లిన విషయంలో ఎమ్మెల్యే సత్యం, కు, రవీందర్, కు మధ్య విభేదాలు తలెత్తడం, ఈ విషయంలో ఎమ్మెల్యే సత్యం, ను కూస రవీందర్ ప్రశ్నించడమే ఈ వివాదానికి దారితీసిందని అందుకే సత్యం పర్యటనల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కూస రవీందర్ ను ముందస్తు అరెస్టు చేసినట్లు తెలుస్తుంది. రవీందర్ ప్రస్తుతం ఎక్కడ ఉన్నాడు అన్న విషయం పై సందిగ్ధత నెలకొంది. దీనిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ఖమ్మం జిల్లా 8వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన బోడ శ్రావణ్



(తెలంగాణ పత్రిక ఆగస్టు 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



వై.ఎస్.ఆర్ నగర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చిత్తశుద్ధితో అభివృద్ధి పనులను చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు లబ్ధిదారులు దేవర్ల లక్ష్మి, రాగం ముత్తమ్మ, మేడా కళ్యాణి వారి ఖాళీ స్థలాల్లో శంకుస్థాపన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకుడు బోడ శ్రావణ్ కుమార్, స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పనుల జాతరలో భాగంగా రెండు అంగన్వాడీలకు శంకుస్థాపన



భిక్కనూర్, ఆగస్ట్ 22 ( తెలంగాణ పత్రిక )

భిక్కనూరు మండల పరిధిలోని భాగంగా పనుల జాతర కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా భిక్కనూర్ మండల పరిధిలోని అంతంపల్లి గ్రామం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ భిక్కనూర్ పరిధిలో రెండు అంగన్వాడిలకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం అంతంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గత సంవత్సరం నందు ప్రారంభించిన పశువుల కొట్టం పనులు పూర్తి అయినందున అట్టి పశువుల కొట్టమును ప్రారంభించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారులు మండల పంచాయతీ అధికారులు గ్రామ పంచాయతీ అధికారి పట్టణంలోని ప్రముఖులు పాలుపంచుకోవడం జరిగినది.

## ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఎస్సై

తెలంగాణ పత్రిక ఆగస్టు 22 ఖమ్మం ,వైరా




వైరా మండలంలో ఫెర్టిలైజర్ దుకాణాలు ఫెర్టిలైజర్ తనిఖీ చేసిన వైరా ఎస్సై పి రామారావు ఈ సందర్భంగా ఆయన షాపు నిర్వాహకులతో మాట్లాడుతూ మార్కెట్లోకి నకిలీ మందులు గుర్తించి వాటిని, రైతులకు అమ్మకాలు జరపవద్దని అన్నారు అదేవిధంగా రైతులు మందులు తీసుకునేటప్పుడు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని అన్నారు.యూరియా కొరతను సృష్టించి ప్రజలను ఇబ్బంది గురి చేయొద్దని ఆని అన్నారు . ఎరువులు కొనేటప్పుడు రైతులకు ఒకదానికొకటి లింక్ పెట్టి అమ్మకాలు జరపవద్దని జరిపిన యెడల చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు .రైతులతో మర్యాదతో ఉండి మందులు తిసుకోన్న తర్వాత తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని ఆదేశించారు .నాసిరకం కంపెనీ మందులను మార్కెట్లోకి తీసుకొచ్చి ఎవరైనా వ్యక్తులు అమ్మితే మాకు సంప్రదించమని సూచించారు వంటి అటువంటి వ్యక్తులను చట్టపరంగా చర్యలు తప్పవు ఆని హెచ్చరించారు. రైతులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు చేపడుతుందని ఉన్నారు. ప్రతిరోజు స్టాక్ బోర్డు మీద వివరాలు నమోదు చేయాలని ఆయన సూచించారు.

## అప్పల నరసింహాపురం ఎస్సీ కాలనీలో సి.సి. రోడ్ల శంకుస్థాపన మంత్రి పొంగులేటి



(తెలంగాణ పత్రిక ఆగస్టు 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలం అప్పల నరసింహాపురం గ్రామం ఎస్సీ కాలనీలో రూ.14 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న అంతర్గత సి.సి. రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొని శంకుస్థాపన చేశారు. గ్రామ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి వర్గం ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద ప్రజల కోసం ఐక్యత ఫౌండేషన్ అండగా

-సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఆర్గానిక్ హెల్త్ కిట్లు పంపిణీ...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా గతవారం రోజుల క్రితం హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆరోగ్యం మారుతున్న జీవన విధానాలను దృష్టిలో ఉంచుకొని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన ఆర్గానిక్ హెల్త్ కిట్లు మేడిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని తండాలో గ్రామస్తులకు పంపిణీ చేసిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలోమాజీ ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీను నాయక్, తదితరులు ఉన్నాయి.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 22 ఆగస్టు( తెలంగాణ పత్రిక)

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం మణుగూరులోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల మరియు తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల మరియు వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తరగతి గదులు, భోజనశాల, వసతి గృహాలు, పాఠశాల పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. హాస్టల్ తనిఖీ సమయంలో విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటించి, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత, త్రాగునీరు, మంచం, దుప్పట్లు, స్నానాల గదులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. తరగతి గదులను సందర్శించిన ఆయన, విద్యార్థుల చదువుపై ఆసక్తి, ఉపాధ్యాయుల బోధన నాణ్యత, అభ్యాస స్థాయి పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, ప్రభుత్వమందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు పాఠ్యబోధనతో పాటు పోటీ పరీక్షల శిక్షణను కూడా అందించాలని ఆయన గైడ్ చేశారు. భోజనశాల పరిశీలనలో, ఆహార పదార్థాల నిల్వ, వంటశాల శుభ్రత, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. తాజా పదార్థాలతోనే వంట చేయాలని, ఆహారం పోషకాహారంతోనూ, రుచికరంగానూ ఉండేలా జాగ్రత్త పడాలని సిబ్బందికి ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదు అని, వసతి, భోజనం, శుభ్రత, భద్రతపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి అని ఆదేశించారు. విద్యార్థులు పుస్తకాలతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రతిభ కనబరచేలా అవకాశాలు కల్పించాలి అన్నారు. పాఠశాలల



నెలకొన్న సమస్యలపై నివేదికలు అందించాలని తక్షణమే పరిష్కారం చూద్దామని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ

-తెలంగాణ రాష్ట్ర కార్మిక బొగ్గు గనుల శాఖ మంత్రి : వివేక్ వెంకటస్వామి

భీమారం ఆగస్టు 22 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో 12 లక్షలు వ్యయంతో అంగన్వాడీ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. నూతన అంగన్వాడి కేంద్రానికి శంకుస్థాపన చేసి సకాలంలో ఈ అంగన్వాడీ కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలని స్థానిక అధికారులను ఆదేశించారు. అదేవిధంగా భీమారం మండల కేంద్రంలో బస్టాండ్ లేదని భీమారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్ ఎమ్మెల్యేకు వివరించగానే సుముఖంగా స్పందించి విశాఖ ట్రస్ట్ ద్వారా బస్ స్టాండ్ నిర్మాణానికి హామీ ఇచ్చారు.



అనంతరం స్థానికంగా ఉన్నటువంటి పొనకంటి సరస్వతి తనకు ఇల్లు లేదని నిరుపేదనని తనకు ఎవరూ లేరని అనగానే మంత్రి మరియు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి వాళ్ళ ఇంటికి వెళ్లి ఇంటిని సందర్శించి హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న అధికారులకు నిజమైన లబ్ధిదారులకు కచ్చితంగా ఇందిరమ్మ



ఇల్లు అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించినందుకు పొడేటి రవికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతర ద్వారా మౌలిక వసతుల కల్పనకు చర్యలు:జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-12 మండలాల పరిధిలో 260 గ్రామాలలో ఒకేరోజు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో (క్యాటల్ షెడ్) పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్

ముస్తాబాద్ ఆగష్టు 22(తెలంగాణ పత్రిక)

పనుల జాతర 2025 కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పనుల జాతర 2025 లో భాగంగా ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో (క్యాటల్ షెడ్) పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,స్వచ్ఛ భారత్ మిషన్,ఉపాధి హామీ పథకం , పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్,గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా చేపట్టబోయే కొత్త పనులను మన జిల్లాలో ప్రారంభించడానికి పనుల జాతర 2025 అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.జిల్లాలోని 12 మండలాల పరిధిలోని అన్ని 260 గ్రామాలలో నేడు "పనుల జాతర-2025" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఉపాధి



హామీ పథకం,ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాలలో చేపట్టనున్న పనులకు ఈ సందర్భంగా భూమి పూజలు చేస్తున్నామని అన్నారు.నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ భవనాలు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్,కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, "ఇందిరా మహిళా శక్తి %-% ఉపాధి భరోసా" క్రింద వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులు అనగా పశువుల కొట్టం,కోళ్ళ షెడ్,గొర్రెల షెడ్,పండ్ల తోటలు,వానపాముల ఎరువుల తయారీ,అజోలా పిట్ నిర్మాణం, "జలనిధి" క్రింద వాన నీటి సంరక్షణ-



భూగర్భ జలాలు పెంచే ఫారమ్ పాండ్స్, ఊట కుంటలు వంటి పనులకు ఈ కార్యక్రమం కింద చేపడుతున్నామని తెలిపారు.పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాల అధికారులు అనగా ఉపాధి హామీ,స్వచ్ఛభారత్, ఆర్.డబ్ల్యూ.యస్,పంచాయతీ రాజ్-ఇంజనీరింగ్,వాటర్ షెడ్ వంటి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి పనుల జాతర అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేషాద్రి,ఈ.ఈ పి.ఆర్.సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో యూరియా కొరత - మంత్రుల వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి తీవ్ర స్పందన

(తెలంగాణ పత్రిక ఆగస్టు 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

హనుమకొండ: రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతపై మంత్రుల చౌకబారు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని తన నివాసం నుండి వీడియో సందేశం విడుదల చేస్తూ ఆయన రైతుల సమస్యలపై మండిపడ్డారు. రైతులు ఆశపడి కాంగ్రెస్‌కు ఓటేస్తే నేడు గోసపడే పరిస్థితి వచ్చిందని, "తినే కంచంలో మన్ను పోసుకున్నాం" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాబందుల రాజ్యంలో రైతన్నల దుస్థితి మరింత విషమించిందని వ్యాఖ్యానించారు. మార్పు పేరుతో ఆశపడి బోర్ల పడ్డ పాపానికి, మంచి రోజులు వస్తాయని నమ్మి ఇప్పుడు మరింత అధ్వాన్న పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. కష్టపడి




పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి మార్కెట్ యార్డుల్లో గుండెలాగి కూలిపోయిన రైతులను చూసాం. నీళ్లు విడుదల చేయాలని ధర్నాలు చేశాం, రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ కోసం పోరాడాం. కానీ నేడు యూరియా కోసం ఎరువుల దుకాణం వద్ద చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి దాపురించింది" అని రాకేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం




చేశారు. ఇది రాష్ట్ర ప్రజలు స్వయంగా ఏరికోరి తెచ్చుకున్న దౌర్భాగ్యం అని, ప్రస్తుతం ప్రజానీకం పశ్చాత్తాపంతో తలదించుకుంటోందని ఆయన అన్నారు. "రేవంత్ రెడ్డి దెబ్బతో కాంగ్రెస్ మళ్లీ 30 సంవత్సరాల దాకా తెలంగాణ గడ్డపై కనుమరుగవ్వడం ఖాయం" అని ఎద్దేవా చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**- శాంతి కమిటీ సమావేశంలో ఎస్ఐ అశోక్**
**- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**
**- మహారాష్ట్ర డీజేలకు అనుమతి నిరాకరణ**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక):

రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను అందరూ శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని లోకేశ్వరం ఎస్సై జి.అశోక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో స్థానిక తహసిల్దార్ సర్వరాజ్ నవాజ్ తో కలిసి ఎస్సై ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ.. ముందుగా వినాయక ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాల ఏర్పాటు కోసం తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వినాయక ఉత్సవాల్లో డీజేలను ఉపయోగించటానికి పోలీసు శాఖ నుండి అనుమతి నిరాకరించడం జరిగిందని, అదేవిధంగా మహారాష్ట్ర డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదన్నారు. ఎవరైనా మహారాష్ట్ర డీజీలను ఉపయోగిస్తే అట్టి డీజేలను సీజ్ చేయడంతో



పాటు వాటి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మండప నిర్వహకులు డబ్బులు కోల్పోవడం తప్ప చేసేదేమి ఉండదన్నారు. మండప నిర్వాహకులు మండపానికి సంబంధించిన లైటింగ్ కోసం తప్పకుండా విద్యుత్ శాఖ నుంచి అనుమతి తీసుకుని, సంబంధిత నిపుణులతో మాత్రమే పనులు చేయించాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలని అదేవిధంగా ప్రతి మండపం వద్ద పాయింట్ బుక్ ఏర్పాటుచేసి అందులో మండప నిర్వహణ కమిటీ సభ్యుల పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు. సౌండ్ బాక్సు, మైక్ సెట్ లను ప్రభుత్వ నిబంధనల మేరకు పోలీసు శాఖ నుంచి అనుమతి



తీసుకున్న తర్వాతనే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వినాయక మండపాల వద్ద మద్యం తాగడం, పేకాట ఆడటం, అసభ్యకర నృత్యాలు చేయటం, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మండప నిర్వాహకులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరిస్తూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల రెవెన్యూ అధికారులు, ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, యువకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉత్తమ సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**-ప్రణాళిక ప్రకారం వ్యాపారం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలి**
**-ఇందిరా మహిళ శక్తి కింద ఎరువులు,ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు**
**-ముస్తాబాద్ లో ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాలు ప్రారంభం**

ముస్తాబాద్ ఆగష్టు 22(తెలంగాణ పత్రిక)

ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. ఇందిరా మహిళా కింద ముస్తాబాద్ మండల కేంద్రంలోని శుభోదయం గ్రామైక్య మహిళా సంఘం వారిచే ఏర్పాటు చేసిన నూతన ఎరువుల దుకాణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర



స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు.త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు.మహిళలు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు ఎరువులు, విత్తనాలు,పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని కోరారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రణాళిక ప్రకారం వ్యాపారం



చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫజలి బేగం,ముస్తాబాద్ మండలం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తలారి రాణి,మహిళా సంఘాల సభ్యులు,రైతులు,ప్రజలు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

**-రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్ లాగా నిలవాలి**
**ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు**

తెలంగాణ పత్రిక దమ్మపేట(ఆగష్టు 22):

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మందలపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ గ్రౌండ్స్ లో జరుగుతున్న జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ను అశ్వారావుపేట సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ డాక్టరు కె.వెంకటేశ్వర్లు మరియు సి.ఐ నాగరాజు ముఖ్య అతిథిలుగా పాల్గొని ఒలింపిక్ జెండా ఊపి పరుగు పందెం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కె. వెంకటేశ్వర్లు మాట్లడుతూ భద్రాద్రి జిల్లా అథ్లెట్లు రాష్ట్ర స్థాయిలో చాంపియన్లు గా నిలవాలని, చిన్న వయస్సు నుండి పిల్లలని క్రీడల పట్ల



తల్లితండ్రుల ప్రోత్సహం ఇవ్వటం అభిందనీయమని, అదే స్ఫూర్తి తో ఛాంపియన్లుగా నిలవాలిని కొరారు. అశ్వారావుపేట సి.ఐ పి.నాగరాజు మాట్లడుతూ క్రీడాకారులకు, ప్రోత్సాహం అందించటానికి తనవంతు కృషి ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. అశ్వారావుపేట సబ్ ఇనస్పెక్టర్ బి. సాయి కిశోర్ రెడ్డి మాట్లడుతూ ఒక జిల్లా అథ్లెటు అంతర్జాతీయ, జాతీయ స్థాయి పతకాలు సాధించడం ద్వారా జిల్లా పేరు గుర్తింపు వస్తుందని, భద్రాద్రి జిల్లా లో గిరిజన బాల బాలికల క్రీడలలో ప్రతిభ ఉన్నారని వారిని క్రీడల వైపు నడిపించాలని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ను ఈ సందర్భంగా కోరారు. అనంతరము పోటీలలో విజేతలకు ప్రిన్సిపల్ డాక్టరు కె.వెంకటేశ్వర్లు, సి.ఐ మరియు ఎస్.ఐ మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు బహుకరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ ఆతిథ్యం వహించగా జిల్లా కోచ్ పి.నాగేందర్ ఆధ్వర్యంలో కోచ్ లు జన్ను గిరిప్రసాద్, డి.మల్లికార్జున, శ్వేత, ఎర్రయ్య, పి.డి లు సున్నం రామరావు, గోపాల్, సమ్మయ్య నిర్వహించారు.

# మండలంలో అభివృద్ధి పనుల జాతర

**-కోట్ల రూపాయల బిటి రోడ్లు ప్రారంభం,**
**ఇంకుడు గుంతల పనుల ప్రారంభం**

కొడకండ్ల ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పనుల జాతరలో భాగంగా కొడకండ్ల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శుక్రవారం పాలకుర్తి ఎంఎల్ఏ యశస్వినీ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి. మొండ్రాయి చర్చ్ నుండి మాన్పడ్ గ్రామం వరకు సుమారు రూ. 1 కోటి వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్డుకు , ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ఆమె కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అదే



గ్రామానికి చెందిన ఒక రైతుకు పశువుల షెడ్డు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.బోడోనికుంటతండా నుండి మొండ్రాయి వరకు సుమారు రూ. 1 కోటి 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. నర్సీ తండా నుండి మోదుగుల తండా వరకు రూ. 1 కోటి వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రతీ గ్రామానికి రహదారి మౌలిక వసతులు, నీటి నిల్వ సౌకర్యాలు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు నిర్మించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు . రోడ్లు, ఇంకుడు గుంతలు, పశుసంవర్ధక పథకాలు – గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోడు రైతులపై దాడులు చేసిన ఫారెస్ట్ అధికారులను సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోతిరామ్ నాయక్ కొత్త నరసింహులు**



కామారెడ్డి, ఆగస్టు 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రంలో అక్కాపూర్ గ్రామస్తులు శుక్రవారం చేసిన రాస్తా రోకో లో పాల్గొని వారికి మద్దతు ప్రకటించి పోడు రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి నర్సింలు మద్దిరాం నాయకులు తెలిపారు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం ఆధ్వర్యంలో 2007 నుంచి 29 వరకు అక్కాపూర్ గ్రామాల తోటి మాచారెడ్డి ఎల్లంపేట మిగతా గ్రామాలన్నింటిలో పోడు భూముల సమస్యల పరిష్కారం కోసం పోడు రైతులతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి పట్టాలిచ్చే వరకు ఉద్యమించామన్నారు ఇప్పుడున్న ఫారెస్ట్ అధికారులు దళిత, గిరిజన రైతులపై వారి పంటలపై నిషేధిత గడ్డి మందులు చల్లుతూ ఏ ఆర్ కానిస్టేబుల్ గా ఉన్న ముఖేష్ వారి ఊర్లలో రాళ్ల రప్పలు వేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వీళ్లపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బాబు రమేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఉప్పల వెంకటేష్ సేవలు

**-ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామానికి చెందిన కలకొండ విజేందర్ తండ్రి మల్లయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడం జరిగింది. స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధ గొని రమేష్ గౌడ్ ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి సహకరించిన ఉప్పల వెంకటేష్ కి మరియు సభ్యులు రమేష్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్ధగోని రమేష్ గౌడ్, పరమేష్, ఆంజనేయులు , కుమార్, శివ,బుచ్చయ్య, వెంకయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీలలో పనుల జాతర కార్యక్రమం

కామారెడ్డి, ఆగస్టు 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలయందు పనుల జాతర గ్రామసభలు ప్రత్యేక అధికారుల గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న అన్ని పనులను ప్రారంభించుకొవాదం మరియు గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో 100 రోజులు పూర్తి చేసుకున్న వికలాంగులైన కూలీల కూలీని సన్మానించుకోవడం పారిశుద్ధ కార్మికులు మంచి పని చేసిన వారిని గుర్తించి వారిని కూడా శాలువాతో సత్కరించడం జరిగింది ఎత్తి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, అందరూ పంచాయతీ కార్యదర్శులు మాజీ జెడ్పీటిసి తిరుమల గౌడ్ మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతరెడ్డి మధు శంకర్ రెడ్డి రామస్వామి గౌడ్ బాపురెడ్డి అబ్రబోయిన స్వామి మండల నాయకులు హాజరైనారు డ్వాక్రా మహిళలు అంగన్వాడీ టీచర్ లు పాల్గొన్నారు

## సేవ్ హైదరాబాద్ పిలుపు మేరకు

**-చలో అసెంబ్లీ ముట్టడి**
**-ముందస్తు బిజెపి నాయకుల అరెస్టు...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



బిజెపి ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి బిజెపి నాయకులను ముందస్తుగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పట్టణం లోని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నర్సింహ, కి బిజెపి నాయకులు కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, సురేందర్ గౌడ్, నరేష్ గౌడ్, శ్రీధర్, బలరాం తదితరులు ఈ సందర్భంగా మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ హైదరాబాద్ లో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, ఈమధ్య కాలంలో జరిగిన హిందూ ఉత్సవాలలో అమాయకులైన యువకులు చనిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు, రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత నిర్లక్ష్య వైఖరికి చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని తల పెట్టామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలను పక్కన పెట్టి ప్రభుత్వ పరిపాలన పైన దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక



## డిగ్రీ విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ బుక్స్ పంపిణీ



సత్తుపల్లి, ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక)



స్థానిక జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత యూనిఫామ్స్, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. గోపి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సిపిడిసి సభ్యులు పాల్గొన్నారు. ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్, నోట్ బుక్స్, ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 2000 మంది జూనియర్, డిగ్రీ విద్యార్థులకు యూనిఫాం, నోట్ బుక్స్ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్య వచ్చిన వాటిని పరిష్కరించడానికి 24 గంటలు తమ ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని తెలియజేశారు. విద్యార్థులు వారు ఏర్పాటుచేసిన సౌకర్యాలను వినియోగించుకొని కళాశాల పేరు ప్రతిష్టలను కాపాడుతూ ఉన్నత స్థానానికి చేరాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. సిపిడిసి సభ్యులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ వారు చదువుకునే రోజులలో పడిన ఇబ్బందులు తమ నియోజకవర్గ విద్యార్థులు పడకూడదని విద్య మీద ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ షేక్ పీర్ సాహెబ్, అధ్యాపక అధ్యాపకేతరులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మార్వో కు వినతి



కామారెడ్డి ,ఆగస్టు 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 6 గ్యారంటీల పైన రెండు లక్షల రుణమాఫీ గురించి ఎమ్మార్వో కి మెమోరాండం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమానికి దోమకొండ బిజెపి మండల అధ్యక్షుడు మద్దూరు భూపాల్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు రవీందర్ రెడ్డి, కిసాన్ మోచ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కంది మనోజ్ కుమార్, దోమకొండ మండల ఓబీసీ ఉపాధ్యక్షుడు సిద్ధ రాములు, దోమకొండ పట్టణ అధ్యక్షుడు తిప్పపురం రవి, శ్రీనివాస్ రెడ్డి, కాశిరెడ్డి, సచిన్, నర్సింలు, విట్టల్, సీనియర్ నాయకులు రాజేష్, లక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ మిషన్లు అందజేత

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 22 ( తెలంగాణ పత్రిక )



సుల్తానాబాద్ పట్టణంలోని వారాహి రెస్టారెంట్ అధినేత గుజ్జ విజయ్ రావు కుమారుడు గుజ్జ హద్యుత్ రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పేషంట్ల సౌకర్యార్థం బీపీ మిషన్లు అందజేసి ఉదారత చాటుకున్నారు. అనంతరం స్థానిక మానసిక వికాలంగుల కేంద్రంలో అన్నదానం నిర్వహించారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్న గుజ్జ విజయ్ రావు తన కుమారుడీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ మిషన్లు అందజేయడం పట్ల ఆస్పత్రి సూపరింటుండెంట్ డాక్టర్ రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఒజ్జ సతీష్ యాదవ్, చిట్టవేని సదయ్య, ఆశినేని సంతోష్, కార్తీక్. రౌతు విజయ్, అజయ్, సాయి. శివ, తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎం.కే.ఎస్.వై ప్రతిపాదనలు 3 రోజులలో అందించాలి :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

-ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 ప్రతిపాదనల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక ఆగస్టు 22





పి.ఎం.కే.ఎస్.వై ప్రతిపాదనలు 3 రోజులలో అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 ప్రతిపాదనల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయతీ పరిధిలో క్లస్టర్ వాటర్ షెడ్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం క్రైటిరియా, వేయిటేజ్ ఎంపిక చేయాలని అన్నారు. ప్రతి నీటి చుక్కను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ పంట పోలాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం హర్ కేత్ కో పానీ నినాదంతో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 పథకం ప్రవేశ పెట్టిందని అన్నారు. గ్రామాల్లో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 క్రింద నూతన ప్రతిపాదనలు శాఖల వారీగా 3 రోజులలో తయారు చేసి డి.ఆర్.డి.ఏ కు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, సిపిఓ మల్లేశం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆఫజలి బేగం, జిల్లా హార్టికల్చర్ అధికారి లత సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి

-పాఠ్యాంశాలు నిత్యం చదివించాలి

-ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలి

-ముస్తాబాద్ లోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ముస్తాబాద్ ఆగష్టు 22(తెలంగాణ పత్రిక)





విద్యాలయాల ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలో కిచెన్,స్టోర్ రూమ్ ఇతర గదులు అన్నిటిని తిరిగి వంటకాలను,పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో అందిస్తున్న అన్ అకాడమీ ఆన్లైన్ కోచింగ్ తరగతులను పరిశీలించారు. కొన్ని రోజులుగా ఇంటర్నెట్ సమస్య ఏర్పడినదని ప్రిన్సిపాల్ తెలుపగా పై అధికారుల దృష్టికి ఎందుకు తీసుకురాలేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 8,9,10 విద్యార్థులకు సైన్స్, మ్యాథ్స్ పాఠాలను బోధించారు. పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని,చెత్తా చెదారం లేకుండా చూడాలని పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## అటవీ శాఖ అధికారి కార్యాలయం ముట్టడించిన రైతులు

కామారెడ్డి, ఆగస్టు 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



పోడు భూములకు హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామానికి చెందిన రైతులు మాచారెడ్డి మండల అటవీ శాఖ అధికారి కార్యాలయాన్ని శు క్రవారం ముట్టడించారు మాచారెడ్డి చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి అక్కడినుండి ర్యాలీగా మండల ఆటవిశాఖ కార్యాలయం లోపలికి వెళ్లే ప్రయత్నం చేశారు, ముందస్తుగా రూరల్ సీఐ రామన్ ఆధ్వర్యంలో భారీ బందోస్ ఏర్పాటుచేసి రైతులను అడ్డుకొని వారికి సర్ది చెప్పి పరిష్కరించే విధంగా ప్రయత్నాలు చేస్తామని చెప్పడంతో ధర్నా విరమించుకోవడం జరిగింది. అనంతరం ఫారెస్ట్ జూనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం అందజేశారు, అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగామాస్ లైన్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, మాస్ లైన్ జిల్లా నాయకులు రమేష్ , రైతులు మధు, చంద్రం, ఎల్లయ్య మాట్లాడుతూ సర్వేనెంబర్ 22 లో అక్కపూర్ గ్రామానికి చెందిన 70 కుటుంబాలు 50 ఎకరాలలో పంటలు పండించుకోని బ్రతికేవారిమని, కానీ గత సంవత్సరం నుండి మేము పంటలు పండించుకొని బ్రతుకుతున్న వారి పైన ఫారెస్ట్ అధికారులు కేసులు పెట్టి మమ్ములను కోర్టుచుట్టూ తింపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ముఖ్యంగా మండల డిప్యూటీ ఆఫీసర్ రమేష్ , బీట్ ఆఫీసర్లు స్వప్న, మహేశ్వరి చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మమ్ములను ఇబ్బందుల గురిచేస్తున్న రమేష్, మహేశ్వరి, స్వప్నలను సస్పెండ్ చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు, సీఎం రేవంత్ గత 20,30 సంవత్సరాల నుండి పంట పండించుకోని బతుకుతున్న వారికి పట్టాలు ఇవ్వాలని చెప్పినప్పటికీ, హక్కు పత్రాలు ఇవ్వడం లేదని దీనిపైన మంత్రులు సీతక్క, బట్టి విక్రమార్క ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చొరవ తీసుకొని మాకు వెంటనే హక్కుపత్రాలు ఇప్పించాలని కోరారు.

## జిల్లా స్థాయి ఫోటోగ్రాఫర్ల క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న మెచ్చా





తెలంగాణ పత్రిక /దమ్మపేట(ఆగస్టు 22) :

దమ్మపేట మండలం, పెద్ద గొల్లగూడెం గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసినటువంటి ప్రభుత్వ క్రీడా ప్రాంగణంలో దమ్మపేట మండల ఫోటో మరియు విడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి ఫోటోగ్రాఫర్ల క్రికెట్ టోర్నమెంట్ లో నిర్వాహకుల ఆహ్వానం మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం పాల్గొన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేశారు. అనంతరం క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన వక్క మొక్కలను క్రీడా ప్రాంగణంలో నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దమ్మపేట మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని, క్రీడల వలన అనేక లాభాలు ఉన్నాయని. రాజకీయాలలో, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని గెలిచినా, ఓడినా ప్రయత్నాన్ని మాత్రం ఆప కూడదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి పంచాయతీలో క్రీడా మైదానాలు ఉండాలనీ, ఆ నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ అద్భుతమైన నిర్ణయం తీసుకోవడం వలనే, నేడు మనం ఇంత ప్రశాంతమైన వాతావరణంలో అద్భుతమైన క్రీడా ప్రాంగణంలో క్రీడా పోటీలు నిర్వహించుకో కల్గుతున్నామని, స్థానికులు ఇంకా ఈ క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని కోరారని తప్పకుండా మూడు సంవత్సరాల తరువాత మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని వచ్చాక, ఈ క్రీడా ప్రాంగణాన్ని మరింత అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దారా యుగంధర్, మాజీ వైస్ ఎం.పి.పి దారా మల్లికార్జునరావు, అంకత ఉమా మహేశ్వరరావు, రావుల శ్రీను, జలగం వాసు, మహిళా నాయకురాలు యాట్ల వెంకమ్మ, అబ్దుల్ జిన్నా, రావూరి వీరయ్య, దారా రాము తదితరులు ఉన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

-రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు..

-ప్రణాళిక బద్ధంగా జూలపల్లి, ఎలిగేడు మండలాల అభివృద్ధి..

-పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయ రమణారావు.

పెద్దపల్లి జిల్లా ఆర్సి ఆగస్టు 22 అడిచర్ల రమేష్ తెలంగాణ పత్రిక





జూలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామంలో కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను శుక్రవారం రోజున స్థానిక నాయకులు అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ,10 సంవత్సరాల నుండి పేదలందరు కూడా ఇల్లు కట్టుకోవాలని ఎదురు చూస్తున్న తరుణంలో ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మాట ఇచ్చి ఇచ్చిన మాట తప్పకుండా అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుంది. జూలపల్లి మండలంలో 345 ఇండ్లు మంజూరు చేయగా 303 ఇండ్లకు ముగ్గులు పోయడం జరిగింది.169 ఇండ్లు నిర్మాణం దశలో ఉన్నాయి.మిగితా ఇండ్లు ప్రారంభ దశలో ఉన్నాయి. కోనరావుపేట గ్రామంలో మూడు ఇందిరమ్మ ఇండ్లుకు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మాట ఇచ్చి ఇచ్చిన మాట తప్పకుండా కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేదే కాంగ్రెస్ పార్టీ అనే విధంగా పెద్దపల్లి నియోజకవర్గంలో 3500 ఇండ్లు ఇస్తే నేటి వరకు 2800 ఇండ్లను మంజూరు చేయడం జరిగింది.అతి త్వరలోనే మిగితా 700 ఇండ్లను వారం రోజుల్లో మంజూరు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అలాగే ఈ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినాక సుమారు 10 సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి అన్నారు.గత బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు విచ్చలవిడిగా కరెంటు బిల్లులు వెయ్యడంతో పాటు నిరుపేదలు బిల్లులు కట్టకుంటే వారు మీద కూడా కేసులు చేయడం జరిగింది అన్నారు.దళిత కాలనీలో బిల్లులు కట్టకుంటే జబర్దస్త్ గా కరెంటు వైర్లు తొలగించి కాలనీలనే చీకటిలో ఉంచారు అన్నారు.ఆరు నెలలు సంవత్సరమునకు ఒక్కసారి ఎసిడి అదనపు బిల్లులు వేసి ప్రజలను ఎంతో ఇబ్బంది పెట్టారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో 200 యూనిట్ల ఉచిత కరెంటుతో ఏ గ్రామానికి వెళ్లిన సుమారు 95% గ్రామ ప్రజలకు కరెంటు బిల్లు రావడం లేదు అన్నారు.ఒక గుంట నుండి ఎన్న ఎకురాలైన సాగు చేసే ప్రతి రైతుకు ఎకరాకు ఆరు వేలు చొప్పున ఈ రాష్ట్రంలో 9,000 కోట్లు ప్రభుత్వం జమ చేసింది అన్నారు.గత ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ప్రకటించి రైతులను మోసం చేసిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్వింటాలకు 500 బోనస్ మాట తప్పకుండా ప్రతి రైతు ఖాతాలో పడ్డాయి అన్నారు.గత వేసవి పంటకు త్వరలో బోనస్ పడుతుంది అన్నారు.చివరి అయ్యాకట్టు వరకు సాగునీరు అందించిన ఘనత తమదేనని అన్నారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తుంది అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మించుకోవాలని మంజూరు కాని నిరుపేదలకు కూడా ఇల్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు.గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు రాక ప్రజలు ఇబ్బంది పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ లకార్డులు అర్హులైన అందరికీ ఇవ్వడం జరిగింది అన్నారు.సంవత్సర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధితో ముందుకు పోతున్న గ్రామాల ప్రజలు నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించినట్లు నేను సూచించిన అభ్యర్థిని జడ్పిటిసి, ఎంపీటీసీ,సర్పంచ్,వార్డ్ మెంబర్ లలో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి

-జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

ఆదిభట్ల మున్సిపాలిటీ ఆగస్టు 22 ( తెలంగాణ పత్రిక):-





గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనము సమావేశ మందిరంలో గణేష్ చతుర్థి ఉత్సవాల ఏర్పాట్ల పై డిసిపిలు,ఆర్డీఓలు,మున్సిపల్ కమిషనరులు,పోలీస్ అధికారులు,గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు,సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న వినాయకచవితి ఉత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ 6న నిమజ్జనం చేయన్నునందున,వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు,నిర్వాహకులు భక్తి శ్రద్దలతో సురక్షిత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు.ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.జిల్లాలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు 44 చెరువులను గుర్తించినట్లు తెలిపారు.గణేష్ శోభాయాత్ర నిర్వహించే దారిలో గుంతలు పడిన రహదారులు,ప్యాచ్ వర్క్ రిపేర్ పనులు,గణేష్ నిమజ్జనం నిర్వహించే ప్రదేశాల వద్ద క్రెన్లు,బారికేడింగ్,వేదిక ఏర్పాట్లు మున్సిపల్,ఆర్ అండ్ బి శాఖ అధికారులు కలసి చేపట్టాలని,అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకొని సమన్వయముతో పని చేయాలని సూచించారు.ముఖ్యంగా విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా కొనసాగించాలని,సమస్యలు ఎక్కువగా ఉన్నచోట భారీ బందోబస్తూ కల్పించాలని,సిసి కెమెరాలు ఏర్పాట్లు చేయాలని,భారీ కేడింగ్,బందోబస్త్,మెడికల్,సానిటేషన్,కంట్రోలింగ్ రూం తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.నంబరింగ్ ఇచ్చిన మండపాల దగ్గర పరిశుభ్రత పాటించాలని,మండపాల దగ్గర ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని,ఫాగింగ్,సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని,విద్యుత్ కు సంబంధించి ఫోల్స్ అవసరమున్నచోట ఏర్పాటు చేయాలని,లోహ్యాంగింగ్ వైర్స్ ని సరి చేయాలని అన్నారు.విగ్రహాలు ఊరేగింపు సమయంలో వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని,నిమజ్జనం సమయంలో వేలాడే తీగలు,వంగి ఉన్న చెట్లు,తదితర వాటిని తొలిగించాలని తెలిపారు.చెరువుల వద్ద క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చెరువుల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు.ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్ అధికారులు,పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలి సూచించారు.భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసేలా,నిమజ్జనం సమయంలో చెరువుల వద్ద అవసరమైన క్రేన్లు ఏర్పాటు చేయాలని,విద్యుత్ అంతరాయం లేకుండ విద్యుత్ సరఫరా చేయాలని,ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఏర్పాట్లు చేపట్టేలా అధికారులకు సూచనలు చేయాలని కలెక్టర్ ని కోరడం జరిగినది.ఈ యొక్క సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,మహేశ్వరం డిసిపి సునితా రెడ్డి,ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్,శంషాబాద్ అడిషనల్ డిసిపి కె.రామ్ కుమార్,మాదాపూర్ అడిషనల్ డిసిపి సాయిరామ్,ఆర్డీఓలు అనంత రెడ్డి,చంద్రకళ,సరిత,జగదీశ్వర్ రెడ్డి,మున్సిపల్ కమిషనరులు,పోలీస్ అధికారులు,ఆర్ అండ్ బి అధికారులు,గణేష్ ఉత్సవ సమితి సభ్యులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నా : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు

-ముస్తాబాద్ మండల స్థాయి క్రీడా ఉత్సవాలను పోతుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ముస్తాబాద్ ఆగష్టు 22(తెలంగాణ పత్రిక)





క్రీడా పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా,జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముస్తాబాద్ మండల స్థాయి క్రీడా ఉత్సవాలను పోతుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ 3 రోజుల పాటు ముస్తాబాద్ మండల క్రీడా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, బాలురు, బాలికలకు,అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వాలీబాల్,కబడ్డీ,కోకో ఇటువంటి క్రీడలు సీనియర్,జూనియర్ లెవెల్ లో జరుగుతున్నాయని అన్నారు.విద్యార్థులు క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నాలని అన్నారు. క్రీడలు ఆడే విద్యార్థులు అందరికీ షూ అందించాలని కలెక్టర్ అన్నారు. క్రీడా పోటీలు ఎండ తీవ్రత లేని సమయంలో పెట్టాలని, స్కూల్ టైమింగ్ దృష్టిలో పెట్టుకుని సాయంత్రం నాలుగు తర్వాత పెడితే ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొని అవకాశం ఉంటుందని అన్నారు.క్రీడలు ఆడటం వల్ల పిల్లల మానసిక, శారీరక ఎదుగుదల పెరుగుతుందని అన్నారు.ప్రతిరోజు కొంత సమయం క్రీడలు ఆడటం వల్ల విద్యార్థులు చదువులు కూడా రాణిస్తారని అన్నారు. మండల స్థాయిలో క్రీడా పోటీలకు మంచి ఏర్పాట్లు చేసిన సిబ్బంది ను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి,ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

-డా.కిరణ్ కుమార్




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 22 :-

ఇచ్చోడ మండలంలోని దుబాయ్ లో శుక్రవారం రోజునా డా కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు,: డ్రై %ఖుం% ఫ్రైడే %డ%,మెడికల్%డ%హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు జలుబు దగ్గ జ్వరములను గుర్తించి మందులు పంపిణీ చేయడం జరిగింది మరియు రక్తపోటు (బీపీ) మధుమేహం(షుగర్) వ్యాధులను గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది గర్భిణీ స్త్రీలు సక్రమంగా మందులు వాడాలని చెప్పడం జరిగింది మరియు వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్ళ,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో బ్రహ్మనంద్ రెడ్డి (సి హెచ్ ఓ), రాజుబాయి(పీహెచ్) రాథోడ్ కైలాష్, సుభాష్ (హెల్త్ అసిస్టెంట్), సుధారాణి, పద్మ (ఏఎన్ఎం ) మరియు వసంత్, సుభాష్ (బ్రీడింగ్ చెక్కర్స్ ,మరియుఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం

-ఎట్టి పరిస్థితులలో డీజే సౌండ్లను వాడకూడదు

-నిమజ్జనం చేసే సమయంలో పోలీసులకు తెలపాలి

నార్సింగి ఆగస్టు 22 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండలంలో పోలీస్ స్టేషన్ వద్ద వినాయక చవితి,మిలాద్ ఉన్ నబీ పండుగలను పురస్కరించుకుని మండల పరిధి గ్రామాల మత పెద్దలు,వినాయక మండపం నిర్వాహకుల తో ఏఎస్ఐ మిస్బాఉద్దీన్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ, విద్యుత్ శాఖ నార్సింగి లైన్ మ్యాన్ కుమార్ మాట్లాడుతూ వినాయక చవితి,మిలాద్ ఉన్ నబీ పండుగలను శాంతియుతంగా,సామరస్యంగా నిర్వహించాలని కోరారు.విగ్రహ ప్రతిష్ట కోసం మండప నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని అన్నారు.ఎట్టి పరిస్థితులలో డీజే సౌండ్లను వాడకూడదని, డీజేను నిషేధించారని,అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.మండపంలో అన్ని వేళలా నిర్వాహకులు నలుగురు నుంచి ఐదుగురు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు.నిమజ్జనం చేసే సమయంలో పోలీసులకు తెలపాలని,తగిన ఏర్పాట్లు చేస్తామని అన్నారు.పండుగలను కలిసి మెలిసి నిర్వహించుకోవాలని,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నార్సింగి జామియా మస్జిద్ కమిటీ అకౌంటెంట్ సలీం షేక్,యూత్ సభ్యుడు రాజి రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సామరస్యంగా జరుగుతున్న పండుగలను అలాగే సామరస్యంగా జరుపుకోవాలని కోరారు.పరస్పర సహకారం తో శాంతియుతంగా,సామరస్యంగా ఆనందోత్సవాల నడుమ పండుగలను నిర్వహించుకుందామని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నరసింహులు,మాజీ వార్డు సభ్యుడు దాయం నరేష్,అశోక్,మాజీ వార్డు సభ్యుడు జమీర్, షఫీ,గఫ్ఫార్,గౌస్,ఇమ్రాన్,జాకీర్,సాధఖ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

-డీఎస్పీ రఘు చందర్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 22



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో గణేష్ మండప నిర్వాహకులకు గణేష్ నవరాత్రి ఉత్సవాల గురించి,విధి నిర్వహణలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఎస్పి రఘు చందర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని,గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని,డిజే సౌండ్లతో మండపంలో పెట్టకూడదని అలా పెట్టుకోవడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని,వినాయకుని నిమజ్జన శోభాయాత్ర రోజున శాంతియుత వాతావరణంలో నిమర్జనం చేసుకోవాలని,ప్రతి ఒక్క మండపం ఉదయం నుండే గణేష్ శోభాయాత్ర జరుపుకోవాలని,అలా చేసుకోవడం వలన ప్రజలు భక్తులు గణేశుని శోభాయాత్రను చూడగలుగుతారని అర్ధరాత్రి కావడం వలన భక్తులు గాని ప్రజలు గాని ఉండలేక పోతారని అందుగ్గాను ముందుగానే శోభయాత్ర నిర్వహించుకోవాలని, ఈ సందర్భంగా వారు కోరారు.తొమ్మిది రోజులపాటు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, పట్టణ ప్రజలు మండప నిర్వాహకులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో పట్టణ సీఐ కరుణాకర్,ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, పట్టణ ఎస్ఐలు, పట్టణ గణేష్ మండప నిర్వాహకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## పశువుల షెడ్డులను ప్రారంభించిన ఎంపీడీఓ

నార్సింగి ఆగస్టు 22 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో శుక్రవారం ఉపాధి హామీ "పనుల జాతర 2025" గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జప్తి శివునూర్ గ్రామంలో ఎంపీడీఓ ఆనంద్ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి అయిన పశువుల షెడ్డులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం నూతన పనులకు భూమి పూజ నిర్వహించి,ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసిన ఉపాధి కూలీ లను,వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పంచాయతి కార్మికుడికి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ రాజేశ్వర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు,ఫీల్డ్ అసిస్టెంట్ బాలమణి,గ్రామ ప్రజలు తదితరాలు పాల్గొన్నారు.ం

## జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు
## జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

-100 పడకల ఆసుపత్రి నిర్మాణం కారణంగా ఎం.సి.హెచ్ లో అన్ని సేవలు

పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు 22 ( తెలంగాణ పత్రిక)



జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, బెడ్ లేకపోయినా ఏ రోగిని వెనక్కి పంపడం లేదని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపెల్లి జిల్లా లో వైద్యశాఖ అస్తవ్యస్తంగా ఉందని, ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్స్ లేక నవారు మంచాల పై వైద్యం అందిస్తున్నారని సామాజిక మాధ్యమాలలో, వార్తా పత్రికలలో వ్యతిరేక వార్తలు ప్రచారం అవుతున్నాయన్నారు.పెద్దపెల్లి జిల్లాలో ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రినిర్మిస్తున్న కారణంగా మాతా శిశు కేంద్రంలోని అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని, స్థల సమస్యల ఉన్న ఆసుపత్రికి వచ్చే రోగులను వెనక్కి పంపకుండా వైద్యం అందిస్తున్నామన్నారు. ఆసుపత్రిలో బెడ్స్ నిండినా కూడా తర్వాత వచ్చే పేషెంట్లను వెనక్కి పంపకుండా నవారు ( ఫోల్డింగ్ కాట్లు)మంచాల పై వైద్య సేవలు అందిస్తున్నామని ,అవసరం ఉన్న మందులు అన్ని సమకూర్చుకున్నామని అన్ని రక్త పరీక్షలు హాస్పిటల్ లో నే అవుతాయని,100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసుకున్న తర్వాత స్థల సమస్య తగ్గుతుందనిమా సామర్థ్యానికి మించి పని చేస్తున్న సిబ్బంది నీ ప్రజలు అర్థం చేసుకోవాలని వారి వంతు సహకారం అందించాలి అని ఆసుపత్రీ సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా చింత నిఖిల్

దేవరుప్పుల, ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక)



దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చింత నిఖిల్ కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల యూత్ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ విషయాన్ని మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యాదవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా చింత నిఖిల్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి అప్పగించినందుకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చింత నిఖిల్ తెలిపారు.

## సబ్ స్టేషన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే దంపతులు



సత్తుపల్లి, ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక)

33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లను శుక్రవారం శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు.. నియోజకవర్గ పరిధిలోని పెనుబల్లి మండలం లంకపల్లి సబ్ స్టేషన్, సత్తుపల్లి మండలం, సదాశివపాలెం, వేంసూరు మండలం లింగపాలెం గ్రామాలలో ఒక్కొక్కటి రూ.1.50 కోట్ల విలువతో నిర్మించినట్లుగా విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. 3.15 ఎంవీఏ అదనపు లోడ్ తో నిర్మించిన ఈ సబ్ స్టేషన్ నుండి పలు గ్రామాలకు వ్యవసాయంతో పాటు ఇండ్లకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా సత్తుపల్లి మండలం, సదావునిపాలెం సబ్ స్టేషన్ నుంచి నారాయణపురం, తుంబూరు,వేంసూరు మండలం, భీమవరం గ్రామాలకు వ్యవసాయ మీటర్లకూ విద్యుత్ సౌకర్యం లభిస్తుందన్నారు. దీంతోపాటు సదాశివుని పాలెం, సిద్ధారం గ్రామాలకు వ్యవసాయంతో పాటు ఇండ్లకు కూడా విద్యుత్ సౌకర్యం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల విజ్ఞప్తి మేరకు అదనపు లోడుతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ఏరియాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లుగా తెలిపారు.. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, నాయకులు శివా వేణు చల్లగుండ్ల నరసింహారావు, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారి, డిఈఈ రాములు, ఏడిఈ ప్రసాద్ బాబు, సత్తుపల్లి అసిస్టెంట్ ఇంజనీర్ శరత్ బాబు,రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ అనుమోలు కావ్య, వినుకొండ కృష్ణ, ఆళ్ల నాగేశ్వరరావు, వెంకన్న ,ప్రసాద్ రెడ్డి, నర్సిరెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా పాలనా ప్రభుత్వం)చేపట్టిన 'పనుల జాతర 2025' కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 22 :-



రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రారంభం కానున్న అభివృద్ధి పనులు గ్రామీణాభివృద్ధి, ఉపాధి, పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం (ప్రజా పాలనా ప్రభుత్వం)చేపట్టిన 'పనుల జాతర 2025' కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం సిరికొండ మండల కేంద్రం లోని గొర్బండ్ లక్ష్మన్ గారు నిర్మించిన పశువుల పాక ని అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు మరియు కుటుంబ సభ్యులు తో ప్రారంభించరు మరియు సిరికొండ లో గొర్ల మల్లేష్ గారి ఇంటి వద్ద పశువుల పాక మేకల షెడ్డు కోసం భూమి పూజ చేయడం జరిగింది. అట్లనే ఎప్పుడు గ్రామ ప్రజలకు, అధికారులు కు ఎల్లపుడు విపత్తుల సమయంలో లో ఏదైనా గ్రామ పంచాయతీ సమస్య ఉంటే తొందరగా అధికారుల కు చేరావేసి సమస్య ని పరిష్కారం చేసావారకు గ్రామ పరిశుద్ధ పనులు కూడా సకాలంలో చేపట్టిన యువ కారోబారిని రుద్రారపు ప్రవీణ్ సన్మానం చేసి మరియు కేజీవీబీ హాస్టల్ లో మొక్కలు నాటి ఈరోజు పనుల జాతర ఘనంగా ప్రారంభించడం జరిగింది సిరికొండ ప్రత్యేక అధికారి DLPO ఫణిందర్ సార్ ఎంపీడీఓ రవీందర్ గారు ఉపాధి హామీ అధికారి బీంరావ్ టెక్నికల్ అసిస్టెంట్ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర్, జీపీ సెక్రటరీ సూర్యప్రకాష్, కారోబారి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్,AMC డైరెక్టర్ చౌవాన్ ప్రకాష్ కంచం లక్ష్మన్ DX, మైనారిటీ అధ్యక్షులు ఎండి రంజాన్, వీవో బొడ్డు దత్తు,పోయాం భారీక్ రావు, ముక్రం,గణేష్,కాల్వ దత్తుమరియు రైతులు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా సామరస్య పూర్వకంగా నిర్వహించుకోవాలి

-అసౌకర్యాలు కలగకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి నిర్వాహకులకు సూచించారు

-తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ సిఐ రంగకృష్ణ గౌడ్

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,22 (తెలంగాణ పత్రిక):




రాబోయే గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని తూప్రాన్ లోని శివ సాయి గార్డెన్ వద్ద ఈరోజు పీస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తూప్రాన్ డీఎస్పీ జె. నరేందర్ గౌడ్ (ప్రధాన అతిథి) హాజరయ్యారు. ఆయనతో పాటు తూప్రాన్ సిఐ రంగ కృష్ణ,తూప్రాన్, మనోహరాబాద్, శివాంపేట, వెల్దుర్తి ఎస్ఐలు, సంబంధిత మండలాల పీస్ కమిటీ సభ్యులు, గణేశ్ విగ్రహ నిర్వాహకులు కూడా పాల్గొన్నారు.సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన డీఎస్పీ ఉత్సవాలను శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా నిర్వహించుకోవాలని సూచించారు. ప్రజలలో ఎవరి మతభావాలను దెబ్బతీయకుండా, అందరి సహకారంతో ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. ప్రత్యేకంగా ఆయన డీజేలను వాడరాదు, మండపాలలో సరైన విద్యుత్ కనెక్షన్లు, వైరింగ్ ఉండాలి, ప్రతి మండపంలో కనీసం ఇద్దరు నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలి అని ఆదేశించారు. భద్రతా చర్యల్లో పోలీసులు పూర్తిగాసహకరించబోతున్నారని కూడా స్పష్టం చేశారు. అదేవిధంగా సిఐ శ్రీ రంగ కృష్ణ ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రమశిక్షణ పాటించాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు, కమిటీ సభ్యులు, ప్రజలు పోలీసులతో కలసి సహకరిస్తే ఉత్సవాలు మరింత భద్రతగా, ఆనందంగా సాగుతాయని అన్నారు.సమావేశంలో పాల్గొన్న నిర్వాహకులు, సభ్యులు పోలీసులు ఇచ్చిన సూచనలనుపాటించేందుకు అంగీకారం తెలిపారు.

# విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

-జన్నారం మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

-తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలి

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్ట్ 22 (తెలంగాణ పత్రిక)





విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన జీపు జాత శుక్రవారం జన్నారంకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శి దాగం శ్రీకాంత్, ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ..ముఖ్యంగా జన్నారం మండలంలో ఉన్నత విద్య బలోపేతానికై ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలనీ భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) మంచిర్యాల జిల్లా కమిటి డిమాండ్ చేస్తుందన్నారు.తెలంగాణ రాష్టంలో 8,614పైగా స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నందువలన పేద,మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోలేకపోతున్నారు. కారణం స్కాలర్షిప్ మీద ప్రై వేట్ కాలేజీలలో చేరి అవి రానందువలన కొన్ని యాజమాన్యాలు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాలేదు గనుక విద్యార్థులే ఆ డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకోవాలని నిబంధనలు పెడుతున్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తిచేసుకుని డబ్బులు కట్టలేక పై చదువులు చదవలేక విద్యని మధ్యలోనే వదిలేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.కనుక పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తెలంగాణ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బెస్ట్ అవైలబుల్ స్కీం ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం తీసుకొచ్చిన పథకానికి కూడా సరైన నిధులు కేటాయించడం లేదని, వాటిని కూడా విడుదల చేయాలన్నారు.అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలలో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన గదులు లేక ఒకే గదిలో చదువుకోవడం పడుకోవడం (డార్మెంటరీ) సరైన ఆట స్థలాలు, బాత్రూముల సౌకర్యాలు లేక అనేక ఇబ్బందుల మధ్య విద్యార్థులు చదువుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. కాబట్టి గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి. రాష్ట్రంలో అనేక %బాజ, ౫ు, దీజ% సంక్షేమ హాస్టల్లు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. వాటికి సొంత భవనాలు నిర్మించాలి. శిధిలావస్థలో ఉన్న సంక్షేమ హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలి.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు రెండు లేదా మూడు మండలాల నుండి వచ్చి చదువుకుంటున్నారు దూర ప్రాంతాల నుండి వస్తున్నందు వలన లంచ్ బాక్స్ తీసుకురాలేక పోతున్నారు. కాబట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలి. విద్యా రంగంలో ఉన్న ఈ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో కనీస 30% విద్యారంగానికి కేటాయించాలి.విద్యా రంగంలో ఉన్న సమస్యలు చెప్పుకోవడానికి రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేని పరిస్థితి కాబట్టి తక్షణమే రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ),మంచిర్యాల జిల్లా కమిటి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యాత్ర బృందం నాయకులు ప్రదీప్, హర్షవర్ధన్, ప్రతీక్, సాయి కిరణ్, రాం చరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కనికరపు అశోక్, కూకటి కారు బుచ్చయ్య, రిటైర్మెంట్ ఉద్యోగ సంఘం మండల నాయకులు, సిఐటియు మండల నాయకులు అంబటి లక్ష్మణ్, దాసండ్ల రాజన్న, ఐద్వా నాయకురాలు పోతు విజయ శంకర్, గుడ్ల రాజన్న, మగ్గిడి జయ,సిడం రవీందర్, నైతం మాన్కు, ఆత్రం రాజు, ఆదివాసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కుంటను పూడిస్తే ఊరుకోం.మత్స్య సహకార సంఘం

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 22 ( తెలంగాణ పత్రిక)





ఓదెల గ్రామ పంచయతి బహుళ రహదారుల నిర్మాణం చేపట్టింది ఓదెల నుండి పెగడపల్లి వరకు నిర్మించే బహుళ రహదారి విస్తరణ పనులు జరుగుచున్నవి . ఓదెల గ్రామపంచాయతీ పరిధిలో గల సర్వే నంబర్ 371 బై శెట్టి చెరువులో రోడ్డుకు ఇరువైపుల తీసిన వ్యర్థ డాంబరు మట్టిని వేసి పూడుస్తున్నారు. రహదారికి ఇరువైపుల మట్టి తీసి సమానంగా రోడ్ వేయకుండా అన్యాయంగ బైశెట్టి కుంటను మాత్రమే పుడుస్తున్నారు. కాంట్రాక్టర్ అజయ్ రావు అనే అతను రాజకీయ ఒత్తిళ్లకు లొంగి రహదారి సమాన రీతిలో తీసుకు వెళ్లకుండా స్థానిక రాజకీయ నాయకుని బంధువులకు అనుగుణంగా వ్యవహరిస్తున్నాడు. కాంట్రాక్టర్ అక్రమ చర్యల వలన కుంట కింద ఉన్న రైతులకు నీటి ఎద్దడి ప్రమాదం కుంటలో ఇప్పటికే చేప పిల్లల పెంపకం కొరకు వేసిన చేప పిల్లలు చనిపోయే ప్రమాదం పొంచి ఉంది. చేపల అమ్మకం జీవనాధారం చేసుకుని అందులో ఉన్న చేపలు చనిపోవడం వలన మత్స్యకారులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే గ్రామంలోని వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడం వలన చేపల ఎదుగుదల లేకపోవడం జరుగుచున్నది. వినాయక విగ్రహాల నిమజ్జనం చేయడం వలన వినాయక సాగర్ గా పేరొందిన ఈ కుంట ను పూడ్చడం వలన మత్స్యకారులకు అన్యాయం జరగడమే కాకుండా భవిష్యత్తులో వినాయక విగ్రహాల నిమర్జనానికి అవకాశం లేకుండా పోతుందని. ఈ విషయం పై విచారణ జరిపించి త్వరితగతిన తగిన చర్యలు తీసుకుని గ్రామ ప్రజలకు రైతులకు మత్స్యకారులకు న్యాయం చేయగలరని ఓదెల మత్స్యకారుల సంఘం నాయకులు రైతులు కలిసి స్థానికఎమ్మార్వో కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలోపెండం రాములు తూడి సురేష్ పెండం ఓదెలు తూడి ప్రవీణ్ తూడి రాజయ్య పసెడ్ల స్వామి పోషవేనా విజ్జిగిరి తూడి కుమారస్వామి తూడి శంకర్ మంద రాజయ్య తీగల కొమురెల్లి మంద ఆశాలు పసెడ్ల సంపత్ గరిగంటి మహేష్ పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# బిజెపి రాష్ట్ర పార్టీ ప్రజా సమస్యలపై పిలిపిస్తే అరెస్టులు

**-డ్రైనేజ్ వ్యవస్థ నాలా వ్యవస్థ రోడ్లపై గుంతల మయంగా మారిన దుస్థితి గురించి ప్రశ్నిస్తే అరెస్టులు**

**-బీజేపీ రాష్ట్ర మహిళ మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్**

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు ( తెలంగాణ పత్రిక )

భారతీయ జనతా పార్టీ నాయకులను అక్రమంగా తెల్లవారుజామున 6 గంటలకు పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని ఈ అరెస్టుకు నిరసిస్తూ బిజెపి నాయకులు సోమారపు లావణ్య మాట్లాడుతూ సేవ్ తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు హైదరాబాద్ కి వెళుతున్నారని తెలుసుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఈ వర్షాకాలంలో చిన్న గ్రామాల నుండి పెద్ద పట్టణాల వరకు డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్టు లాగా నీరు నిండి రోడ్డుపై పొంగి పొర్లుతున్నాయని రోడ్లు తెలంగాణ వ్యాప్తంగా గుంతల మయంగా మారి వాహనదారులకు పాదాచారులకు నానా ఇబ్బందులు పడుతున్నా ఎన్నో ప్రమాదాలు



జరుగుతున్నాయి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు కానీ ఇక్కడ ఉన్నటువంటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వము అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు ప్రజా హక్కులను దుర్వినియోగం చేయడం ప్రజల అవసరాలు అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన లేకపోవడం సరైన ప్రణాళిక లేకపోవడం నిధులను విడుదల చేయకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని పాతబడిన డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరించకపోవడం వల్ల మురుగునీరు రోడ్ల పైన



ఇళ్ల దగ్గర నిలిచిపోయి ప్రజలు అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది కావున ఇప్పుడైనా ప్రభుత్వము అధికారులు కలిసి డ్రైనేజీ వ్యవస్థను నాలా వ్యవస్థను గుంతల మయం అయినటువంటి రోడ్లను వెంటనే పూర్తి చేసి ప్రజల బాగోగులను తెలుసుకొని సమస్యను పరిష్కరించాలి కానీ పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బిజెపి నాయకులను అరెస్టులు చేసినంతమాత్రాన ప్రజలు చూస్తూ ఊరుకోరని రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని తెలియజేశారు.

# వైరాలో చవితి సందడి వాతావరణం

**-మట్టి విగ్రహాలు ముగ్గు చూపుతున్న భక్తులు**

తెలంగాణ పత్రిక ఆగష్టు 22 ఖమ్మం ,వైరా

వినాయక చవితి మరో ఐదు రోజులు మాత్రమే ఉన్నది ఈనెల 27 పండుగకు నిర్వాహకులు మండపాల నిర్మాణం తదితర ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారు ఇదే సమయంలో గణేష్ విగ్రహాలను ముందస్తుగానే కొనుగోళ్లతో వైరాలో సందడి వాతావరణం కనిపిస్తోంది గత ఏడాది కంటే ప్రస్తుతం మార్కెట్లో విగ్రహాల ధరలు రెట్టింపు అయ్యాయి ముందుగానే విగ్రహాలను ఎంపిక చేసుకొని అడ్వాన్స్ చెల్లిస్తే కొంత ధరలు తగ్గుతాయి అన్న భావనలో చాలామంది కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు వైరా మండల కేంద్రంలో మధిర రోడ్డు తల్లాడ రోడ్డు శాంతినగర్ పలు ప్రాంతాల్లో కొన్ని నెలల క్రితం రాజస్థాన్ నుండి వచ్చిన కళాకారులు ఇక్కడే ఉండి వినాయకులను సిద్ధం చేశారు విగ్రహాల అమ్మకానికి సిద్ధంగా ఉండగా ఈసారి యువత మట్టి విగ్రహాల పైపు ఆసక్తి చూపుతున్నట్లు అమ్మకం దారులు చెబుతున్నారు కానీ మట్టితో చేసే భారీ విగ్రహాలు వినూత్న రీతిలో ఉన్నవి లేకపోవడంతో కొంత నిరాశ గురవుతున్నారు అని



తెలిపారు వైరా లో విగ్రహాల అమ్మకానికి ఉన్నాయని నాలుగు వేల నుంచి పదివేల వరకు ధరలు ఉన్నాయని తెలిపారు .మట్టి గణపతులు మేలు కానీ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో చేసిన లంభోదరుడు విగ్రహాలు ఆకర్షణమైన రంగులతో రూపుదిద్దుకుంటున్నాయి కానివి పర్యావరణ కాలుష్యానికి కారణం అవుతాయని నియంత్రణ మండలి పలు లయన్స్ క్లబ్ యువజన సంఘాలు పదేపదే చెబుతున్నారు మట్టి గణపతి మేలని వాటితో పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతున్నారు కానీ ప్రజల్లో అంతగా మార్పు కనిపించడం లేదని అవగాహన లోపంతో నూటికి 70 శాతం పిఓపి విగ్రహాలే కొనుగోలు చేస్తున్నారు ఉదాహరణకు రెండేళ్ల క్రితం ఉన్న ఐదు అడుగుల విగ్రహం ఈ ఏడాది రూ 8 నుంచి రూ 10 వేల వరకు పెరిగాయి రంగులు డెకరేషన్ వస్తువులు ధరలు పెరిగిన కారణంగా భారం పెరిగిందని తయారుదారి పేర్కొంటున్నారు ఈ ఏడాది విగ్రహాలు విక్రయాలు తగ్గాయని గత ఏడాది నవరాత్రి ప్రారంభానికి ముందే విక్రయాలు పూర్తయ్యాయని ఈ ఏడాది మిగులుతాయి అని అనిపిస్తుందని ఖర్చులు పెరగడంతో ధరలు పెంచవలసి వచ్చిందని అమ్మకందారులు తెలిపారు మట్టి విగ్రహాలను పూజించాలి అని స్వచ్ఛంద సంస్థ వైరా లయన్స్ క్లబ్ గత 19 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను పూజించాలని మండపం నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తూ ఈ దిశగా గణేష్ నవరాత్రులు నిర్వహించి పర్యావరణ పరిరక్షణ పాటుపడేందుకు మట్టి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేస్తున్నామని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు మట్టి ప్రాధాన్యాన్ని తెలుసుకోవాలని ప్రభుత్వ అధికారులు నియమ నిబంధన తప్పనిసరిగా పాటించాలని తెలిపారు

# కాంగ్రెస్ కి బిగ్ షాక్ బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన పిఎసిఎస్ మాజీ డైరెక్టర్

**-బి ఆర్ ఎస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం.**

**-కాంగ్రెస్ పార్టీకి రాజీనామా బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ తో క్రియాశీల సభ్యులు.**

**-రోజురోజుకు బిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ.**

**-గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**

నర్సంపేట ఆగష్టు 22 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలంలోని రేకంపల్లె గ్రామానికి చెందిన పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాజన్న తో పాటు క్రియాశీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి శుక్రవారం రోజు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి ఆధ్వర్యంలో నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించిన నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి .వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ సొసైటీ



మాజీ డైరెక్టర్ ఇజ్జగిరి రాజయ్య , ఇజ్జగిరి కుమారస్వామి, ఇజ్జగిరి రంజిత్ ,గాదం సాంబయ్య, పొన్నం రాజు,పొన్నం రాంబాబు. కానుగులకుమారస్వామి, కానుగుల బాబు , బొమ్మరబోయిన సాంబయ్య,ఇమ్మడిమల్లయ్య,ఈసంపల్లి విల్సన్,కొలుగూరి ఆగస్టిన్, భాషబోయిన రాజు, కొలుగూరి బాబు, తోకల రాజిరెడ్డిగార్లు...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న నియోజకవర్గంలో ఆశించినంత అభివృద్ధి జరగడం లేదు, రైతుల కష్టాలు తీరడం లేదు, శాసనసభ్యుడిగా నేను తెచ్చిన నిధులతోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం కొత్తగా ఎలాంటి నిధులు తీసుకురాలేదు. భవిష్యత్తులో నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు



గెలుచుకోవాలని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకిన్ రాజేశ్వరరావు, నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి, క్లస్టర్ ఇంచార్జ్ మెరుగు రాంబాబు, శంకేసి కమలాకర్, భూరీరచంద్ గౌడ్, బొమ్మగాని వెంకన్న, గ్రామ సీనియర్ నాయకులు పింగిలి మోహన్ రెడ్డి, సొల్లేటి కొమరారెడ్డి, గ్రామ అధ్యక్షులు నీరటి మురళి, గ్రామ మాజీ సర్పంచ్ ఇమ్మడి యుగంధర్ ఎంపీటీసీ రంపీససోని రతన్, తౌటి రవి, శానబోయిన నరసింహ స్వామి, ఉపసర్పంచ్ బోరాల లింగన్న, శివాజీ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన రాజకుమార్, మాజీ వార్డ్ నెంబర్ శానబోయిన నరసింహ స్వామి, కానుగుల రాంబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంద శ్రీనివాస్, కొలువురి భాస్కర్, ఇసంపల్లి సీమోన్, మంద నరేష్, కొలుగూరి మధుకర్, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జాతిపిత బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో 24న రక్తదాన శిబిరం

సంగారెడ్డి ఆగష్టు 22 (తెలంగాణ పత్రిక)

న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని. ఓం శాంతి. బ్రహ్మకుమారి సేవా కేంద్రమైన సంగారెడ్డి లోని నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం తేదీ. 24 ఆగస్టు ఆదివారం రోజున స్థానిక బ్రహ్మకుమారిస్ సంగారెడ్డి కేంద్రంలో నిర్వహిస్తున్నారు. కావున దాతలు ఎవరైనా వచ్చి రక్తదానం చేయదలచిన వారు తప్పకుండా వచ్చి బ్రహ్మకుమారిస్ సంగారెడ్డి లోని మల్కాపూర్ చౌరస్తా వద్ద వచ్చి బ్లడ్ డొనేషన్ చేయగలరని మనవి కోరుతున్నారు.. మనం రక్తదానం ఎందుకు చేయాలి, ఎందుకంటే రక్తానికి ప్రత్యామ్ లేదు ప్రతి మూడు సెకండ్లకు ఎక్కడో ఒకచోట ఎవరో ఒకరికి రక్తం అవసరం అవుతుంది, ప్రమాదాలు, శాస్త్ర సికిత్సలు, క్యాన్సర్ చికిత్స, సమయంలో రక్తం తరచుగా మానవాళి మనుగడకు చాలా అవసరం మనిషి మరో మనిషికి ఇవ్వగల అత్యంత విలువైన బహుమతి రక్తం. రక్తదానం ద్వారా మీరు ఇతరులకు కొత్త జీవితాన్ని అందిస్తారని మనవి. శానిటైజేషన్ చేయడానికి పరికరాలు ఉపయోగించబడతాయి ఇంజక్షన్ లేదా అని కలిగించే ప్రమాదం లేదు ఎందుకు అంటే తిరిగి ఉపయోగించబడవు. 24వ తేదీ ఆదివారం సంగారెడ్డి లోని బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది కాబట్టి సంగారెడ్డి మండలంలోని ప్రజలందరూ అలాగే కొండాపూర్ మండలంలోని ప్రజలందరూ రావాలని కోరుచున్నారు.




# శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవస్థానం లో శ్రావణ మాస శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతం వాయినాల పంపిణీ

గొల్లపల్లి ఆగష్టు 22తెలంగాణ పత్రిక



విశ్వహిందూ పరిషత్బజరంగ్దళ్ గొల్లపెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవస్థానం లో చివరి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వర మహాలక్ష్మి సిద్ధి ధాత్రి అవతారంలో యున్న అమ్మవారి ఆశీస్సులు అందరిపై కురవాలని సామూహిక వరలక్ష్మి వ్రతం ప్రతి ఇంటికి వాయినాల పంపిణీ సామూహిక వ్రతంలో మాతృమూర్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కుంభార్ కార్ అరుణ్, విశ్వహిందూ పరిషత్ గౌరవ అధ్యక్షులు తిరుణహరి సత్యనారాయణ,విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్, బజరంగ్ దళ్ మండల్ కన్వీనర్ ఎనగందుల రమేష్, విశ్వ హిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు అంకం సతీష్, రాకేష్, మనిచరణ్, అజయ్, రాజు, సమాల అరుణ్, పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాధించిన దేశాయిపేట యువకుడు

భీమారం,తెలంగాణ పత్రిక ఆగష్టు 22



జగిత్యాల జిల్లా, భీమారం మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన నాగుల నరేష్... ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంటల్ నందు ప్రొఫెసర్ మృదుల లక్కరాజు ఆధ్వర్యం లో తాను చేసిన పరిశోధన "ఫిక్షన్ టు ఫిలిం: ఏ స్టడీ అఫ్ సెలెక్టెడ్ ఫిలిం ఆడపిటషన్స్ అఫ్ సి.యస్ లెవీస్, జె.ఆర్ఆ.ర్ టోల్కిన్ అండ్ జెకె రౌలింగ్" గాను డాక్టరేట్ పొందారు... చిన్నప్పటి నుండి గవర్నమెంట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకున్న నరేష్, పీజీ ఎంట్రన్స్ లో రాష్ట్ర స్థాయి లో ప్రథమ ర్యాంక్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీజీ అత్యధిక జీపీ తో ప్రథమ స్థానం లో నిలిచెను... తర్వాత జాతీయ స్థాయిలో నిర్వహించిన యూజీసీ నెట్ - జెఆర్ఎఫ ఎగ్జామ్స్ లో అల్ ఇండియా సెవెంత్ రాంక్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీ లో పీహెచ్ డి ప్రవేశం పొందెను... తెలంగాణ గవర్నమెంట్ ఇటీవల నిర్వహించిన రిక్రూట్మెంట్ లో ఆరు ఉద్యాగాలు సాధించిన నరేష్, ప్రస్తుతం గవర్నమెంట్ జూనియర్ కాలేజీ - సైన్స్ వింగ్ లో లెక్చరర్ గ ఉద్యోగం చేస్తున్నారు... మారుమూల గ్రామం నుండి పిహెచ్ డి వరకు ఎదిగిన నరేష్.. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యగం సాధించడమే తన లక్ష్యం గ చెప్తున్నాడు ఈ సందర్భం నరేష్ ను బీజేపీ జగిత్యాల జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి అన్నాడి జలపతి రెడ్డి మరియు గ్రామస్థులు అభినందించారు..

# కొడిమ్యాల మండల ఎస్.జి.ఎఫ్.ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాజామల్లయ్య నియామకం

**-పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్.జి.ఎఫ్)**

కొడిమ్యాల, ఆగష్టు 22: తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల మండల ఎస్ జి ఎఫ్.ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బూట్ల రాజామల్లయ్యను నియమిస్తూ జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము ఉత్తర్వులు జారీ చేశారు. కొడిమ్యాలలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్గా పనిచేస్తున్న రాజామల్లయ్యకు గురువారం ఈ నియామక పత్రాలు అందాయి. 2025 - 2026 క్రీడా సంవత్సరంలో మండల పరిధిలో జరిగే అన్ని క్రీడల నిర్వహణ బాధ్యతలను రాజామల్లయ్య చూసుకుంటారు. గత సంవత్సరం కూడా ఇదే పదవిలో పనిచేసిన ఆయన, ఈ సంవత్సరం కూడా క్రీడా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.?రాజమల్లయ్య నియామకాన్ని పురస్కరించుకుని ఎస్.జి.ఎఫ్ మండల కమిటీ చైర్మన్, ఎంఈఓ అయిత శ్రీనివాస్, ఎస్.జి.ఎఫ మాజీ జిల్లా కార్యదర్శి బి. లక్ష్మీరామ్ నాయక్, మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, పిఈటీలు ఆయనను అభినందించారు.తన నియామకానికి సహకరించిన ఎస్.జి.ఎఫ జిల్లా చైర్మన్, డిఈఓ కె. రాము, ఎస్.జి.ఎఫ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి టి. చక్రధర్ రావులకు రాజామల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# కుక్కలతో జంకుతున్న మేడిపల్లి

మేడిపల్లి,తెలంగాణ పత్రిక ఆగష్టు 22



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో వీధి కుక్కల బెడద తో ప్రమాదాలు ప్రజలకు జరుగుతున్న పట్టించుకోని అధికారులు చిన్నపిల్లలు స్కూలుకు వెళుతూ వస్తూ ఉంటారు ఎలా ఇంటికి చేరుకుంటారోనని తల్లిదండ్రులు భయాందోళనతో ఉంటున్నారు అనేకసార్లు కుక్కలు దాడి చేయడం జరిగింది ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల నివారణ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు ఇట్టి విషయం పై గ్రామ కార్యదర్శి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో దుమాల ఆనంద్ కొత్తూరి రాజు చిట్యాల శంకర్ మకిలి ఆనందం హరీష్ గ్రామ కుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## విచారణ పేరుతో కాలయాపన తగదు

జహీరాబాద్ ప్రతినిధఆగష్టు 22(తెలంగాణ పత్రిక )



గతంలో డబుల్ బెడ్ రూమ్ ల పట్టాలు అందజేసి విచారణ పేరుతో 132 లబ్ధిదారులకు తాళాలు అందజేయకుండా అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు నామరవికిరణ్ బండి మోహన్ ఆరోపించారుద. ఆగస్టు 14 నాడు ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ జరిగిన సభలో స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావు విజ్ఞప్తి మేరకు గౌరవ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ రెవెన్యూ అధికారులు వారం రోజులలో తాళాలు ఇస్తామని గతంలో మాట ఇవ్వడం జరిగింది. వారు చెప్పి వారం రోజుల సమయం నిన్నటితో పూర్తయింది ఇట్టి విషయమై ఈరోజు లబ్ధిదారులతో కలిసి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వద్ద లబ్ధిదారులకు తాళాలు వెంటనే ఇవ్వాలని ఆందోళన చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకుడు నామ రవి కిరణ్ మాట్లాడుతూ లబ్ధిదారులకు వెంటనే తాళాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, విచారణ పేరుతో కాలయాపన చేయడం సరైనది కాదు అన్నారు గతంలో ఉన్న ప్రభుత్వ హయాంలో దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ పట్టాలు అందజేస్తే, కనీసం వారిపై కనికరం లేకుండా తాళాలు అందించకుండా వారికి ఇబ్బందులను గురి చేయడం సరైన పద్ధతి కాదు అన్నారు ఇట్టి విషయమై డిప్యూటీ తాసిల్దార్ ఇంకొక వారం రోజులు తప్పనిసరిగా లబ్ధిదారులకు తాళాలు అందజేస్తామని చెప్పారు వారం రోజుల్లో తాళాలు తీయని యెడల లబ్ధిదారులు నేరుగా వారికి గతంలో కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్వాధీనం చేసుకుంటారని హెచ్చరించడం జరిగింది కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు శివప్ప, నాయకులు గణేష్ చంద్రయ్య విద్యార్థి విభాగం నాయకుడు రాకేష్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కుంకుమ పూజ

భీమారం,తెలంగాణ పత్రిక ఆగస్టు 22.



శ్రావణ మాసం సందర్భంగా జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీమారంలో శ్రీ సరస్వతి మాత వద్ద కుంకుమ పూజను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని పాఠశాల లోని సరస్వతి మాతకు కుంకుమపూజ నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జవ్వాజి అశోక్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో చెక్కపెల్లి రఘు,బస్వరాజుల రాజు,పల్లి అర్జున్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి ద్యావనపెల్లి సరోజ, కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పులిగిల్ల అఖిల్

దేవరుప్పుల, ఆగష్టు 22 (తెలంగాణ పత్రిక):




లిదేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు పులిగిల్ల అఖిల్ కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల యూత్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యాదవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా పులిగిల్ల అఖిల్ మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నాకు పదవి అప్పగించినందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## రాయికోడ్ లో గ్రామీణ ఉపాధి హామీ పనుల జాతర పనులు ప్రారంభించిన ఎంపీడీవో

తెలంగాణ పత్రిక ఆగస్టు 22



రాయికోడ్ మండల పరిధిలోని అల్లాపూర్ ధర్మాపూర్ రాయిపల్లి గ్రామాల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జాతర పనులను ప్రారంభించిన స్థానిక ఎంపీడీవో షరీఫ్ ఎంపీఓ అంజలిదేవి ఐకెపి ఎపిఎం బాలకృష్ణ ఏపీఓ రమేష్ టెక్నికల్ అసిస్టెంట్లు మురళి పటేల్ ప్రవీణ్ కుమార్ ప్రసాద్ తుక్కప్ప , వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అనిత సునీత షరీఫ్ హనుమంతు ఖదీర్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి వార్షికోత్సవం వేడుకలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 22:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి టిఎస్ఐఐసీ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయంలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవ వేడుకల్లో, ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, “భక్తి భావంతో జరుపుకునే ఇలాంటి వార్షికోత్సవాలు సమాజంలో ఐక్యతను, సాంప్రదాయాలను కాపాడతాయని, ప్రతి కాలనీ అభివృద్ధి, దేవాలయాల అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని” తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు సురేష్ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, హరి కృష్ణ రెడ్డి, కాలనీ అధ్యక్షులు నేతి రాజ్, శ్రీనివాస్ రెడ్డి, మేఘన రెడ్డి, సత్తి రెడ్డి, ఆకుల శ్రీధర్, సంపంగి వెంకటేష్, సురేందర్ రెడ్డి, యాదమ్మ, అన్నపూర్ణ, రమ్య, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అట్టాహసంగ జరిగిన గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర

-ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నల్లబెల్లి ఆగస్టు 22 తెలంగాణ పత్రిక





తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన“పనుల జాతర-2025”కార్యక్రమాన్ని నేడు గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు.ఇందులో భాగంగా నల్లబెల్లి మండలం కొండాయిపల్లి, గ్రామాల్లో పలువురు లబ్ధిదారుల యొక్క పశువుల పాకల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో దేశ వ్యాప్తంగా నాడు శ్రీమతి సోనియా గాంధీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 2005 లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు.దీంతో వాటి నిధులతో ఉపాధితో ప్రతీ సంవత్సరం అభివృద్ధి పనులకు అవకాశం లభించిందని, రైతులకు ఉపాధి హామీ పథకంలో ఉద్యానవనం పంట సాగులో సబ్సిడీ ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు రైతులు ప్రభుత్వ చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు ఆయిల్ ఫామ్ పండ్ల తోటలు వంటి పంటలను సాగు చేయాలని చెప్పారు. గొర్రెలు, పశువుల షెడ్లకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. అనంతరం అధికారులతో కలిసి మొక్కలు నాటారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఏపీడీ రేణుక, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, ఏపీ డి నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, నల్లబెల్లి ఎమ్మార్వో కృష్ణ, ఎంపీడీవో రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్ , నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్ గౌడ్, కదురు కట్టయ్య, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దూరి తిరుపతిరావు, దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ రెడ్డి, నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతిరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జిల్లా మునీందర్ జెట్టి రామ్మూర్తి, మండల ఉపాధ్యక్షులు కొమురారెడ్డి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బౌ సింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కుసుంబ, రఘుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్, ఎరుకల నరేష్, వెంగళదాస్ రమేష్, బోయిని రాజు, వేముల సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోగుల కుమారస్వామి, చిట్యాల ఉపేందర్, రెడ్డి, దేగల కృష్ణ, రవీందర్ రావు, కర్ణాకర్, రమచారి, కూస బాబు , అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు .

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

-టీఎస్ యూ రాష్ట్ర కార్యదర్శి-గొల్లపల్లి చంద్రశేఖర్
-పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా విద్య
-50 శాతం సబ్జెక్ట్ పాస్ అవ్వాలి 75% హాజరు శాతం ఉండాలి అనే నిబంధనలను విరమించుకోవాలి
-ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ విడుదల చేయాలి
-పేద విద్యార్థుల జీవితాలకు అన్యాయం చేసే ఆలోచనలో సర్కారు

మంచిర్యాల జిల్లా, ఆర్సి తుడుం జితేందర్, తెలంగాణ పత్రిక ఆగస్టు 22:



జన్నారం రహదారిపై విద్యార్థులు ఆందోళన... రాష్ట్రంలో విద్యారంగంలో మార్పు తీసుకొచ్చి ఆలోచనలు తెలంగాణ ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లలో కోత విధించే ఆలోచన విరమించుకోవాలి అని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గొల్లపెల్లి చంద్రశేఖ డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే విద్యార్థులకు ఏదో న్యాయం చేస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పిన సీఎం ఇప్పటివరకు రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో వివరించాలన్నారు. ఉద్యోగాలు ఇవ్వడం కాదు కదా విద్యార్థులను విద్యకు దూరం చేసే ఆలోచనలో రేవంత్ రెడ్డి పేద విద్యార్థులకు ఎంతగానో అండగా ఉన్నా ఫీజు రియంబర్స్మెంట్ ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల కోసం విద్యను అందించుటకు ఆలోచించి తీసుకున్న నిర్ణయం ఫీజు రియంబర్స్మెంట్ ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా విద్యను అభ్యసిస్తున్నారు ఇలాంటి పథకంపై ఈ ప్రభుత్వం విద్యార్థులను విద్యకు దూరం చేయాలనే ఆలోచనతో 50% పాస్ అవ్వాలి 75% హాజరు శాతం ఉండాలని కొత్త నిబంధన తీసుకొచ్చి ఆలోచనలు సర్కారు ఆలోచిస్తుంది ఈ నిబంధన వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులకు ఎంతగానో అన్యాయం జరుగుతుంది.ఈ ఆలోచనను వెంటనే విరమించుకోవాలి లేనిపక్షంలో విద్యార్థులందరూ ఏకమై ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ఊరుకోమన్నారు. రానున్న కాలంలో విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వాన్ని కూలగొట్టడం పెద్ద సమస్య కాదని విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం నిలబడ్డట్టు దాఖలాలు లేవని హెచ్చరించారు. హాస్టల్లో పరిస్థితులకు విద్యాశాఖ మంత్రిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. గురుకులాలూ, కేజీబీవి లు ప్రభుత్వ పాఠశాలలో క్రమం తప్పకుండా ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటు చేసుకుంటున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఇప్పటికైనా విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.

విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు, ఇంజనీరింగ్ కళాశాలలకు డిగ్రీ మరియు ఇంటర్మీడియట్ కళాశాలలకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించడంతోపాటు విద్యారంగాన్ని చక్కదిద్దాలని డిమాండ్ చేశారు, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని కోరారు యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, ప్రభుత్వ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ డిమాండ్లు పరిష్కరించని పక్షంలో టి ఎస్ యు విద్యార్థి సంఘం తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు...

## రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న సుజావుద్దీన్

-పెద్దపల్లి టిబి యూనిట్ టెక్నీషియన్ ప్రతిభకు ఘన గౌరవం

పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 22 ( తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన టిబి యూనిట్ టెక్నీషియన్ మహమ్మద్ సుజావుద్దీన్ రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నారు.ఆయన అందించిన మెరుగైన సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారం లభించిందని జిల్లా ప్రధాన వైద్యశాల డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ కే. శ్రీధర్ అభినందించారు.వికారాబాద్‌లోని అనంతగిరి హరిత రిసార్టులో నిర్వహించిన తెలంగాణ మూడవ క్షయ- చాతి వ్యాధుల సమావేశంలో ఈ అవార్డు ప్రధానం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్, టిబి జేడీ రాజేశం తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సుజావుద్దీన్‌కు ఈ రాష్ట్ర స్థాయి గౌరవం దక్కడం పట్ల జిల్లా వైద్యశాల వైద్యులు, సహచరులు, సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ కుమార్, టి.ఎన్.జి.ఓ మెడికల్ ఫారం అధ్యక్షులు వి. శ్రీనివాస్ గౌడ్, టిబి యూనిట్ సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ. తిరుపతి, స్టాఫ్ సంపత్, జినాథ్ సాబ్రీ, అమృత, సురేష్ నాయక్, టి-హబ్ సిబ్బందిపలువురు పాల్గొన్నారు.

## అట్టాహసంగ జరిగిన ఉపాధి పనుల జాతర

-వ్యవసాయానికి అనుగుణంగా ఉపాధి పనులు.
-రైతులు ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలి.
-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట ఆగస్టు 22 తెలంగాణ పత్రిక



వ్యవసాయానికి అనుగుణంగా ఉపాధి పనులు రైతులు, ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అన్నారు. దుగ్గొండి మండలం చాపలబండ గ్రామంలో జరిగిన ఉపాధి పనుల జాతర కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఉపాధి పనులలో నిర్మించిన పశువుల పాకలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఏడాదిలో 100 రోజులు పని కల్పించాలనే ఉద్దేశంతో, ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోందని, అభివృద్ధిలో ప్రజలను మరింత భాగస్వాములను చేసేందుకు పనుల జాతర ద్వారా ప్రత్యేక కార్యక్రమం 20 నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి సంవత్సరాలైందని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు.పనుల జాతర ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటీ సముదాయాలు, పశువుల కొట్టాలు, కోళ్లు, మేకల షెడ్లు, వ్యవసాయ బావుల నిర్మాణాలు, చెక్ డ్యాములు, తోటలు, ఉద్యానవనాలు, కంపోస్టు గుంతలు, అజోల్ల ఫిట్ల నిర్మాణం, పాఠశాల మరుగుదొడ్లు, భవనం పైకప్పు మరమ్మతులు, తాటి, ఈత చెట్లు నాటడం, వ్యక్తిగత మరుగుదొడ్లు తదితర పనులను దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని రైతులు, ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ షెడ్లు, సెగ్రిగేషన్ షెడ్లు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ, శానిటరీ కాంప్లెక్స్ తదితర పనులను గుర్తించి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రేణుకాదేవి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, తహసీల్దార్ రాజేశ్వర్ రావు, ఎంపీడీఓ అరుంధతి, ఎంపీఓ శ్రీధర్ గౌడ్, ఏపీఎం రమేష్, ఏపీఓ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు కిరణ్ రెడ్డి, నర్సింగరావు, రాజేశ్వర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దంజ్య నాయక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# బెల్ట్ తీస్తారా...లేదా?

-విచ్చలవిడిగా మద్యం వ్యాపారం
-యథేచ్ఛగా అనధికార విక్రయాలు
-బాటిల్ పై అదనంగా రూ 100 బాదుడు
-చోద్యం చూస్తున్న అధికారులు
-చుక్కతో చిందులు – వీధుల్లో విన్యాసాలు!

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 22:

ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారుతున్నాయి. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం బెల్ట్ షాపులను మూసేస్తాం అని హామీలు ఇచ్చినా అవి కార్యరూపం దాల్చడం లేదు. మద్యం కారణంగా ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని, అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిని నిర్మూలించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వాలు చెబుతున్నా ఫలితం మాత్రం శూన్యం. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం బెల్ట్ షాపులను మూసివేయాలని ఓవైపు ప్రణాళికలు సిద్ధం చేస్తుండగా మరోవైపు కొత్త లైసెన్సుల వ్యాపారం గత డిసెంబర్ లోనే మొదలైంది. కాబట్టి తిరిగి కొత్తగా బెల్ట్ షాపులతో అగ్రిమెంట్లు జరుగుతున్నాయని హోల్ సేల్ రిటైల్ పేరుతో రెండు రకాల లిక్కర్ దందాలు నడుస్తున్నాయని తెలుస్తోంది. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో బెల్ట్ షాపులకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. జగద్గిరిగుట్ట, గాజుల రామారం, సూరారం మహాదేవపురం కాలనీ సహా పలు ప్రాంతాల్లో విచ్చల విడిగా బెల్ట్ వ్యాపారం చేసే వారి సంఖ్య ఎక్కువైంది. అనధికార విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఇక్కడ 100 కు పైగా వైన్స్ లు ఉండగా 500 పైగా బెల్ట్ షాపులు వెలిశాయి.



**గొడవలకు అడ్డగా బెల్ట్ షాపులు...**

బెల్ట్ షాపుల్లో 24 గంటల పాటు మద్యం విక్రయాలు జరుగుతున్నాయని రాష్ట్రంలో యువత మద్యానికి బానిసలై జీవితాలను పాడు చేసుకుంటున్నారని ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే అక్రమంగా వ్యాపారాలు చేస్తున్న బెల్టు షాపులను మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పేదలు, కూలీలు, యువకులు, మద్యానికి బానిసలై ఆ మత్తులో గొడవలు పడి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎనీ టైం మద్యం... ఎనీ టైం బాటిల్**

నియోజకవర్గంతో పాటు కాలనీలలో కూడా రాత్రి పగలు తేడా లేకుండా 24 గంటలపాటు మద్యం దొరుకుతుంది. అర్ధరాత్రి వేళల్లో సైతం మద్యం విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. దీంతో తప్ప తాగి డ్రైవర్లు వాహనాలు నడుపుతుండడంతో రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఇంత చోద్యం జరుగుతున్నా సరే ఎక్సైజ్ అధికారులు రాత్రి వేళల్లో గస్తీలో ఉండే పోలీసులు ఎవరు కూడా రాత్రిపూట నడిపే మద్యం వ్యాపారాల జోలికి వెళ్లడం లేదు. ఒకవేళ వచ్చినా వారి మామూలు వాళ్ళు తీసుకొని వెళ్ళిపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇలా మద్యం ఎప్పుడు పడితే అప్పుడు దొరకడంతో ఉదయాన్నే లేచి బెల్ట్ షాపుల వద్ద మద్యం సేవించి ఇంట్లో తరచూ గొడవలకు దిగుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నెలవారీ మామూళ్లు...**

లాటరీ ద్వారా మద్యం దుకాణాలు పొందిన వారి వద్ద నుంచి లక్షల్లో డబ్బు గుంజిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నెలవారి మామూళ్లు సైతం తీసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట, గాజులరామారం, సూరారం, మహాదేవపురం వంటి పలు కాలనీలలో మద్యం సిండికేట్ లు రెచ్చిపోతున్నాయని వీరి వద్ద ముడుపులు పుచ్చుకున్న అధికార పార్టీ నేతల అండే వీరి అక్రమాలకు కారణంగా కనిపిస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు.

**"ఎక్సైజ్ నిర్లక్ష్యం"... అక్రమాలకు ఆశీర్వాదం...**

మద్యం మాఫియాను అరికట్టడంలో ఎక్సైజ్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం కనబరుస్తున్నారని, దాంతో కాలనీల్లో బెల్ట్ షాపులు భారీగా పుట్టుకొస్తున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. 24 గంటలపాటు సాగుతున్న అమ్మకాలతో బెల్ట్ షాపుల్లో మద్యం ఏరులై పారుతోందని ఎలాంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు పదుల సంఖ్యలో వెలుస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

# ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు ధర్నాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవు

-సామాజిక మాధ్యమంలో విద్వేషాలు రెచ్చగొట్టి, మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టిన వారిపై నాన్ బేలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు
-జిల్లా ఎస్పీ డి.శ్రీనివాస రావు

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,22(తెలంగాణ పత్రిక):

ఈ రోజు జిల్లా పోలీసు కార్యలయం లో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ...మెదక్ జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉన్నందున్న పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా కులాలకు, మతాలకు, వర్గాలకు వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తా రోకోలు,నిరసనలు, ర్యాలిలు,సభలు, సమావేశాలు ఇతర కార్యక్రమలు చేపడితే నాన్–బేలబుల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. మెదక్ జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన



ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు.

# టౌన్ ప్లానింగ్ అధికారిపై సీడీఎంఎ,డిటి,సిపి డైరెక్టర్ కు ఫిర్యాదు

-టౌన్ ప్లానింగ్ విభాగంలో భారీ అవకతవకలు.
-హుజురాబాద్ లో సెట్ బ్యాక్, అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు శూన్యం.
-అధికారులు స్పందించకపోతే లోకాయుక్త లో ఫిర్యాదు చేస్తా.
-ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్.

హుజురాబాద్ ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక)

హుజురాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిపై మున్సిపల్ కమిషనర్ – డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (సీ డి ఎం ఎ )కు, డి టి– సీ పి డైరెక్టర్ కు వేరు వేరుగా ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో సెట్ బ్యాక్ తీసుకోకుండా, అనుమతులు లేకుండా యదేచ్ఛగా తమ ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అదేవిధంగా అనుమతులు పొందిన నిర్ణీత స్థలంలో కాకుండా తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇట్టి నిర్మాణాలను అడ్డుకొని చర్యలు తీసుకోవలసిన టౌన్ ప్లానింగ్ అధికారి వాటిని పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇట్టి విషయమై మున్సిపల్ కమిషనర్ హుజురాబాద్ కి ఫిర్యాదు చేయగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ వారు కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు అందుకే ఈ విషయాన్ని కమిషనర్



అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో లోకాయుక్త లో ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

# గ్రామ కంఠం భూములపై ఐటిడిఏ పి.ఓ సమగ్ర విచారణ చేపట్టాలి

-1/70 చట్టానికి విరుద్ధంగా భూముల క్రయవిక్రయాలు. అధికార యంత్రంగం మౌనం...

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 22

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సమగ్ర విచారణ జరిపించాలని జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం ఆవరణలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర హాజరయ్యి మాట్లాడుతూ.వెంకటాపురం మండల వ్యాప్తంగా గ్రామ కంఠం భూమి అన్యాక్రాంతం అవుతుందని,2017 సం"లో ములుగు సబ్ కలెక్టర్ గా పనిచేసిన పి.వి గౌతమ్ ఐఏఎస్,వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూములని సమగ్ర సర్వే నిర్వహించి సరిహద్దుల్లో దిమ్మలను ఏర్పాటు చేస్తే,దిమ్మలని సైతం కూల్చేసి గిరిజనేతరులు అక్రమిస్తున్నారని ఆరోపించారు,ఇదంతా అధికారులు దృష్టికి తీసుకువెళ్ళిన అధికార యంత్రాంగం మాత్రం పట్టించుకోకపోవడం విడ్డూరం అని ఎద్దేవా చేశారు.దాంతో ఆ భూములను రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి ఆక్రమించుకొని వెంచర్లు వేస్తూ రియాల్ సెట్ వ్యాపారులు చేస్తున్నారని అన్నారు,ఇదంతా సంబధిత అధికారులకు సమాచారం తెలిసిన నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవరించడం సరికాదని హెచ్చరించారు.ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఆ భూముల విలువ సుమారు రూ. కోట్ల రూపాయల పైమాటే ఉంటాయని అన్నారు. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనా అధికారులు పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 1/70 చట్టానికి విరుద్ధంగా రియల్ సెట్ గిరిజనేతర వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో ఇదే విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని. భూ ఆక్రమణదారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని,ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి స్పందించి వెంకటాపురం గ్రామ కంఠం భూముల ఆక్రమణపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ



భూముల అన్యాక్రాంతం కాకుండా చూడాలని అన్నారు,5 షెడ్యూల్డు చట్టాలను గౌరవించి,ఆదివాసీ భావితరాల భవిష్యత్తు కొరకు భూములను కాపాడాలి కోరారు.లేని పక్షంలో జిఎస్పి సంఘం ఆధ్వర్యంలో పూర్తి ఆధారాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి రాస్తారోకో నిర్వహింస్థమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ పి మండల గౌరవ సలహాదారు పూనెం ముణేశ్వరావు,సూర్యనారాయణ పాల్గొన్నారు.

## వీణవంక నడి ఒడ్డున ప్రమాదకరంగా మారిన రోడ్డు మార్గం

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 22( తెలంగాణ పత్రిక)



వీణవంక మండల కేంద్రంలోని బస్టాండ్ పరిసర ప్రాంతంలో బెంగళూరు బేకరీ ప్రక్కనగల రోడ్డు మార్గం ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు మార్గంలో మట్టి కోతకు గురై, లోయ లాగా మారి వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. నిత్యం వాహనదారులు పోస్ట్ ఆఫీస్ కు తహసీల్దార్ ఆఫీస్ కు, ఎంపీడీవో ఆఫీస్ కు, ప్రభుత్వాసుపత్రి కి, పశు వైద్యశాలకు,జూనియర్ కళాశాలకు, దేవాలయాలకు, ఎస్సీ కాలనీకి,రామకృష్ణాపూర్, లస్మక్కపల్లి గ్రామలకే కాక వివిధ గ్రామాలకు వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు, వ్యాపారస్తులు,ఉద్యోగులు సైతం ఈ మార్గం నుండే రాక పోక లు సాగిస్తున్నారని,చీకటిలో లో ప్రయాణం మరి ప్రమాదకరంగా మారిందని, ఇటీవల కాలంలో టు వీలర్ అదుపుతప్పి గుంతలో పడడంతో, భార్య భర్తలు కిందపడడం జరిగిందని, దేవుడి దయవల్ల ఎవరికి ఏం కాలేదని, ప్రమాదాలు జరగకముందే రోడ్డు మధ్యలో ఉన్న లోయను మట్టితో పూడ్చి మరమ్మత్తు చేపట్టాలని, వాహనదారులు , ప్రయాణికులు, మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

గుండాల, తెలంగాణ పత్రిక:



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ ఉత్సవకమిటీ సభ్యులు మీసేవ కేంద్రంలో ఆన్లైన్ ద్వారా పోలీస్ అనుమతి తప్పనిసరి తీసుకోవాలని ఎస్సై ఎం. తేజం రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కమిటీ నిర్వాహకులతో పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియమ నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణం లో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు.

# మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఉప్పునూతుల సురేష్

దేవరుప్పుల ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక):




దేవరుప్పుల మండలం రామరాజు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ఉప్పునూతుల సురేష్ కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల యూత్ ఉపాధ్యక్షుడిగా నియమితులైనట్టు మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పునూతల సురేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి అప్పగించినందుకు కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానన్నారు. పదవి వచ్చేందుకు కృషిచేసిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టపగలే మాయం అవుతున్న మట్టి యథేచ్ఛగా అక్రమ తరలింపు

ఇబ్రహీంపట్నం ఆగష్టు 22 ( తెలంగాణ పత్రిక):-



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని స్థానికుల సమాచారంతో రంగారెడ్డి జిల్లా మైనింగ్ ఏడి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు నోటీసులు జారీ చేశారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళపల్లి సివిఆర్ కాలేజ్ ఎదురుగా సర్వే నెంబర్.313లో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ మట్టి తరలిస్తున్నారు.హై టెన్షన్ విద్యుత్ స్తంభం కింద ప్రమాదాలు చోటు చేసుకునే విధంగా గోతులు తవ్వుతూ విద్యుత్ చట్టాలను విరుద్ధంగా పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారు.స్థానిక ప్రజల సమాచారం మేరకు మైనింగ్ అడిషనల్ డైరెక్టర్ నర్సిరెడ్డి ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కి,ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు వెంటనే చర్యలు తీసుకోవాలని శుక్రవారం నోటీసులు జారీ చేశారు.

# వైద్యుల కొరతతో రోగుల అవస్థలు

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 22(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరతతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అందుబాటులో ఉండాల్సిన వైద్యులు 12 గంటలకే విధులను ముగించుకుని వెళ్లిపోతున్నారని స్థానికులు పేర్కొన్నారు ఉండాల్సిన వైద్యులు 12 గంటలకే విధులను ముగించుకుని వెళ్లిపోతున్నారు ముఖ్యంగా శిశువైద్యులు తమ ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగులను చూసి ఆలస్యంగా వస్తున్నారు దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నిస్తున్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ప్రజలకు ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వం మనదే

-కీసర సంతోష్ రెడ్డి

మోతె , ఆగస్టు 22 తెలంగాణ పత్రిక



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర లో భాగంగా మండల పరిధి లోని హుస్సేనబాద్ గ్రామంలో ఆవుల వెంకటమ్మ పశువుల కొట్టం శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ కోదాడ శాసన సభ్యులు శ్రీమతి నల్లమాద ఉత్తమ్ పద్మావతీ రెడ్డి యస్ డి ఎఫ్ నిధుల నుండి మంజూరు చేసిన సీసీ రోడ్లను ప్రారంభించి గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు గ్రామనికి చేస్తున్న సేవలను గుర్తించి గ్రామ పంచాయతీ కార్మికులను శాలువాతో సన్మానించారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వం మనదే నని మన ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని అందుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సీతరామ్ నాయక్ , ఎంపీడీఓ ఆంజనేయులు , ఏ ఓ అరుణ , ఈ సి శ్రీహరి , కార్యదర్శి సౌమ్య , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు లింగయ్య , మాజీ సర్పంచ్ కుందురు వీరభద్రా రెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి , క్షేత్ర స్థాయి సహాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ కార్యవర్గ సంఘం సమావేశం

తెలంగాణ పత్రిక, ఖమ్మం.



టీఎన్జీవో ఖమ్మంజిల్లా ఇరిగేషన్ ఎంప్లాయిస్ ఫోరమ్ మొదటి కార్యవర్గ సమావేశం గురువారం సాయంత్రం గ0 5.00 లకు ఇరిగేషన్ ఎంప్లాయిస్ బిల్డింగ్, సమావేశ మందిరం, ఎన్ఎస్పి కాంప్ నందు జరిగినది.

ఈ సమావేశంలో మొదటగా టీఎన్జీవో జిల్లా అధ్యదక్ష కార్యదర్శి లకు టీఎన్జీవో ఖమ్మంజిల్లా నూతన ఫోరమ్ ఎన్నిక చేసినందుకు ధన్యవాదములు తెలుపుతూ తీర్మానించనైనది.ఇరిగేషన్ డిపార్ట్ మెంట్లో కూడా రాష్ట్రపతి ఉత్తర్వులు చేస్తూ జోనల్ (187,317 జీ. ఓ.ను) విధానం ను అమలు చేయవలెనని, వివిధ స్థాయిలలో ఖాళీ గా ఉన్న, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్ పోస్టులను అర్హులైన వారితో నింపుటకు, అదేవిధంగా జిల్లాలోని వివిధ ఇరిగేషన్ కార్యాలయాలలో ఉన్నటువంటి వివిధ సమస్యలపై చర్చిస్తూ తీర్మానించడమైనది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇరిగేషన్ (టింగో) జిల్లా ప్రెసిడెంట్, సెక్రటరీ, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్, జిల్లా ట్రెజరర్ అయినటువంటి శ్రీ రాజ్ కుమార్, భరత్ రెడ్డి, లెనిను,సిహెచ్ నాగేశ్వరావు, భీముడు, రవితేజ, హిమబిందు, హరిప్రసాద్, శ్రీనివాసులు, కృష్ణకుమారి, బీబు సాహెబ్, శ్రీనివాస రావు, రామకృష్ణ, వాసు, అబ్దుల్, యాకుబ్ ఖాన్, మదర్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## అంబేద్కర్ భవనం అప్పగించడం లేదని ఎమ్మెల్యే కి వినతిపత్రం

-అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగేందర్

చిట్యాల, తెలంగాణ పత్రిక:



మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం మూడు సంవత్సరాల క్రితం 20 లక్షలతో నిర్మించి ప్రారంభించినప్పటికీ అంబేద్కర్ సంఘానికి ఆ భవనం అప్పగించడం లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది అంబేద్కర్ సంఘానికి అంబేద్కర్ అభిమానులకి అంబేద్కర్ వాదులకి మండల ప్రజలకి ఉపయోగంలో ఉండాల్సిన అంబేద్కర్ భవనం నిరుపయోగంగా ఉందని ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయిందని ఎమ్మెల్యే గారికి వివరించడం జరిగింది వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ , జెడ్పి సీఈఓ సంబంధిత పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడి అంబేద్కర్ భవనం మీకు అప్పగించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో శనిగరపు మొగిలి, గడ్డం సదానందం, పాము కుంట్ల చందర్, గుర్రం రాజమౌళి, గుర్రం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికోడ్ లో గ్రామీణ ఉపాధి హామీ పనుల జాతర పనులు ప్రారంభించిన ఎంపీడీవో

తెలంగాణ పత్రిక ఆగస్టు 22



రాయికోడ్ మండల పరిధిలోని అల్లాపూర్ ధర్మాపూర్ రాయిపల్లి గ్రామాల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జాతర పనులను ప్రారంభించిన స్థానిక ఎంపీడీవో షరీఫ్ ఎంపీఓ అంజలిదేవి ఐకెపి ఎపిఎం బాలకృష్ణ ఏపీఓ రమేష్ టెక్నికల్ అసిస్టెంట్లు మురళి పటేల్ ప్రవీణ్ కుమార్ ప్రసాద్ తుక్కప్ప , వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అనిత సునీత షరీఫ్ హనుమంతు ఖదీర్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రేపు శంషాబాద్ లో సహజ శరీర దృఢత్వ పోటీలు

-ఐసీఎన్ ఇండియా, ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు, డెక్కన్ అప్రైజ్ జిమ్ జే ఆచార్య

రాజేంద్రనగర్ ప్రతినిధి,ఆగస్టు 22,తెలంగాణ పత్రిక.






సహజ శరీర దృఢత్వ పోటీలు ఈనెల 23, 24వ తేదీలలో ( నేడు రేపు) నిర్వహించనున్నట్లు ఐసీఎన్ ఇండియా, ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు, డెక్కన్ అప్రైజిం నిర్వాహకులు జే ఆచార్య తెలిపారు. శుక్రవారం శంషాబాద్ ఎస్ ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో నాలుగు వందల మందికి పైగా అథ్లెట్లు దేశ, విదేశాల నుంచి హాజరు కానున్నారని తెలిపారు . ఈ రెండు రోజుల యాక్షన్ ప్యాక్ ఈవెంట్‌కు వెల్‌వర్స్‌డ్ ప్రెజెంటింగ్ పార్టనర్‌గా వ్యవహరిస్తోందని తెలిపారు. ఈ ఈవెంట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నేచరల్ ఫిట్‌నెస్‌కు మద్దతు ఇస్తూ టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు. వివిధ వయసు విభాగాలు, కేటగిరీలలో.. బాడీబిల్డింగ్, ఫిట్‌ఫ్యాషన్, ఫిట్‌నెస్ మోడలింగ్, ట్రాన్స్‌ఫార్మేషన్ చాలెంజ్‌లలో పోటీలు కలవన్నారు. భారతదేశాన్ని 'మక్కా ఆఫ్ నేచరల్ ఫిట్‌నెస్'గా నిలబెట్టడమే మా లక్ష్యమన్నారు. హైదరాబాద్‌కు ప్రపంచ ప్రమాణాలతో మాదకద్రవ్య రహిత ఫిట్‌నెస్ పోటీలను తీసుకు వస్తున్నామని చెప్పారు. అథ్లెట్లకు అంకితభావం, అభిరుచిని ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ.. కొత్త తరాన్ని ప్రేరేపించనున్నామని తెలిపారు. విభిన్న కేటగిరీ పోటీలలో మెన్ ఫిజిక్, క్లాసిక్ ఫిజిక్, బాడీబిల్డింగ్, మహిళల కోసం బికినీ, ఫిగర్, ఫిట్‌నెస్ మోడల్, స్పోర్ట్స్ మోడల్ వంటి విభాగాలు ఉన్నాయన్నారు. వీటికి తోడు ట్రాన్స్‌ఫార్మేషన్ చాలెంజ్, ఫిట్‌ఫ్యాషన్ వంటి ప్రజాదరణ పొందిన విభాగాల్లోనూ ఫిట్‌నెస్, గ్లామర్ కలయికతో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ వేదికపై ఐసీఎన్ ప్రోస్, అంతర్జాతీయ ఛాంపియన్లు, ఫిట్‌నెస్ ఐకాన్లు, లైఫ్‌స్టైల్ ఇన్‌ఫ్లూయెన్సర్లు, స్టార్ అథ్లెట్లతో పాటు అభ్యాసక అథ్లెట్లు కూడా గ్లోబల్ స్థాయిలో తమ ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఐసీఎన్ సర్టిఫైడ్ అంతర్జాతీయ జడ్జీలు కఠినమైన యాంటీ-డోపింగ్ ప్రోటోకాళ్ళు అమలు చేయనున్నారని తెలిపారు. ఈ ఈవెంట్‌ను అత్యాధునిక ఎల్ఈడీ స్టేజ్7 ప్రొడక్షన్ ద్వారా గ్లోబల్ స్థాయిలోని నేచరల్ ఫిట్‌నెస్ అభిమానులకు ప్రదర్శించనున్నామని తెలిపారు. ఇది అథ్లెట్లకు, ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తుందన్నారు. మూడు రోజుల ఈ ఈవెంట్‌లో 22వ తేదీన 400 మందికి పైగా అథ్లెట్ల రిజిస్ట్రేషన్, మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం జరుగుతుందన్నారు. 23, 24 తేదీల్లో ప్రధాన పోటీలు జరుగుతాయని తెలిపారు. వివిధ విభాగాలలో గెలుపొందిన వారిని సత్కరించనున్నామని తెలిపారు. ఈ పోటీలకు ఐసీఎన్ ఇండియా ఛానెల్స్ ద్వారా రిజిస్టర్ చేసిన నేచరల్ అథ్లెట్లకే అనుమతి ఉందన్నారు. అర్హత పొందడానికి అథ్లెట్లు ఐసీఎన్ యాంటీ-డోపింగ్ నిబంధనలు పాటించాలన్నారు. ఇందులో వేసే ఆఫ్-సీజన్ టెస్టులు, ఇన్-సీజన్ ఈవెంట్ టెస్టింగ్ తప్పనిసరిగా ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో ఐసీఎన్ ఇండియా హెడ్ జడ్జి జోయ్ కాంట్లిన్, వెల్‌వర్స్‌డ్ సహ వ్యవస్థాపకుడు ఆదిత్య సేథ్ పాల్గొన్నారు. ఐసీఎన్ గురించి ఐసీఎన్ (ఐ కాంపిట్ నేచరల్)ను 1991లో ఆస్ట్రేలియాలో వేన్ మెక్‌డొనాల్డ్ స్థాపించారని మాదకద్రవ్య రహిత ఫిట్‌నెస్, బాడీబిల్డింగ్‌కు ప్రపంచంలోనే అతిపెద్ద ఫెడరేషన్ అని ప్రస్తుతం 90కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. 30,000 మందికి పైగా అథ్లెట్ల సమాజాన్ని కలిగి ఉందన్నారు. 'మాదకద్రవ్య రహిత పోటీలకు అంకితం' అనే నినాదంతో ఐసీఎన్ ఫిట్‌నెస్ మోడలింగ్, బాడీబిల్డింగ్‌లో న్యాయం, నిజాయితీ, అవకాశాలకు ప్రతీకగా నిలుస్తోందని, ఐసీఎన్ ఇండియా గురించి వివరిస్తూ ఐసీఎన్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేచరల్ ఫిట్‌నెస్ ఫెడరేషన్‌లలో ఒకటి అని ప్రస్తుతం బెంగళూరు, గోవా, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, సూరత్ తదితర పట్టణాల్లో విస్తరించుకుంటోందని తెలిపారు.ఫిట్‌నెస్ సంస్కృతిని మరింత విస్తృతంగా అందుబాటులోకి తేవడానికి మామ్స్ డివిజన్ వంటి ప్రత్యేక విభాగాలను ప్రవేశపెట్టిందని త్వరలోనే పిల్లల పోటీలు (కిడ్స్ కాంపిటిషన్స్) కూడా ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు.. టైటిల్ స్పాన్సర్ వెల్‌వర్స్‌డ్ గురించి వివరిస్తూ... భారతదేశంలో అగ్రగామి హెల్త్ అండ్ వెల్‌నెస్ బ్రాండ్ వెల్‌వర్స్‌డ్. ఇది మాదకద్రవ్య రహిత క్రీడలకు మద్దతు ఇస్తూ.. ఐసీఎన్ తో భాగస్వామ్యంగా ఉందని అథ్లెట్లకు వేదికపై, వేదిక వెలుపల మెరుగైన అనుభవాన్ని అందించడమే కాక తన 'మానవ సామర్థ్యాన్ని గరిష్ట స్థాయికి చేర్చడం' అనే లక్ష్యానికి అనుగుణంగా ఈ భాగస్వామ్యం కొనసాగుతోందని తెలియజేసారు.

# శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ఖమ్మం : శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం భక్తి , శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది . ప్రతి సంవత్సరం జరుపుకునే విధంగా సాంప్రదాయంతో ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా జరిగింది . ఈ సందర్భంగా విభాగ అధ్యక్షులు శ్రీ దేవాకి వాసుదేవరావు ప్రసంగిస్తూ ప్రతి తల్లి తన కుటుంబానికి గురువుగా మారి మంచి విలువలను నాటి సమాజాన్ని సుసంస్కృతంగా తీర్చిదిద్దాలని సూచించారు . పూజా కార్యక్రమాన్ని సంపూర్ణ సంప్రదాయ పద్ధతిలో పూజారి శ్రీ శ్రిధర శర్మ నిర్వహించారు . ఆయన మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో ఇలాంటి పవిత్ర కార్యక్రమాలను నిర్వహిస్తూ, విద్యార్థులు మరియు సమాజంలో దేశభక్తి , భారతీయ సంస్కృతిని పెంపొందిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ రామకృష్ణ విద్యాలయం అని అన్నారు . అనంతరం విభాగ కార్యదర్శి శ్రీ కరవది వెంకట శ్రీనివాసరావు , పాఠశాల అధ్యక్షురాలు శ్రీమతి దేవాకి రూపావతి హాజరై వ్రతంలో పాల్గొన్న స్త్రీమూర్తులకు శుభాకాంక్షలు తెలిపారు . భక్తి , ఆధ్యాత్మికత , సాంప్రదాయ సౌరభాలతో కూడిన ఈ వ్రత మహోత్సవంలో సమృద్ధి , శాంతి , సౌభాగ్యం కోసం స్త్రీమూర్తుల సమూహ ప్రార్థనలు ప్రతిధ్వనించాయి . అలాగే శ్రీమతి కొంపెర్ల సురేఖ , శ్రీమతి కరి స్వర్ణలత , శ్రీ యాచా రామకృష్ణరావు కూడా కార్యక్రమానికి విచ్చేశారు . 130 మందికి పైగా మాతృమూర్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ వ్రతాన్ని విజయవంతం చేశారు .

## " జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహా మనమనిషి సేవాలాల్ మహారాజ్"

కామారెడ్డి ,ఆగస్టు 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



జాతి కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహామనిషి సేవాలాల్ మహారాజ్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సురేందర్ కొనియాడారు.శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని వరలక్ష్మి కళ్యాణ మండపంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ శ్రీనివాస్ నాయక్ తో కలసి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కార్యవర్గంతో పాటు యూత్ కమిటీని ఎన్నుకున్నారు.ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడిగా ఫాల్తయ్య శంకర్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా కేతావత్ రవికుమార్ నియమించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూగిరిజన సంస్కృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.గిరిజన సమాజమంతా జ్ఞానం వైపు మరలాలని,అది విద్య ద్వారానే సాధ్యమని అభిప్రాయపడ్డారు.జాతి కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహామనిషి సేవాలాల్ బాటలో ప్రయాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాబుసింగ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతిసింగ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ నాయక్,జిల్లా ఎన్నికల అధికారి పెంటయ్య,జిల్లా ఉద్యోగుల సంఘం నాయకులు మోతీరామ్ నాయక్,డివిజన్ అధ్యక్షులు సదర్ నాయక్,శ్రవణ్ నాయక్,పట్టణ ఏఐబిఎస్ అధ్యక్షులు దేవునాయక్,ప్రధాన కార్యదర్శి రమేష్,వివిధ మండలాల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, బంజారా నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ట్రై సైకిల్ పంపిణీ శ్రీరామానుజ సేవ స్వచ్ఛంద సంస్థ సహకారంతో

-నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,21 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి మండలం కుక్కునూరు ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని తేజస్వి పోలియో బారిన పడడం తో నడవలేని పరిస్థితి. అదే పాఠశాలలో తెలుగు సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయుడు దామోదర్ విద్యార్థి పరిస్థితిని శ్రీ రామానుజ సేవా ట్రస్ట్ దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో ట్రస్ట్ ఫౌండర్ డా. ధనుంజయ్, డాక్టర్ కౌశిల్ లు దివ్యాంగు రాలికి ట్రై సైకిల్ అందజేయడానికి ముందుకు వచ్చారు. గురువారం కుక్కునూరు ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే సునీత రెడ్డి డీఈఓ రాధా కిషన్ ల చేతుల మీదుగా ట్రై సైకిల్లు అందజేశారు. అదేవిధంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థి వినయ్ కుమార్ కుడి చేతి విరిగిపోవడంతో ఆర్టిఫిషియల్ లింబ్ అందజేశారు. అదేవిధంగా విద్యార్థిని తేజశ్రీని ఫస్ట్ తరుపున దత్తత తీసుకొని ఉన్నత చదువులు చదివించడానికి అయ్యే ఖర్చులను తామే భరిస్తామని డాక్టర్ ధనుంజయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థులు ప్రజలకు ట్రస్ట్ తరఫున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ ఫౌండర్ డా. ధనుంజయ్ డాక్టర్ కౌషల్ లను అతీతులు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ తులసీరామ్ పాఠశాల ఉపాధ్యాయులు మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ వెల్దుర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి కృష్ణ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి అశోక్ గౌడ్ పడిగి నరసింహులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ప్రకృతి పండగ ఎడ్లపొలాల అమావాస్య

**-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

**కామారెడ్డి, ఆగస్టు 22,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):**

ఎడ్ల పోలాల అమావాస్య గ్రామీణ జీవనంలో ముఖ్యంగా రైతాంగానికి చాలా ప్రాముఖ్య మైనది ఇది ఆగస్టు సెప్టెంబర్ నెల మధ్య భాద్రపరమాసానికి ముందు వచ్చే అమావాస్య రోజు వస్తుంది దీనినే పొలాల అమావాస్య,పోలేలఅమావాస్య అని కూడా అంటారు ఈ రోజుప్రధానంగాఎడ్లనుపూజించడం ,పొలాలను పూజించడం ప్రధాన ఉద్దేశం. పండించే ప్రక్రియలో ఎద్దు పాత్ర ఎంతో ముఖ్యమైంది కృతజ్ఞతగా ఎడ్లను పూజిస్తారు. ఆరోజు ఎడ్లను శుభ్రంగా కడిగి వాటిని అలంకరణ చేసే కొత్త కట్టెలు కట్టి అందంగా ముస్తబు చేస్తా రు.పసుపు కుంకుమలు పెట్టి పల్లిలు,చక్కరపొడి,గడ్డి ,పానకం వంటివి పెడతారు. ఆచారాలు.ఈ రోజు రైతులు పొలాలకువెళ్లికొత్తపంట,తోటకూర,జొన్న, వేరుశెనగ దిను సులుతీసుకొనిపూజిస్తారు,పొలంలో భూమికి




నైవేద్యం సమ ర్పించిన కుటుంబ సభ్యుల తో కలిసి భోజనం చేస్తారు.ఈ పండుగను రైతుల దివాలి అని కూడా అంటారు.ఇది పంటలు పండే సమయం దగ్గరలో ఉండే ఉత్సహం. ప్రాముకృత ఎద్దులు అన్నదాతలకు సహచరులు కాబట్టి వాటికి గౌరవం తెలిపే రోజు.పంటల పై కీటకాలు,దోషాలు రాకుండా ఉండాలి అని, భూమాత కరుణతో మంచి దిగుబడులు రావాలనిప్రార్థిస్తారు.ప్రకృతిని,ఎడ్లను,భూమిని పూజించే సంప్రదాయం ఇందులో ప్రతిపలిస్తుంది.మొత్తానికి ఎడ్లపొలాలఅమావాస్యఅనేదిరైతుజీవితానికి,వ్యవసాయ



రానికి,ప్రకృతికీ జంతువులు అను బంధానికిప్రతీక.వ్యవసాయంలో వచ్చినసాంకేతికమార్పులు ట్రాక్టర్లు ఉపయోగించడం వల్ల ఎద్దుల వినియోగం చాలా తగ్గింది ఒంగోలు గిత్తలు కూడా తగ్గిపోతున్నాయి రేపటితరాని కి ఎద్దులు ఎలా ఉంటా యంటే నెట్లో మాత్రమే పరిచయం చేసేపరిస్థితిదాపురిస్తుంది సన్న కారు రైతులకు వాటి నిర్వహ ణ కష్టంగా మారిపోయికసాయి వారికిఅమ్ముకుంటున్నారు.రేపటితరంకోసమైనాప్రకృతి లోవ్యవసాయంలోభాగమైన ఎడ్లను మ్యూజియంలో కాకుండా రైతు క్షేత్రంలో చూసే పరిస్థితి రావాలి.

# ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి ,ఆగస్టు 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రజలకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సదాశివ నగర్ మండలంలోని తిమ్మాజివాడి గ్రామంలో పాల్గొని చాకలి ఎంకవ్వ గారి పశువుల షెడ్డు ప్రారంభించడం జరిగింది. పశు వుల షెడ్డు సంబంధించిన పేమెంట్ ను చెక్కు రూపంలో అందజేసి పాడి పశువులను కలిగి ఉన్న రైతులు పశువుల షెడ్ల పథకంలో ఉపయోగించుకొని మరింతమంది పక్షుల షెడ్లను నిర్మించుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి, నాడెపు కంపోస్టు నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభించి



ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షం నీరు భూగర్భంలోకి ఇంకి భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఎంత ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి ఐకెపి ద్వారా లోన్ ఇప్పించి త్వరగా నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక మరియు మెటీరియల్ కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.తర్వాత గ్రామ సభలో ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న పనులను సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఎక్కువ పని దినాలు పూర్తి చేసిన ఉపాధి హామీ కూలీ లను, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ ను సన్మానించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనుల జాతరలో భాగంగా 57 గ్రామపంచాయతీ భవనాలు, 50 అంగనవాడి భవనాలు, 134 స్కూల్ టాయిలెట్స్, మూడు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు, మూడు కాంపోస్టు షెడ్లు, 19 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, 400 పశువుల షెడ్లు, 21 మేకల గొర్రెల షెడ్లు, అజోల్ల పెంపకం, నాడేపు కంపోస్టు, పౌల్ట్రీ షెడ్లు, ఇంకుడు గుంతలు, ఉద్యాన తోటల పెంపకం పనులు ఈరోజు ప్రారంభించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సంగ్య నాయక్, మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సురేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్, తాసిల్దార్ సత్యనారాయణ ఏపీవో శ్రీనివాస్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**- శాంతి కమిటీ సమావేశంలో ఎస్సై టీవీఆర్ సూరి**

**- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

**-డీజేలకు అనుమతి నిరాకరణ**

**మంగపేట ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక)**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను అందరూ శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై,టీవిఆర్ సూరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై టీవీఆర్ సూరి మాట్లాడుతూ.. ముందుగా వినాయక ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాల ఏర్పాటు కోసం తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వినాయక ఉత్సవాల్లో డీజేలను ఉపయోగించటానికి పోలీసు శాఖ నుండి అనుమతి నిరాకరించడం జరిగిందని, అదేవిధంగా డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదన్నారు. ఎవరైనా డీజీలను ఉపయోగిస్తే అట్టి డీజేలను సీజ్ చేయడంతో పాటు వాటి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మండప నిర్వహకులు డబ్బులు కోల్పోవడం తప్ప చేసేదేమి ఉండదన్నారు. మండప నిర్వాహకులు మండపానికి సంబంధించిన లైటింగ్ కోసం తప్పకుండా విద్యుత్ శాఖ నుంచి అనుమతి తీసుకుని, సంబంధిత నిపుణులతో మాత్రమే పనులు చేయించాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలని అదేవిధంగా ప్రతి మండపం వద్ద పాయింట్ బుక్ ఏర్పాటుచేసి అందులో మండప నిర్వహణ కమిటీ సభ్యుల పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు. సౌండ్ బాక్సు, మైక్ సెట్ లను ప్రభుత్వ నిబంధనల మేరకు పోలీసు శాఖ నుంచి అనుమతి తీసుకున్న తర్వాతనే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వినాయక మండపాల వద్ద మద్యం తాగడం, పేకాట ఆడటం, అసభ్యకర నృత్యాలు చేయటం, అన్యమతస్తులను



కించపరిచే విధంగా ప్రసంగాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మండప నిర్వాహకులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరిస్తూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమములో అనాధ వృద్దురాలి అంత్యక్రియలు

**తంగళ్ళపల్లి ఆగస్టు 22(తెలంగాణ పత్రిక)**

కూకట్ల( మగ్రిపల్లి)రాజవ్వ(73) భర్త లింగయ్య అనే వృద్దురాలు వివాహమైన పిదప భర్తను వదిలి తన తల్లి ఇంటివద్ద ఉండి తంగళ్లపల్లి పద్మ నగర్ లో చాలా కాలంగా పారిశుద్ధ కార్మికురాలిగా పనిచేసింది.గత సంవత్సర క్రితం ఆరోగ్యం లోపించగా వారి బంధువులు విబేదాల కారణంగా బతికి ఉండగానే స్మశాన వాటికలో వేశారు.మంట కలిసిన మానవత్వం అనే వార్త దినపత్రికలో ప్రచురణ కాగా వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ వైద్య సేవలు అందించారు.తర్వాత పోషణ బాధ్యత వారి బంధువులు సహకరించకపోవడంతో తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలోని అమ్మ అనాధ వృద్ధాశ్రమం నిర్వహించు గడ్డం తిరుమల శ్రీనివాసు చేర్పించడం జరిగింది.సంవత్సరంపాటు ఆరోగ్యంగా ఉన్న రాజమ్మ గత వారం రోజుల క్రితం అనారోగ్యానికి లోనై తేది- 21- 8 - 2025 గురువారం రోజు సాయంత్రం 6 గంటలకు మరణించారు.ఇట్టి సమాచారాన్ని వారి బంధువులకు తెలియపరచి జిల్లా సంక్షేమ అధికారికి సంబంధిత తంగళ్లపల్లి ఎస్సైకి గ్రామ కార్యదర్శికి సమాచారాన్ని అందించడం జరిగింది.శుక్రవారం రోజు రాజమ్మ దహన సంస్కారాలు అమ్మ అనాధ వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో గడ్డం తిరుమల శ్రీనివాస్ రాజమ్మ అంత్యక్రియలను నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలోగడ్డం కృష్ణవంశీ దిలీప్ కుమార్,గడ్డం పురుషోత్తం,కనకమ్మ, గ్రామ పంచయితీ సిబ్బంది,రాజమ్మ బంధువులు మేనల్లుడు తిరుపతి, తంగళ్లపల్లి,మగ్రిపల్లి గ్రామ కులస్తులు పాల్గొన్నారు.





## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**గుండాల, తెలంగాణ పత్రిక:**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహణ కమిటీ సభ్యులు ఆన్లైన్ ద్వారా పోలీస్ అనుమతి తప్పనిసరి తీసుకోవాలని ఎస్సై ఎం తేజం రెడ్డి అన్నారు. శుక్రవారం కమిటీ నిర్వాహకులతో పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియమ నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణం లో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు.

## ఖమ్మం రూరల్ కూసుమంచి మండలాల్లో రాజ్యాంగ రక్షణ దళ చైతన్య యాత్ర

**-గ్రామ గ్రామాన రాజ్యాంగ రక్షణ దళ కమిటీలు నిర్మాణం చేయాలి,**

**-రాజ్యాంగ రక్షణ దళ చైతన్య యాత్ర బృందం,**

**(తెలంగాణ పత్రిక ఆగస్టు 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**



ఖమ్మం//జై భీమ్!జై పూలే! ఈరోజు భారత రాజ్యాంగ పరిరక్షణ చైతన్య యాత్ర,కూసుమంచి మండలంలో మద్దలపల్లి గ్రామం నుండి కొన్యాకల్లు కూసుమంచి పాలేరు సాగనగుడం మాదాపురం రాజపేట జజ్జుల్ రావ్ పేట కుసుమంచి మండలంలోని వివిధ గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ సమితి చైతన్య యాత్ర నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా బాధ్యులు సిహెచ్ కనకయ్య ,దాసరి శ్రీనివాస్ ,దామల సత్యం ,మల్లెపల్లి లక్ష్మయ్య ,టి శ్రీనివాస్ ,చైతన్య యాత్ర మిత్రబృందం వారు ఈరోజు కూసుమంచి మండలంలోని మండల వ్యాప్తంగా యాత్ర నిర్వహించడం జరిగింది ఈ యొక్క యాత్రకు విశేష ఆదరణ లభిస్తూ ప్రజలు మమేకమైతు ఇంకా ఇలాంటి యాత్రలు కొనసాగాలని ఇలాంటి వివిధ యాత్రలు చేపట్టాలని ప్రజలు ఉత్సాహపడుతున్నారు కాబట్టి వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మళ్లీ రేపు కూసుమంచి మండలంలో మిగిలిపోయిన గ్రామాల్ని పర్యటిస్తున్నట్లు చైతన్య యాత్ర బృందం తెలియజేసినారు జై భీమ్! జై పూలే!జై భారత్! రాజ్యాంగాన్ని రక్షించుకుందాం భారతదేశాన్ని కాపాడుకుందాం!జై భీమ్ జై పూలే! జై భారత రాజంగ్యం.

## గట్టుబూత్కూర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ

**గంగాధర ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక) :**





గంగాధర మండలం గట్టు బూత్కూర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య అవగాహన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నర్సింగరాణి మాట్లాడుతూ తల్లులు, చిన్నారులు తప్పనిసరిగా అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. తల్లులు, పిల్లలకు పోషకాహారం, ఆరోగ్యం, బాలామృతం ప్రాముఖ్యతను వివరించారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఎదుగుదల సమస్యలు ఉన్న చిన్నారులను తప్పనిసరిగా ఎన్ఆర్సీకి పంపాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అందరూ అంగన్వాడి కేంద్రాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, శ్రీమంతులకు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రేణుక, డాక్టర్ శిరీష, సెక్రటరీ పవన్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ నయీమ్, ఏఎన్ఎం రాజ్యలత, సఖి సెంటర్ సభ్యులు పద్మావతి, శైలజ, అంగన్వాడి టీచర్లు అనంతలక్ష్మి, సరోజ, రజితతో పాటు తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.ు

## మురుగు కాలువలో పడి వ్యక్తి మృతి

**దేవరుప్పుల, ఆగస్టు 22 (తెలంగాణ పత్రిక):**



మురికి కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన దేవరుప్పుల మండల కేంద్రంలో శుక్రవారం వెలుగు చూసింది. దేవరుప్పులఎస్సై సృజన్ కుమార్ సంఘటన వివరాలు తెలిపిన ప్రకారం ఈ క్రింది విధంగా ఉన్నాయి. మండల కేంద్రంలో గురువారం బోనాల పండుగ నేపథ్యంలో గ్రామంలో పూలు అమ్ముకోవడానికి చిట్టబోయిన వీరయ్య వెళ్లి అర్ధరాత్రి అయినప్పటికీ ఇంటికి రాకపోవడంతో ఇంటిల్లిపాది వీరయ్య కోసం వెతకగా కనిపించలేదు. మురుగు కాలువలో పడి మృతి చెందిన వీరయ్య మృతదేహాన్ని స్థానికులు గుర్తించి భార్య ధనమ్మకు సమాచారం ఇచ్చారు. వెంటనే ధనమ్మతో పాటు కుటుంబ సభ్యులు వెళ్లి వెంకట జీవిగా పడి ఉన్న వీరయ్యను చూసి రోదించారు. వెంటనే స్థానికులతో కలిసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై సృజన్ కుమార్ కేసు నమోదు చేసుకుని పంచనామ నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి వీరయ్య మృతదేహాన్ని తరలించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంచాల మండలానికి 15 చెక్కులు

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



మంచాల ఆగష్టు 22 (తెలంగాణ పత్రిక):-

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.తాజాగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంచాల మండలంలోని ఆరుట్ల,లోయపల్లి,జాపాల,తాళ్లపల్లి గూడ,చిత్తాపూర్ తదితర గ్రామాలకు చెందిన 15 మంది లబ్దిదారులకు రూ 5,91,000 ల విలువైన చెక్కులను ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ యొక్క కార్యక్రమాల్లో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంగల్ల యాదయ్య,జిలమోని సత్తయ్య,ఎండి సలాం,కావలి శ్రీనివాస్,రావుల గుడిమల్ల చంద్రయ్య,మార సురేష్,అంతటి రాజు గౌడ్,మాధగోని జంగయ్య గౌడ్,ఓరుగంటి లింగమయ్య గౌడ్,దండేటికార్ మహేందర్,మాధగోని శివశంకర్,వింజమూరు యాదగిరి రెడ్డి,రావుల భాషయ్య,సోప్పరి దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కోత్వాల్ రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి 156 వ జయంతి వేడుకలు



తంగళ్ళపల్లి ఆగష్టు 22(తెలంగాణ పత్రిక)

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గ్రామ రెడ్డి సంఘం భవనంలో కొత్వాల్ రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి 156 వ జయంతి వేడుకలను రెడ్డి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ బహదూర్ వెంకటరామిరెడ్డి రెడ్డి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఫాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి,జిల్లా రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు ఎగుమామిడి క్రిష్ణా రెడ్డి,కోశాధికారి ఎడమల హనుమంత రెడ్డి,మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణ రెడ్డి,తంగళ్ళపల్లి సంఘం కోశాదికారి జయరాం రెడ్డి,మాజీ అధ్యక్షుడు ఎడమల ప్రతాపరెడ్డి,దోర్నాల సంజీవరెడ్డి,సభ్యులు గంగ కిష్టారెడ్డి,ఆసాని లక్ష్మారెడ్డి,ఆసాని భాస్కర్ రెడ్డి,ఏరా శ్రీనివాస్ రెడ్డి,అంకిల్ల దుర్గా రెడ్డి,అసాని వెంకట్ రెడ్డి,తిరుపతి రెడ్డి,రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు



నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఆగష్టు 22 (తెలంగాణ పత్రిక):

పొలాల అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంతో పాటు, పల్లెల్లో రైతన్నలు బసవన్నలకు సుందరంగా అలంకరించి, పండగను వైభవంగా జరుపుకున్నారు. పూల దండలు, గజ్జెలు, కొత్త కన్నాలతో ముస్తాబు చేసిన బసవన్నలకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలను సమర్పించారు. హనుమాన్ దేవాలయాల్లో ఎడ్లతో ప్రదక్షిణలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. బసవన్నలు ఏడాది పొడవునా పడిన కష్టాలపై పొలాల అమావాస్య రోజున సాంబశివుడి వద్ద గోడు వెల్లబోసుకుంటాయని రైతుల నమ్మకం. పశువుల మొర వినడానికి సాంబశివుడు హన్మాన్ గుడికి వస్తాడని రైతుల విశ్వాసం. అందుకే అనాదిగా వాటిని హనుమాన్ ఆలయానికి తీసుకెళ్లి ప్రదక్షినలు చేయించడం జరుగుతుంది. వ్యవసాయేతర కుటుంబాల వారు మట్టితో చేసిన ఎడ్ల ప్రతిమలను ఇళ్లల్లో ప్రతిష్ఠించి పూజలు చేసారు.

# గ్రీన్ టర్కీ ఇవి,కబీరా మొబిలిటీ ఎలక్ట్రిక్ వెహికల్ షోరూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని

-గ్రీన్ టర్కీ ఇవి వెహికల్ నిర్వాహకులు ఇ.యేసు రాజు,ఇ కిరణ్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగష్టు 22తెలంగాణ పత్రిక :

పర్యావరణ పరిరక్షణ కోసంకబీరా మొబిలిటీఎలక్ట్రిక్ వాహనాలు ఎంతో దోహద పడతాయని,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.తాడ్ బండ్ లో గ్రీన్ టర్కీ ఎలక్ట్రిక్ వెహికల్ షోరూమ్ ను,మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్,బోర్డు ఆరవ వార్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ లతో కలిసి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు..ఈ సందర్భంగా నిర్వాహకులు యేసు రాజు మాట్లాడుతూ రోజు వారీ ప్రయాణికుల కోసం రూపొందించిన



అత్యంత అత్యధునిక, పర్యావరణ అనుకూలమైన ఇవిలను వాహనాలను హైదరాబాద్‌కు తీసుకొచ్చామని ఇ.యేసు రాజు తెలియజేశారు.మా షోరూంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనలు ఐదు రకాల వెహికల్స్ అందుబాటులో ఉన్నాయని, వీటిలో హెర్మెర్స్ 75,120 కి.మీ,75కి.మీ/గం,స్పోర్ట్-స్టైల్ బైక్ కెఎం.3000,178 కి.మీ, కేఎం 4000 బలమైన పనితీరు180 కి.మీ,120కి.మీ/గం వేగంతో టాప్ స్పీడ్ ఉంటుందని,విత్‌ౌట్ నెంబర్ ప్లేట్ వెహికల్స్, కమర్షియల్ వెహికల్స్ ఉన్నాయని పేర్కొన్నారు.అన్ని ఎలక్ట్రిక్ వెహికల్స్ కంటే అత్యధునిక ప్రత్యేకతలతో ఈ యొక్క వెహికల్ తయారు చేయడం జరిగిందని, పర్యావరణ అనుకూలమైన వాహనాలని తెలియజేస్తూ,ఈఎంఐ పద్ధతిలో వాహనాలు తీసుకునే వారికోసం ఫైనాన్సర్స్ కూడా మా షోరూంలో అందుబాటులో ఉంటానని నిర్వాహకులుఇ.యేసు రాజు,ఇ కిరణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథిలను శాలువతో ఘనంగా సన్మానించారు..

# జుపిటర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ (జెమ్) తొలి షోరూమ్ ప్రారంభం

-న్యూ బోయిన్‌పల్లిలోని అర్వైన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూమ్..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగష్టు 22: తెలంగాణ పత్రిక :

జెమ్ తేజ్ ఎలక్ట్రిక్ ఎల్‌సివి,జుపిటర్ వాగన్స్ లిమిటెడ్ యొక్క ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాలు జుపిటర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ (జెమ్)న్యూ బోయిన్‌పల్లి లో తన తొలి అర్వైన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూమ్ ను జుపిటర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వివేక్ లోహియా,అర్వైన్ మోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు,జి వి సురేశ్ బాబు, జెమ్ లీడర్‌షిప్ టీమ్ (సీఈఓ జలోటా,సీఈఓ బాటరీ డివిజన్ కార్తీక్ హాజేలా చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జుపిటర్ ఎలక్ట్రిక్ మొబిలిటీకి కొత్త మైలురాయి అన్ని అన్నారు. తెలంగాణలో తన భాగస్వాములు,



కస్టమర్లకు మరింత దగ్గరగా ఉంది.జెమ్ తేజ్, కంపెనీ ఎలక్ట్రిక్ లైట్ కమర్షియల్ వాహనం,నగర లాజిస్టిక్స్ అవసరాలకు అనుగుణంగా 300 కిమీ సర్టిఫైడ్ రేంజ్, 190 కిమీ నిజమైన రేంజ్, 80కిలోవాట్ పీక్ మోటర్ పవర్, 23% గ్రేడ్ఎబిలిటీ, 1.05 టన్నుల పెలోడ్ సామర్థ్యంతో ఇది అధిక పనితీరు, తక్కువ నిర్వహణఖర్చులు,విశ్వసనీయతను అందిస్తుంది.కంపెనీ తన 1.05 టన్నుల 4చక్రాల ఎలక్ట్రిక్ లైట్ కమర్షియల్ వాహనం జెమ్ తేజ్ ను తెలంగాణలో అభివృద్ధి చెందుతున్న లాజిస్టిక్స్ మరియు నగర అంతర్గత ఫ్రైట్ మార్కెట్ కు పరిచయం చేసింది అని తెలియజేశారు.ఇంట్రాసిటీ ఫ్రైట్,లాస్ట్-మైల్ డెలివరీ, ఎఫ్ఎంసిజి పంపిణీ రంగాల కోసం అత్యంత సరైన వాహనం జెమ్ వ్యూహాన్ని ప్రతి బింబిస్తుంది అన్నారు. జెమ్ ఉడాన్ ప్రోగ్రామ్ ద్వారా డ్రైవర్లు, యజమానులు వ్యాపార సహాయం అందిస్తారు. జెమ్ తన కస్టమర్ సేవా నెట్‌వర్క్ ను తెలంగాణ లో ఇతర నగరాలు అహ్మదాబాద్, చెన్నై, ఢిల్లీ, కోలకతా,ముంబై, పూణె, తిరువనంతపురం లో ఉన్నాయి అన్ని తెలియజేశారు..

# న్యాయం కోసం వచ్చి... బంది అయిన బాధితులు







-దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని ధర్నా

...స్టేషన్ లోపల బంధించిన పోలీసులు...

-సీఐ హామీ తో ధర్నా విరమించిన బాధితులు..

గొల్లపల్లి ఆగష్టు 22 తెలంగాణ పత్రిక

తమ కుటుంబ సభ్యుడి మీద దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి తమకి న్యాయం చేయాలని ధర్నా చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్ లో బందించిన ఘటన గొల్లపల్లి మండలంలో చర్చనీయాంశం మారింది. వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని వడ్డెర కాలానికి చెందిన దండ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి మీద అదే కాలానికి చెందిన ఓర్సు విజయ్, తిరుపతి, సురేందర్ అనే ముగ్గురు వ్యక్తులు ఈ నెల నాలుగో తేదిన దాడి చేశారు.ఈ ఘటన లో తీవ్ర గాయలైన శ్రీనివాసు ను అతని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపడంతో దాడి చేసిన నిందితులపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.అయితే పిర్యాదు చేసి 18 రోజులు అవుతున్న నిందితులను అరెస్ట్ చేయకపోవడంతో పోలీస్ ల తీరును నిరసిస్తూ నిందితులను వెంటనే అరెస్ట్ చేసి తమకి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు స్థానిక పోలీసు స్టేషన్ ముందు శుక్రవారం రోజు ధర్నా చేయడంతో జగిత్యాల-ధర్మారం రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.దీంతో నిరసన కారులతో ధర్నా విరమించడానికి పోలీసులు ఎంత ప్రయత్నించినా బాధిత కుటుంబ సభ్యులు వినకపోవడంతో వారిని స్టేషన్ లోకి తీసుకెళ్ళి గేట్ వేసి బంధించారు. ఘటన స్థలానికి చేరుకున్న సీఐ బాధితుడికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి నిరసనకారులను విడిచిపెట్టారు.దీంతో న్యాయం కోసం వస్తే స్టేషన్ లో బంధించారంటూ బాధిత కుటుంబ సభ్యులు పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అయితే ఇదే ఘటనలో గత 10 రోజుల క్రితం కూడా నిందితులను అరెస్ట్ చేయాలని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు రోడ్డు పైన బైఠాయించి ధర్నా చేయడం గమనార్హం.

# ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో ప్రజల్లో ఆనందం కనిపిస్తోంది

-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి, ఆగష్టు 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గ్రామాల్లో తిరుగుతుంటే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజల కళ్లలో ఆనందం కనిపిస్తోందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. సర్దపూర్ తండాలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనం, నెమలిగుట్ట తండాలో రూ.12 లక్షలతో అంగన్వాడీ భవనం, మగ్గి తండాలో రూ.20 లక్షలతో నిర్మించనున్న జీపీ భవనానికి శంకుస్థాపన నిర్వహించారు. అలాగే గుంటి తండాలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనం, వడ్డెర కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం, వెనుక తండాలో రూ.12 లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనం, పాల్వంచ మండలం వాడి గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న జీపీ భవన నిర్మాణాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



**ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు పత్రాలు..**

ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, ఆహార భద్రత కార్డులను షబ్బీర్ అలీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు తీవ్ర మనోవేదనకు గురయ్యారన్నారు. సమస్యలు చెప్పుకుందామంటే నాయకులు గ్రామాల్లోకి వచ్చేవారు కాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్కరేషన్ కార్డు ఇవ్వలేదని పేదలకు ఇల్లు రాలేదని, బీఆర్ఎస్ నాయకులు మాత్రం లక్షాధికారులయ్యారని ఆరోపించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం..**

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని, పేదల అభ్యున్నతికి కృషి చేస్తుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి పేదల ప్రజల పక్షాన పోరాటం చేస్తూ వారికోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని స్పష్టం చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com